అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ


శనివారం 15-06-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 166 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

ప్రాణాంతక ఆయుధాలను నిషేధించాలి

- యుద్ధాలు, మరణాల నుంచి లాభాలను ఆర్జించరాదు : పోప్ ఫ్రాన్సిస్



బోర్గో ఎగ్నాజియా, ఇటలీ : ప్రాణాంతకమైన స్వయంప్రతిపత్తి ఆయుధాలపై నిషేధం విధించాలని పోప్ ఫ్రాన్సిస్ పిలుపిచ్చారు. ఇటలీలో జరుగుతున్న జీ-7 నేతల సదస్సులో కృత్రిమ మేథస్సు యొక్క ప్రమాదాలపై ఆయన ప్రసంగించారు. "సాయుధ ఘర్షణల విషాదాల నేపథ్యంలో ఈ 'ప్రాణాంతకమైన స్వయంప్రతిపత్తి ఆయుధాలు' అభివృద్ధి, వినియోగం గురించి పున:పరిశీలించాల్సిన ...13లో

అందరికీ అందుబాటులో ధరణి పోర్టల్

రెవెన్యూ శాఖ ప్రక్షాళనకు చర్యలు

- త్వరలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధరణి పోర్టల్‌ను సామాన్యులకు అందుబాటులో తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి,ఎం.సునిల్ కుమార్, మధుసూదన్‌లతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అధ్యయనం చేయకుండా హడావిడిగా తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది భూ సమస్యలను ఎదుర్కొంటున్నారనీ, ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ధరణిలో పేరుకు పోయిన సమస్యల పరిష్కారం కోసం కమిటీని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూ సంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాల్లోని ఆర్వోఆర్ యాక్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించిందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునళ్ల ఏర్పాటు, భూ సంబందిత ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించడం మొదలగు సిఫారసులను చేసిందని వెల్లడించారు. లోపభూయిష్టమైన 2020 ఆర్వోఆర్ చట్టానికనుగునంగా రూపొందించిన ధరణి పోర్టల్‌ను బలోపేతం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా మార్పులు,చేర్పులు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పార్ట్-బి లో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ధరణి కమిటీ చేసిన ...13లో

కారు స్టీరింగ్ ఎవరికి?





హరీశ్‌కా... ప్రవీణ్‌కా..





- బీఆర్ఎస్ బాస్ సమాలోచనలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు పార్టీకి దూరమయ్యాయని ఆవేదన
- వారిని దగ్గర చేర్చుకునేందుకు ఎత్తుగడలు
- 'వెనకుండాలి.. అన్నీ తానై నడిపించాలి...' అనే వ్యూహం
- త్వరలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం
- ప్రముఖులతో సమాలోచనలు
- కార్యకర్తలు, అనుబంధ సంఘాలకు శిక్షణా శిబిరాలు

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో వరస ఓటముల తర్వాత... ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రక్షాళనకు సిద్ధమైంది. శాసనసభ ఎలక్షన్లలో అధికారాన్ని కోల్పోయినప్పటికీ ఎంపీ ఎన్నికల్లో కొన్ని సీట్లను గెలవటం ద్వారా తిరిగి పుంజుకుంటామని భావించిన ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులకు నిరాశే ఎదురైంది. మరోవైపు అత్యధిక స్థానాల్లో క్రాస్ ఓటింగ్ చేయటం ద్వారా గులాబీ పార్టీ... ఎనిమిది సీట్లలో గెలవటానికి 'కమలానికి' దోహదపడిందనే అపవాదును మూటగట్టుకుంది. ఇలాంటి వైఫల్యాలన్నింటి నుంచి గట్టెక్కాలని భావించారో ఏమోగానీ...బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ ప్రక్షాళనకు నడుం బిగించారు. ఇందులో భాగంగా ఇంతకాలం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న తాను, ఇప్పుడు ఆ బాధ్యత నుంచి తప్పుకుని వేరే వారికి ఆ పదవిని అప్పగిస్తే ఎలా ఉంటుందని యోచిస్తున్నట్టు సమాచారం. ఇదే సమయంలో గౌరవాధ్యక్షుడి స్థానంలో 'అన్నీ తానై వెనకుండి' పార్టీని నడిపించాలని ఆయన భావిస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు మాజీ సీఎం తనకు అత్యంత సన్నిహితులు, సీనియర్లతో సమాలోచనలు జరుపుతున్నట్టు వినికిడి.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీ పగ్గాలను మరొకరికి అప్పగించాలని గులాబీ బాస్ భావిస్తున్నట్టు తెలంగాణ భవన్ వర్గాల్లో వినిపిస్తోంది. కారు పార్టీ అధ్యక్షుడి స్థానాన్ని ట్రబుల్ షూటర్‌గా పేరు తెచ్చుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావుకు అప్పగిస్తే ఎలా ఉంటుందంటూ కేసీఆర్ పలువురిని అడిగినట్టు తెలిసింది. తెలంగాణ ఉద్యమంతోపాటు ప్రభుత్వంలో కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించిన హరీశ్‌కు బీఆర్ఎస్‌లో 'మాస్ పల్స్' తెలిసిన నాయకుడిగా పేరుంది. ఒకవేళ ఆయనకు పార్టీ పగ్గాలు అప్పజెబితే దళిత సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించాలని కేసీఆర్ భావిస్తున్నట్టు సమాచారం. దళితుణ్ని ముఖ్యమంత్రి చేస్తానన్న ఆయన, ఆ మాటను నిలబెట్టుకోలేదన్న అపవాదు కూడా ఉంది. ఈ క్రమంలో ప్రవీణ్ కుమార్‌నే అధ్యక్ష స్థానంలో కూర్చోబెడితే 'ఉభయ తారకం'గా ఉంటుందనే చర్చ కూడా కారు పార్టీలో జోరందుకుంది. ఈ విషయంపై కూడా కేసీఆర్ దృష్టి సారించినట్టు విశ్వసనీయ సమాచారం. ఇలా ముందుకెళితే గతంలో ఉన్న మచ్చను పోగొట్టుకోవచ్చు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకోవచ్చనే వ్యూహంతో కేసీఆర్ ఉన్నట్టు కీలక నేతలు వ్యాఖ్యానించారు.

మరోవైపు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయటంలో భాగంగా గత నాలుగైదు రోజులుగా బీఆర్ఎస్ బాస్ ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నారు. ఇందుకోసం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, మేధావులు, ఉద్యమ సహచరులతోపాటు పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో లోతైన చర్చలు కొనసాగిస్తున్నారు. ఈ భేటీలు, చర్చల సారాంశం ...13లో

ఆ జీవోనే రేవంత్‌కు ఆయుధమా..?

రైతు భరోసాపై కాంగ్రెస్ పక్కా వ్యూహం

- ఫామ్‌హౌస్‌లు, రియల్ ఎస్టేట్ స్థలాలు, వెంచర్లు తదితరాలకు మినహాయించే యోచన
- ఆ రూపంలో రూ.3 వేల కోట్ల వరకూ ఖజానాపై భారం తగ్గింపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిన ఒక ప్రధానమైన ఉత్తర్వే... నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయుధం కాబోతోందా..? దాని ఆధారంగానే సీఎం రేవంత్ ఓ కీలక నిర్ణయానికి వడివడిగా అడుగులు వేయబోతున్నారా..? అంటే అవుననే అంటున్నాయి ప్రభుత్వ వర్గాలు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రైతు భరోసా అత్యంత ప్రధానమైంది. కేసీఆర్ సర్కారు 'రైతు బంధు' పేరిట అమలు చేసిన ఆ పథకం పేరును కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా'గా మార్చిన సంగతి తెలిసిందే. ఆ పథకం కింద కేసీఆర్ హయాంలో ఎకరానికి రూ.5 వేల చొప్పున రెండు పంటలకు కలిపి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. అయితే తాము అధికారంలోకి వస్తే ఈ పెట్టుబడి సాయాన్ని రూ.7,500 (ఎకరాకు ఒక పంటకు)కు పెంచుతామంటూ రేవంత్ హామీనిచ్చారు. ఎన్నికల్లో ఈ హామీ కాంగ్రెస్‌కు పెద్ద ఎత్తున ఓట్లను రాల్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా అసెంబ్లీ సమావేశాలు, ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల కోడ్, అనంతరం ఎమ్మెల్సీ ఎలక్షన్ల కారణంగా రైతు భరోసాపై ప్రభుత్వం దృష్టి సారించలేదు. కానీ ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాల్సి ఉంది కాబట్టి కీలకమైన ఆ పథకంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందుకు సంబంధించి గత కేసీఆర్ సర్కారు రూపొందించిన విధి విధానాలు, అమలు చేసిన పద్ధతి, విడుదల చేసిన ఉత్తర్వులపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు.

బీఆర్ఎస్ రెండోసారి ముందస్తు ఎన్నికలకు వెళ్లటానికి కొద్ది నెలల ముందు రైతు బంధును ప్రవేశపెట్టింది. తొలుత ఎకరానికి ఒక పంటకు రూ.4 వేల మేర ...13లో

జులై 22 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు!



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ సమావేశాల తేదీలు కూడా దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరుగుతాయని ప్రభుత్వ వర్గాలు శుక్రవారం తెలిపాయి. ఈ సమావేశాల్లోనే ...13లో

అహంకారం వల్లే 240 సీట్లకు పరిమితం

- మోడీ, బీజేపీపై ఆర్ఎస్ఎస్ నేత ఇంద్రేశ్‌కుమార్ విమర్శ
- నిజమైన సేవకుడు అహంకారంతో ఉండదు: మోహన్ భగవత్



వివరాలు 13లో

వాయనాడ్ నుంచి ప్రియాంక పోటీ..!



న్యూఢిల్లీ : కేరళలోని వాయనాడ్‌లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం ఉన్నట్టు ఓ సీనియర్ కాంగ్రెస్ నేత తెలిపారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్, యూపీలోని రాయబరేలీ స్థానాల నుండి విజయం సాధించిన ...13లో

కవితతో కేటీఆర్ ములాఖాత్

రెండు నెలల తర్వాత తీహార్ జైల్లో చెల్లిని కలిసిన అన్న

- ధైర్యంగా ఉండాలని సూచన
- కవితను కలిసిన మాజీ ఎంపీ వినోద్ కుమార్



(ఫైల్)

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ ములాఖాత్ అయ్యారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఆయన తీహార్ జైలుకు చేరుకున్నారు. అనంతరం జైలు నిబంధనల ప్రకారం దాదాపు 20 నిమిషాల పాటు కవితతో ముచ్చటించారు. ఈ సందర్భంగా న్యాయపర అంశాలపై చర్చించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ మనో ధైర్యం వీడొద్దని, తాము తోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఇప్పటికే హైకోర్టులో బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ అయినందున, ఆ తీర్పు ప్రతికూలంగా వస్తే చేపట్టాల్సిన 13లో

కేటీఆర్ ఎన్నిక చెల్లదని పిటిషన్

- హైకోర్టు నోటీసులు జారీ 6లో..

పెద్దపల్లిలో అమానుషం

ఆరేండ్ల చిన్నారిపై లైంగికదాడి.. ఆపై గొంతు నులిమి హత్య

- తల్లి పక్కలో నుంచి అర్ధరాత్రి ఎత్తుకెళ్లిన దుండగుడు
- గాలించి పట్టుకున్న పోలీసులు
- నిందితున్ని ఉరి తీయాలని జనం ఆందోళన
- బాధిత కుటుంబంతో కలిసి రోడ్డుపై బైటాయింపు



నవతెలంగాణ - సుల్తానాబాద్

రోజంతా ఆడుకుని రాత్రి అమ్మ పక్కన హాయిగా నిద్రపోతున్న చిన్నారిని అర్ధరాత్రి బూచోడిలా ఓ దుండగుడు ఎత్తుకెళ్లాడు. ఆపై లైంగిక దాడి చేసి అనంతరం గొంతు నులిమి చంపేశాడు. ఆ కుటుంబంతోపాటే రోజూ పని చేసే వలస కార్మికుడే ఈ దురాఘతానికి ఒడిగట్టాడు. ఈ అమానుష ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని ఓ రైస్‌మిల్లులో గురువారం అర్ధరాత్రి జరిగింది. పరారీలో ఉన్న నిందితుని పోలీసులు అదుపులోకి తీసుకోగా ఆ కిరాతకుడ్ని నడి రోడ్డుపై ఉరి తీయాలంటూ స్థానిక ప్రజలు ...13లో

పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేయండి

- సీఎం రేవంత్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పెద్దపల్లి జిల్లాలో ఆరేండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేసిన అమానుష ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం తీవ్రంగా స్పందించారు. వెంటనే ఘటనకు బాధ్యుడైన వ్యక్తిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు

పవన్‌కు పంచాయతీరాజ్



- ఐటీ మంత్రిగా లోకేష్
- అనితకు హోంమంత్రిత్వ శాఖ
- పయ్యావుల కేశవ్‌కు ఆర్థిక, అసెంబ్లీ వ్యవహారాలు
- ఏపీలో శాఖల కేటాయింపు

వివరాలు 6లో



ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు ...5లో

శంకర్‌దాదాల తయారీ!

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

- బీహార్‌లో పేపర్లు దగ్ధం, గుజరాత్‌లో రూ.2.30 కోట్ల చెక్కుల రికవరీ...
- పరీక్షా కేంద్రాల ఎంపికకూ లంచాలు
- నీట్ లీక్‌పై కేంద్రం మౌనం
- పరీక్షా పే చర్చా అంటూ మోడీ డాంభికాలు



నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)పరీక్ష పేపర్ లీక్ దుమారం రేపుతోంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లెక్కలేనన్ని ఉద్యోగ నియామక పరీక్షలు లీకైతే.. వాటిని రద్దు చేసి చేతులు దులుపుకున్నారు.

వివరాలు 6లో



హిమోఫిలియా వికలాంగుల సర్టిఫికెట్లు

- ప్రజావాణిలో నోడల్ ఆఫీసర్ హామీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హిమోఫిలియా వికలాంగుల సర్టిఫికెట్ల జారీకి సంబంధించి సాంకేతిక సమస్య ఉందని మహిళా, శిశు, వికలాంగులు, వయో వద్ధులశాఖ కమిషనర్, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య తెలిపారు. శుక్రవారం ప్రగతిభవన్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 11 మంది హిమోఫిలియా వ్యాధిగ్రస్తులు తమ గోడు చెప్పుకునేందుకు వచ్చారు. తమకు వికలాంగుల సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. సాంకేతిక సమస్యను పరిష్కరించి త్వరలోనే వైకల్య ధృవీకరణ పత్రాలు ఇస్తామని దివ్య హామీ ఇచ్చినట్టు బాధితులు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం అందరితో చర్చిస్తానని నోడల్ ఆఫీసర్ తెలపడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

బాధ్యులైన పోలీసులపై చర్యలు

- డీజీపీకి సీఎం ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలంలో పట్టపగలు గువ్వల సంజీవ్ అనే వ్యక్తిని కొట్టి చంపిన ఘటనపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. భౌతిక దాడులకు దిగి అరాచకాలు, హత్యలకు పాల్పడే శక్తులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు తేలితే, అక్కడి బాధ్యులైన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు.

పోడు రైతులపై అటవీ అధికారుల దాడుల్ని ఆపాలి

- తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పోడు రైతులపై అటవీ అధికారుల దాడుల్ని ఆపాలని తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాల సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో పోడు భూములను సాగు చేస్తున్న గిరిజన రైతులపై అటవీ శాఖ అధికారులు దాడులు చేసి, ఆ భూముల్లో మొక్కలు నాటి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం2006 ప్రకారం గిరిజనులు,పేదలు పోరాడి పోడు భూములకు హక్కు పత్రాలు సాధించుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెల్ల కాలంలోనే అటవీ శాఖ అధికారులు గిరిజనులు, పేదలు సాగు చేస్తున్న పోడు భూముల్లోకి ప్రవేశించి రైతులపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అటవీ అధికారుల అత్యుత్సాహం వల్ల పోడు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం, బంగారుకుంట తండా పరిధిలో కొర్ర కస్నా నాయక్ భూమిలో అటవీ అధికారులు బలవంతంగా మొక్కలు నాటడంతో మనస్థాపంచెంది బుధవారం ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు కారకులైన అటవీ అధికారులపై సెక్షన్ 306, అట్రాసిటీ కేసులు నమోదుచేసి తక్షణం అరెస్టు చేయడంతో పాటు, బాధిత కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం పెండింగ్‌లో ఉన్న 5లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

వెబ్‌సైట్‌లో ఏఈఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితా

- టీజీపీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వివిధ శాఖల పరిధిలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల (ఏఈఈ) పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు సంబంధించిన ప్రొవిజినల్ జాబితా వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వెల్లడించింది. ఆ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను www.tspsc.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటో ఉన్నాయని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 163 పోస్టుల భర్తీ కోసం 2022, సెప్టెంబర్ మూడో తేదీన ఏఈఈ నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే.

వాళ్లను చూస్తుంటే సంతోషంగా ఉంది

- 'ఎక్స్'లో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"సిద్ధిపేట జిల్లా, నంగునూరు మండలం, మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఈ బాలికలను చూస్తుంటే ఆనందంగా ఉంది" అంటూ ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్)లో పేర్కొన్నారు. ఊరికి కిలో మీటర్ దూరాన ఉన్న పాఠశాలకు రూపాయి ప్రయాణ ఖర్చు లేకుండా వారంతా వెళ్లగలుగుతున్నామనీ, ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సులో "ఉచిత ప్రయాణ పథకం" వల్ల తామంతా ఉచితంగా బస్సెక్కి స్కూలుకు వెళ్తున్నట్టు తమ చేతిలోని ఆధార్ కార్డులు చూపిస్తూ వాళ్లంతా సంతోషం వ్యక్తం చేస్తుంటే... ఒక జర్నలిస్టు మిత్రుడు ఇలా ఫోటో తీసి పంపాడంటూ రాసుకొచ్చారు. 'ఎక్స్'లో ఆ ఫోటోను షేర్ చేశారు. దీనికి వీక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. మరి కొందరు రూట్లలో బస్సుల సంఖ్య పెంచాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి సూచిస్తూ పోస్టులు పెట్టారు.

పోలీసు పిల్లలకు రూ.14.78 లక్షల స్కాలర్‌షిప్‌లు అందజేత

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో విధి నిర్వహణలో మరణించిన పోలీసు పిల్లలకు రూ.14.78 లక్షల స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర పోలీసు సంక్షేమ విభాగం అదనపు డీజీ అభిలాష బిస్త్ అందజేశారు. శుక్రవారం డీజీపీ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో 58 మంది పోలీసు పిల్లలకు ఈ స్కాలర్‌షిప్‌లను ఆమె అందించారు. పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఈ స్కాలర్‌షిప్‌లను స్పాన్సర్ చేసిందనీ అదనపు డీజీ తెలిపారు. ఒకటవ తరగతి నుంచి పీజీ స్థాయి వరకు అర్హులైన పోలీసు కుటుంబాలకు చెందిన విద్యార్థులకు వీటిని అందజేశామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులతో పాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

వొత్కూర్ ఎస్సైని సస్పెండ్ చేసిన మల్టీజోన్ ఐజీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గానూ నారాయణ్‌పేట్ జిల్లా వొత్కూర్ ఎస్సై బి. శ్రీనివాసులును రాష్ట్ర మల్టీజోన్-2 ఐజీ సుధీర్‌బాబు శుక్రవారం సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదైన ఓ కేసు విషయంలో ఎస్సై నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి నందుకుగానూ స్టేషన్ ఇంచార్జీ శ్రీనివాసులును సస్పెండ్ చేసినట్టు ఆయన తెలిపారు. ఈ విషయంలో శాఖాపరమైన చర్యలు కూడా తీసుకుంటామని ఆయన చెప్పారు.

మీడియా రంగంలో... రామోజీరావు సేవలు మరువలేనివి

- రామోజీరావు పేరిట అవార్డు నెలకొల్పాలి
- ప్రభుత్వానికి జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మీడియారంగంలో అగ్రగామిగా నిలిచిన దివంగత రామోజీరావు ఉన్నత విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించిన అక్షర యోధుడని పలువురు సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాల నేతలు కొనియాడారు. వివిధ రంగాలతో పాటు మీడియా రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. రామోజీరావు మరణం మీడియా రంగానికి జర్నలిజానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయనకు పలువురు పాత్రికేయులు నివాళులర్పించారు. శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే), హైదరాబాద్ జర్నలి స్టుల యూనియన్ (హెచ్‌యూజే)ల ఆధ్వర్యంలో అక్షరయోధుడు, ఈనాడు మీడియా సంస్థల అధినేత దివంగత రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. సభలో పలువురు సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు. సీనియర్ పాత్రికేయుడు, హాస్య బ్రహ్మ శంకర్ నారాయణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,హెచ్ యూజే అధ్యక్షులు టి అరుణ్‌కుమార్, కార్యదర్శి జగదీష్ తదితరులు పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

రామోజీరావు బహుముఖ ప్రజ్ఞాశాలి శంకర్‌నారాయణ

రామోజీరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని శంకర్‌నారాయణ అన్నారు. రామోజీ గొప్ప అక్షర శిల్పి అని చెప్పారు. తాను ఆచరిస్తూ..ఇతరులకు ఆదర్శంగా నిలిచారన్నారు. అందుకే ఆయన ఆచరణయోధుడని తెలిపారు. హస్యమన్నా, సాహిత్యమన్నా రామోజీకి ఎనలేని ప్రేమని చెప్పారు. ఈనాడుతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా మీడియారంగాన్ని విస్తరించి ఎంతో మంది జర్నలిస్టులను తయారు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం, ఎంచుకున్న ప్రతీ రంగం విజయవంతమై చాలా మందికి ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. తన మీడియా సంస్థల ద్వారా విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించారని గుర్తు చేశారు. భవిష్యత్ తరాల పాత్రికేయులకూ ఆదర్శంగా నిలుస్తారన్నారు.

ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య మాట్లాడుతూ అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి అందించిన సేవలను ఆయన గుర్తు చేశారు. ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో వేల మందికి ఉపాధి కల్పించారన్నారు.

మీడియా సంస్థల వ్యవస్థాపకుడిగా వారందించిన సేవలను జర్నలిస్టులుగా మరిచిపోలేనివని చెప్పారు. ఆయన మీడియాను విప్లవాత్మకంగా మార్చారన్నారు. మీడియా రంగంలో మహోన్నత వ్యక్తిగా ఎదిగిన రామోజీరావు పేరిట రాష్ట్ర ప్రభుత్వం అవార్డు నెలకొల్పి ప్రతి ఏడాది ఉత్తమ జర్నలిస్టుకు అవార్డు ఇవ్వాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శులు ఈ. చంద్రశేఖర్, తన్నీరు శ్రీనివాస్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, నాయకులు రఘు, విజయానందరావు, నాగవాణి, యర్రమిల్లి రామారావు, అంజిరెడ్డి, గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

- వెడ్డింగ్ డెస్టినేషన్‌కు రాష్ట్రం అనుకూలం : పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాంతాలు, వారసత్వ కట్టడాలు, సహజ జల వనరులు, అడవులు, కొండలు, కోనలు, కోటలు, ప్రకృతి రమణీయతను ఆస్వాదించే ప్రాంతాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని మరింత అభివద్ధి చేసేందుకు మదుపర్లు ముందుకు రావాలని కోరారు. ఇండియాలోని బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్ల జాబితాలో రాష్ట్రానికి చోటు లేకపోవడం దురదష్టకరమని అన్నారు. మ్యారేజ్ సీజన్లలో హైదరాబాద్, దాని చుట్టు పక్కల ప్రాంతాల్లోని ఫంక్షన్ హాళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, కిక్కిరిసి పోతున్నాయనీ, ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర నలుమూలల ఉన్న పర్యాటక ప్రాంతాలను వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఇందులో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండ్రస్టీ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గోవాకు ఏ మాత్రం తీసిపోదనీ, సముద్రానికి బదులు శ్రీశైలం వయా సోమశిల, నాగర్జున సాగర్ వరకు ఉన్న 160 కిలోమీటర్ల మేర నల్లమల అడవుల గుండా ప్రవహిస్తున్న కృష్ణా నదీ తీరం, దట్టమైన అడువులు, వన్యప్రాణులు, జలపాతాలు అనేకమున్నాయని గుర్తు చేశారు, వీటిని వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్‌లోని మూసీని లండన్‌లోని థేమ్స్ నదీ తీరం తరహాలో రూ. 70 వేల కోట్లతో అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. అంతకుముందు వివిధ డిజైన్లతో రూపొందించిన ఫ్లోరల్ డెకరేషన్ స్టాళ్లను మంత్రి సందర్శిం చారు. భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శించిన కూచిపూడి, భారత నాట్యం, కథక్, మోహిని అట్టం, పేరిణి, ఫ్యూజన్ సాంప్రదాయాలు ఒక్క చోట మేళవించి రూపొందించిన వసుదైక కుటుంబం అనే నృత్య రూపకం అహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివద్ధి సంస్థ ఎండీ రమేష్, డైరెక్టర్ కె. నిఖిల, టీసీఈఐ అధ్యక్షులు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా తదితరులు పాల్గొన్నారు.

బీర్ల కొరత సృష్టించే లిక్కర్ షాపులపై కఠిన చర్యలు

- నాటుసారా, గుడుంబా అమ్మకాలపై నిఘా పెంచండి
- చిత్తశుద్ధితో పనిచేసి లక్ష్యాలను అధిగమించండి : రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీర్లకు కృత్రిమ కొరత సృష్టిస్తున్న లిక్కర్ షాపులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని అబ్కారీ భవన్‌లో డిప్యూటీ కమిషనర్లు (డీసీ), అసిస్టెంట్ కమిషనర్లు (ఏసీ)లతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండలు తగ్గుముఖం పట్టినా ఇంకా బీర్ల కొరత ఉన్నట్టుగా జరుగుతున్న ప్రచారంపై ఆయా ప్రాంతాల్లోని ఎక్సైజ్ అధికారులు స్పందించాలని సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు చుట్టు పక్కల జిల్లాల్లో నాటు సారా, గుడుండా తయారీ, అక్రమ రవాణాను అరికట్టేందుకు మరింత నిఘా పెంచాలని ఆదేశించారు. అధికారులు నిబద్ధతతో పని చేస్తేనే కింది స్థాయి సిబ్బంది చురుగ్గా పని చేస్తారని గుర్తు చేశారు. అధికారులు తమ పని తీరులో కనబరుస్తున్న నిర్లిప్తతపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందనీ, అలాంటి సిబ్బంది పని తీరుపై నివేదికలు తయారు చేసి ఇవ్వాలని ఆదేశించారు. కొందరు అధికారులు స్థానికంగా ఉండటం లేదని ఫిర్యాదులు వచ్చాయనీ, వారంతా ఇక నుంచి జిల్లా కేంద్రాల్లోనే ఉండాలని అదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు, సిబ్బంది పరస్పర అవగాహనతో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్ పెరిగి పోయిందనీ, కమిషనర్లు, అధికారుల పేర్లతో డబ్బులు కావాలని అడిగే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించి పలువురు లాబీలు నడుపుతున్నట్టు తమ వద్ద సమాచారం ఉందనీ, వారి వలలో చిక్కుకోవద్దని ఆయన సూచించారు. ఈ సమీక్షలో అడిషనల్ కమిషనర్ అజయ్, బ్రూవరీస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో ప్రధాన కార్యదర్శిగా ముజీబ్

- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌ను కలుస్తాం : జగదీశ్వర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాబాద్

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు (టీఎన్జీవో) కేంద్రసంఘం ప్రధాన కార్యదర్శిగా ముజీబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లో టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులను సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను ప్రకటించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేస్తామన్న కాంగ్రెస్ హామీని అమలు చేయాలని చెప్పారు. పీఆర్సీ రెండో కమిటీ తొందరగా నివేదికను అందజేయాలనీ, మెరుగైన ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని అన్నారు. కాంట్రిబ్యూషన్ ద్వారా అన్ని రిఫరల్ ఆస్పత్రుల్లో నగదు రహిత చికిత్స కోసం ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్)ను అమలు చేయాలని చెప్పారు. టీఎన్జీవో బైలాస్ సవరణల కోసం తీర్మానం చేశామన్నారు. కోర్టులో ఉన్న మెమో నెంబర్ 1088, అసోసియేషన్ మెమో నెంబర్ 46122 వల్ల ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు పంచడానికి ఇబ్బందికరంగా ఉందని చెప్పారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ మెమోలను రద్దు చేయించి భాగ్యనగర్ టీఎన్జీవో ఉద్యోగుల హౌజింగ్ సొసైటీ స్థానిక సభ్యులకు ఇంటి స్థలాలను కేటాయించాలని కోరారు. ఆంధ్రలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులు 144 మందిని వెనక్కి తేవాలని సూచించారు. కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త జిల్లాలకు అదనంగా క్యాడర్ స్ట్రెంథ్‌ను మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుస్తామన్నారు. నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముజీబ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తున్న ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సహకరిం చిన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, కేంద్ర కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు చెప్పారు. ఉపాధ్యక్షులుగా పర్వతాలు, కార్యదర్శులుగా రాగి శ్రీనివాస్, జ్ఞానేశ్వర్‌సింగ్, గూడ ప్రభాకర్, షఫీ అహ్మద్, కార్యవర్గ సభ్యులుగా గీతా రాణి ఎన్నిక య్యారని జగదీశ్వర్ ప్రకటించారు. ఈ కార్య క్రమంలో టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్, కోశాధికారి రామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు ఐఎస్‌యు లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్ (ఐఎస్‌యు) జాతీయ అధ్యక్షులు పాపని నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు పి వెంకటేశ్‌గౌడ్, రాష్ట్ర నాయకులు ముత్యాల సతీష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రికి వారు లేఖ రాశారు. టాప్ కాలేజీలుగా పేరు పొందిన అనేక రకాల ఇంజనీరింగ్ కాలేజీలే అటానమస్ గుర్తింపు తెచ్చుకుని అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని పేర్కొన్నారు. అటానమస్ పేరుతో రూ. రెండు లక్షల నుంచి సుమారు రూ. 26 లక్షల వరకు వివిధ రకాల కోర్సులకు మేనేజ్మెంట్ కోటా కింద డొనేషన్ల పేరుతో దోచుకుంటున్నారని తెలిపారు. మేనేజ్‌మెంట్ కోటా భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వకుండానే కాలేజీలో యాజమాన్యాలు సీట్లను భర్తీ చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. అనేక రకాల ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల అడ్మిషన్లపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టాలనీ, వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాధనాన్ని వృధా చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

గెల్లు శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నో రాష్ట్రాల్లో కొత్త ముఖ్యమంత్రులు వచ్చినా ఫోటో లేదనే కారణంతో పాఠ్య పుస్తకాల పంపిణీ అడ్డుకోలేదని గుర్తుచేశారు. మన రాష్ట్రంలో కేసీఆర్ ఫోటో ఉందనే సాకుతో విద్యార్థులకు పంచకుండా ప్రభుత్వం పుస్తకాలను వెనక్కి తెప్పించుకుందని తెలిపారు. ఒక వైపు ప్రభుత్వం వద్ద నిధులు లేవని చెప్తూనే మరో వైపు దుబారా చేస్తున్నారని విమర్శించారు.

ప్రత్యేక హోదా కుదరదు

ప్రస్తుత నిబంధనల ప్రకారం ఆచరణ సాధ్యం కాదు



ఏపీ, బీహార్‌లకు ఆర్థిక ప్యాకేజీలు విడుదల చేసే అవకాశం : నిపుణుల వెల్లడి

న్యూఢిల్లీ: కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ఏపీ, బీహార్ వంటి రాష్ట్రాల ప్రత్యేక హెూదా డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీ నుంచి టీడీపీ- జనసేన, బీహార్ నుంచి జేడీ(యూ)లు కేంద్రంలో మోడీ సర్కారు మళ్లీ ఏర్పడటంలో కింగ్ మేకర్‌లుగా మారాయి. ఈ రెండు రాష్ట్రాల్లోని పార్టీలూ తమ రాష్ట్రాల్లో అధికార పార్టీలే. దీంతో ప్రత్యేక హెూదా అంశం ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి, ఎన్నో ఏండ్ల క్రితం నుంచి బీహార్‌కు ప్రత్యేక హెూదా కల్పించాలన్న డిమాండ్లు వినిపించాయి. ప్రస్తుతం ఈ రెండు రాష్ట్రాలకు చెందిన అధికార పార్టీలు కేంద్రంలో మోడీ ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారటం నేపథ్యంలో.. ప్రత్యేక హెూదాను టీడీపీ, జేడీ(యూ)లు బలంగా వినిపించే అవకాశాలున్నాయని వార్తలు వెలువడుతున్నాయి. అయితే ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రాలకు ప్రత్యేక హెూదా ఉండదని నిపుణులు చెప్తున్నారు.

వారి అభిప్రాయాల ప్రకారం.. ఆగస్టు 2014లో 13వ ప్రణాళికా సంఘం రద్దుతో, 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక, సాధారణ కేటగిరీ రాష్ట్రాల మధ్య ఎలాంటి భేదాన్ని చూపలేదు. ప్రభుత్వం 14వ ఫైనాన్స్ కమిషన్ సిఫారసులను ఆమోదించింది. ఏప్రిల్ 1, 2015 నుంచి కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్ను పంపిణీని 32 శాతం నుంచి 42 శాతానికి పెంచింది. ఏదైనా వనరులను అంతరం ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు రెవెన్యూ లోటు గ్రాంట్ల కొత్త నిబంధనను కూడా జోడించింది.

కొత్త నిబంధన ప్రకారం, 2014-15లో రూ. 3.48 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్రాలకు 2015-16లో మొత్తం వికేంద్రీకరణ(డివల్యూషన్) రూ. 1.78 లక్షల కోట్లకు పెరిగి రూ.5.26 లక్షల కోట్లకు చేరింది. జనాభా పనితీరును ప్రోత్సహించడానికి ఉద్దేశించిన ఫార్ములా ద్వారా రాష్ట్రాల వాటా నిర్ణయించబడుతుంది. ప్రతి రాష్ట్రం దాని స్వంత పన్ను ఆదాయాన్ని సమీకరించుకోవటానికి ప్రయత్నిస్తుంది. ఫార్ములా భౌగోళిక ప్రాంతం, అటవీ విస్తీర్ణం, రాష్ట్ర తలసరి ఆదాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. 2019లో జమ్మూకాశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా రూపొందించిన తర్వాత ఎన్‌కే సింగ్ నేతృత్వంలోని 15వ ఆర్థిక సంఘం పన్నుల పంపిణీని సవరించి, 42 శాతం నుంచి 41 శాతానికి తగ్గించింది. కాబట్టి రాష్ట్రాలకు ప్రస్తుతం పన్ను పంపిణీ 2026 వరకు 41 శాతంగా ఉన్నది.

మోడీ 3.0 నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం హెూదాను పున: సమీక్షించాలని, ప్రత్యేక కేటగిరీ హెూదా కోసం ఏపీ, బీహార్‌ల డిమాండ్‌లను నెరవేర్చాలని నిర్ణయించుకుంటే, ఆ ప్రతిపాదనను అరవింద్ పనగారియా ఆధ్వర్యంలోని 16వ ఆర్థిక సంఘానికి లేదా వాటి క్లియరెన్స్ కోసం నిటి ఆయోగ్‌కు పంపాల్సి ఉంటుంది. ఏపీ, బీహార్‌లతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లు కూడా ప్రత్యేక హెూదా కోసం డిమాండ్ చేస్తున్నాయి.

మార్చి 2015 వరకు వర్తించే ప్రత్యేక కేటగిరీ హెూదా కింద, ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలు అన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్రం నుంచి ఆర్థిక సహకారంలో 90 శాతం పొందుతున్నాయి. రాష్ట్రాల సహకారం కేవలం 10 శాతానికి పరిమితం చేయబడింది. అసోం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మణిపూర్, నాగాలాండ్, మిజోరం, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాలు 2015కి ముందు ప్రత్యేక కేటగిరీ రాష్ట్ర హెూదాను పొందాయి. ప్రత్యేక హెూదా కేటగిరీ లేనప్పటికీ ఈశాన్య, కొండ ప్రాంతాలకు 90:10 నిబంధన ఇప్పటికీ వర్తిస్తున్నది. అన్ని ఇతర రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో కేంద్ర నిధులను అందుకుంటాయి. అంటే.. 60 శాతం కేంద్ర ప్రభుత్వ సహకారం, 40 శాతం రాష్ట్రాల వాటా.

ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రాలకు ప్రత్యేక కేటగిరీ హెూదా లేదన్నది స్పష్టమని నిపుణులు చెప్తున్నారు. కానీ, రెవెన్యూ లోటు, వనరుల అంతరాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు అదనపు ఆర్థిక సహాయ ప్యాకేజీని మంజూరు చేసే అవకాశం కేంద్రానికి ఉన్నదని వారు అంటున్నారు. కాబట్టి, ప్రత్యేక హెూదాకు బదులు ఈ పథకం కింద ఏపీ, బీహార్‌లకు అదనపు నిధులు మంజూరు చేసే అవకాశాముంటుందని నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు.



గుజరాత్‌లో మత వివక్ష

ముస్లిం మహిళ పట్ల స్థానికుల అభ్యంతరం

- ప్రభుత్వ పథకం కింద ఇల్లు కేటాయించొద్దని డిమాండ్
- ఆమె రాకతో ముప్పు ఏర్పడుతుందని ఆందోళన
- జిల్లా కలెక్టర్‌కు లేఖ.. వడోదరలో ఘటన

గాంధీనగర్ : ప్రధాని మోడీ స్వంత రాష్ట్రంలోని ఒక ప్రభుత్వ పథకంలో మత వివక్ష చర్చకు దారి తీస్తున్నది. ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖలో ఉద్యోగం చేస్తున్న ఒక ముస్లిం మహిళ(44)కు ముఖ్యమంత్రి ఆవాస్ యోజన కింద హర్నిలోని వడోదర మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన గృహ సముదాయంలో నివాసం కేటాయించింది. తన మైనర్ కొడుకుతో కలిసి కొత్త ఇంటికి వెళ్లచ్చని సదరు మహిళ సంతోషపడింది. 462 యూనిట్లతో కూడిన ఆ హౌసింగ్ కాంప్లెక్స్‌లో ఆమె రాక పట్ల వ్యతిరేకత వ్యక్తమైంది. ఆమె ఆ కొత్త ఇంటిలోకి వెళ్లకముందే కాంప్లెక్స్‌లోని 33 మంది నివాసితులు ఆమె మతం పేరును కారణంగా పేర్కొంటూ అభ్యంతరం తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదును పంపారు. ఆమె రాక ముప్పును, ఇబ్బందిని కలిగిస్తుందని పేర్కొన్నారు. కాగా, ఈ కాంప్లెక్స్‌లో ఇల్లు కేటాయించబడినవారిలో ఆమె ఒక్కరే ముస్లిం వ్యక్తి అని అధికారులు చెప్తున్నారు. ఈ ఘటనపై స్పందించటానికి వడోదర మున్సిపల్ కమిషనర్ దిలీప్ రాణా, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ అర్పిత్ సాగర్‌తో సహా మరికొందరు ముఖ్య అధికారులు ఎవరూ ముందుకురాకపోవటం గమనార్హం.

బాధిత ముస్లిం మహిళ మాట్లాడుతూ.. 2020లో ఇక్కడి స్థానికులు తన ఇంటి కేటాయింపు చెల్లదని కోరుతూ ముఖ్యమంత్రి కార్యాలయానికి (సీఎంఓ) లేఖ రాసినప్పుడు నిరసనలు ప్రారంభమయ్యాయి. అయితే, హర్ని పోలీస్ స్టేషన్ సంబంధిత అన్ని పార్టీల వాంగ్మూలాలను నమోదు చేసి, ఫిర్యాదును ముగించింది. ఇదే అంశంపై ఇటీవల జూన్ 10వ తేదీన నిరసన చేపట్టారు. "నేను వడోదరలోని అన్ని వర్గాలు నివసించే పరిసర ప్రాంతాల్లో పెరిగాను. నా కొడుకు అందరినీ కలుపుకొని పోయే పరిసరాల్లో ఎదగాలని నేను ఎప్పుడూ కోరుకున్నాను. కానీ, నా కలలు చెదిరిపోయాయి. నేను ఎదుర్కొంటున్న వ్యతిరేకతకు పరిష్కారం లేదు. నా కొడుకు ఇప్పుడు 12వ తరగతి చదువుతున్నాడు. జరిగే విషయాలను అర్థం చేసుకునేంత వయస్సులో ఉన్నాడు. వివక్ష అతనిని మానసికంగా ప్రభావితం చేస్తుంది" అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

హిందువుల ప్రాబల్యం ఉన్న ప్రాంతంలో వేరొక వర్గానికి చెందినవారికి ఇంటిని కేటాయిస్తే ప్రశాంత జీవితానికి భంగం కలుగుతుందని ఇక్కడి స్థానికులు అధికారులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. వేరే మతాలకు చెందినవారికి ఇక్కడ ఇల్లు కేటాయించటాన్ని తాము ఇష్టపడమని వివరించారు. హౌసింగ్ కాలనీలోని అనేక కుటుంబాలు మాంసాహారులు అయినప్పటికీ, వేరే మతం వారు రావటం ఇక్కడి నివాసితులలో ఆందోళనను రేకెత్తించిందని మరికొందరు అన్నారు.

ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా

బ్రిటన్, ఫ్రాన్స్, ఉక్రెయిన్ నేతలతో మోడీ చర్చలు

అపూలియా, ఇటలీ : ద్వైపాక్షిక సంబంధాలను, పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా, ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌లతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. జి-7 సదస్సు నేపథ్యంలో ఈ భేటీలు చోటు చేసుకున్నాయి. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా మోడీ జరుపుతున్న విదేశీ పర్యటన ఇది. రష్యా, ఉక్రెయిన్ ఘర్షణలకు సంబంధించిన వివిధ అంశాలపై మోడీకి జెలెన్స్కీ వివరించారు. చర్చలు, దౌత్య పరిష్కారాల ద్వారా మాత్రమే సమస్యను పరిష్కరించుకోవాలన్నది భారత్ వైఖరని మోడీ స్పష్టం చేశారు. గతేడాది మేలో హిరోషిమా సదస్సులో కూడా జెలెన్స్కీతో మోడీ భేటీ అయ్యారు.

భారత్, బ్రిటన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకై చర్యలు తీసుకోవడానికి మోడీ, రిషి సునాక్‌లు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. "రక్షణ, భద్రత, వాణిజ్యం, ఆర్థిక సహకారం, ప్రజల మధ్య సంబంధాలు వంటి పలు రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను ఇరువురు నేతలు సమీక్షించారు. 2030 వరకు అనుసరించాల్సిన ప్రణాళిక అమలుపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల్లో పురోగతిని సమీక్షించారు." అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

రక్షణ, అణు, రోదసీ రంగాల్లో ఫ్రాన్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి గల మార్గాలపై మాక్రాన్‌తో మోడీ చర్చించారు. కీలకమైన అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొత్త స్థాయిలకు తీసుకెళ్లాలని ఇరుపక్షాలు నిర్ణయించాయని జైస్వాల్ తెలిపారు.



ముంబయిని ముంచెత్తుతున్న వర్షాలు

- జలమయమైన పలు ప్రాంతాలు
- నిలిచిన విద్యుత్ సరఫరా

ముంబయి : భారీ వర్షాలు ముంబయిని ముంచెత్తుతున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భూలేశ్వర్, కల్బాదేవీ ప్రాంతాల్లో గురువారం సాయంత్రం నుంచి విద్యుత్ సరఫరా నిలిచి పోయిందని, బృహన్ ముంబయి ఎలక్ట్రిసిటీ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్ (బెస్ట్)కి ఫోన్ చేసినా స్పందించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలు రైళ్ల రాకపోకలపై ప్రభావం చూపుతున్నాయని పశ్చిమ రైల్వే పేర్కొంది. ట్రాక్‌లను వరదలు ముంచెత్తకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది. కాగా జూన్ 14 నుంచి 19 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ వెల్లడించింది



ప్రవాసీయులు కేరళ జీవనాడి

- కువైట్ నుంచి కొచిన్ ఎయిర్‌పోర్ట్‌కు భారతీయుల మృతదేహాలు
- కేరళ సీఎం విజయన్, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రుల నివాళి

కోచి : ప్రవాసీయులు కేరళకు జీవనాడి వంటివారని, ఇంతమంది ఈ అగ్నిప్రమాదంలో మరణించడం దేశానికి తీరని నష్టమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యాఖ్యానించారు. కువైట్ అగ్ని ప్రమాదంలో మరణించిన 45మంది భారతీయుల మృతదేహాలు కొచిన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి శుక్రవారం చేరుకున్నాయి. మృతి చెందినవారిలో 23మంది మలయాళీలే. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు విమానాశ్రయానికి చేరుకుని మృతులకు నివాళు లర్పించారు. శుక్రవారం ఉదయం 10.30గంటలకు ఈ మృతదేహాలను తీసుకుని భారత వాయు సేనకు చెందిన విమానం ఇక్కడ ల్యాండ్ అయింది. కోచి విమానాశ్రయం వద్ద పినరయి విజయన్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సంఘటన తర్వాత కువైట్ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుందని అన్నారు. భారత ప్రభుత్వం కూడా సరైన సమయంలో చక్కగా జోక్యం చేసుకుందని పేర్కొన్నారు. మృతదేహాల శవపేటికలపై పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు.

స్వస్థలాలకు మృతదేహాల తరలింపు

ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు తరలించారు. తర్వాత అదే విమానం మిగిలిన మృతదేహాలను తీసుకుని సాయంత్రం నాలుగు గంటలకు ఢిల్లీ చేరుకుంది. విమానంలో మృతదేహాలతోపాటు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్, తమిళనాడు మైనారిటీ సంక్షేమం, ప్రవాస తమిళుల సంక్షేమ మంత్రి కెఎస్ మస్తాన్ వున్నారు. వారు కూడా కొచిన్ ఎయిర్‌పోర్టులో నివాళు లర్పించారు. 45 మృతదేహాలకు అవసరమైన ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్‌కు సంబంధించిన ప్రక్రియ అంతా విమానాశ్రయంలోనే జరిగింది. మృతుల కుటుంబీకులు, బంధువులు అందరూ విమానాశ్రయంలో తమవారి కోసం వేచిచూడడం కనిపించింది. తమిళనాడుకు చెందిన వారి మృతదేహాలను రోడ్డు మార్గంలో తరలించారు. విమానాశ్రయం వెలుపల అంబులెన్సులు బారులు తీరి కనిపించాయి. కేరళ ప్రభుత్వ అభ్యర్థన మేరకు మృతదేహాలను తీసుకురావడానికి విదేశాంగ శాఖ ప్రత్యేక విమానం ఏర్పాటు చేసిందని కేరళ రెవెన్యూశాఖ మంత్రి కె.రాజన్ చెప్పారు. కేరళ అధికార ప్రతినిధిగా వెళ్ళేందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జికి కువైట్ వెళ్లడానికి కేంద్రం అనుమతి నిరాకరించడంపై కేరళ ప్రతిపక్ష నేత విమర్శించారు.

మరో భారతీయుడు మృతి

అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో భారతీయుడు శుక్రవారం మరణించాడని కువైట్ విదేశాంగ మంత్రి విలేకర్లకు తెలిపారు. దీంతో మృతుల సంఖ్య 46కి పెరిగిందని అధికారులు తెలిపారు. భవనం కింద అంతస్తులో గార్డు రూమ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని భావిస్తున్నారు.

మాటలకందని విషాదం

కువైట్‌లో జరిగిన అగ్ని ప్రమాద విషాదం మాటలకందనిదని కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ వ్యాఖ్యానించారు. ప్రవాసీల పట్ల, వారి కఠోర శ్రమ పట్ల కేంద్ర, రాష్ట్రాలకు చాలా గౌరవం వుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి సురేష్ గోపి వ్యాఖ్యానించారు. ఈ విషాదం చాలా బాధాకరమైందని అన్నారు. ఈ ప్రమాద మృతుల్లో ఒడిషాకు చెందిన ఇద్దరు వ్యక్తులు కూడా వున్నారు. వారి మృతికి ఒడిషా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వీరి మృత దేహాలు శుక్రవారం సాయంత్రానికి ఢిల్లీ నుండి ఒడిషా చేరుకున్నాయి.

వ్యవసాయ మంత్రిగా

శివరాజ్ చౌహాన్ వద్దు

నియామకాన్ని వ్యతిరేకించిన ఎస్కేఎం, ఏఐకేఎస్



న్యూఢిల్లీ : కేంద్రంలోని ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంలో వ్యవసాయ, రైతు సంక్షేమం శాఖలను 2017లో ఆరుగురు రైతుల హత్యలకు బాధ్యుడైన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కేటాయించడాన్ని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం), అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ మేరకు వేరువేరుగా ప్రకటనలు విడుదల చేశాయి. ఎస్కేఎం తన ప్రకటనలో 'కనీస మద్దతు ధర, రుణమాఫీ కోసం, దేశంలో పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలకు వ్యతిరేకించగా మధ్యప్రదేశ్‌లో 2017 జూన్ 6న ఆందోళన చేస్తున్న సమయంలో ఈ రైతులను హత్య చేశారు' అని తెలిపింది.

దేశంలో వ్యవసాయ సంక్షోభం కారణంగా ప్రతిరోజూ 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించడంలో ఎన్డీఏ ప్రభుత్వం మొదటి క్యాబినెట్ సమావేశం విఫలమైందని, రైతులకు అనుకూలంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఎస్కేఎం విమర్శించింది. కనీస మద్దతు ధర కోసం సి2 ప్లస్ 50 పర్సెంట్ ఫార్ములాపై హామీ, రుణాల మాఫీ, విద్యుత్ ప్రయివేటీకరణ రద్దు, ఉత్పత్తి వ్యయం తగ్గింపు, బీమా-పెన్షన్ హామీ వంటి పెండింగ్‌లో డిమాండ్లపైనా, ప్రతీ రైతు కుటుంబానికి సగటు నెలకు రూ 500 చొప్పున అందచేసే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించిన బకాయిలు రూ. 20 వేల కోట్లు విడుదల వంటి అంశాలపై ఎన్డీఏ క్యాబినెట్ ఎలాంటి నిర్ణయాలను ప్రకటించలేదని పేర్కొంది.


తాజా లోక్‌సభ ఎన్నికల్లో 159 గ్రామీణ నియోజకవర్గాల్లో ఓటమి నుంచి ఎన్డీఏ, బీజేపీ ఎటువంటి పాఠాలు నేర్చుకోలేదని ఈ వైఖరి స్పష్టం చేస్తోందని ఎస్కేఎం తన ప్రకటనలో తెలిపింది. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే విధానంలో బీజేపీ ఎలాంటి మార్పులు చేస్తుందని రైతులకు ఏ విధమైన భ్రమలు లేవని ఎస్కేఎం పేర్కొంది. రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, చిన్న ఉత్పత్తిదారులు ఐక్యం కావాలని, దేశవ్యాప్తంగా మరో దశ ప్రజా ఉద్యమాలకు తమను తాము సిద్ధం చేసుకోవాలని ఎస్కేఎం పిలుపునిచ్చింది. ప్రజల మధ్య ఐక్యతను నిర్మించడానికి ఎస్కేఎం కట్టుబడి ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఎన్నికల అనంతర పరిస్థితులను అంచనా వేయడానికి ఎస్కేఎం జనరల్ బాడీ సమావేశం జూలై 10న న్యూఢిల్లీలో నిర్వహించనున్నట్లు, వివిధ నిర్దిష్ట డిమాండ్లపై భవిష్యత్ కార్యాచరణను జనరల్ బాడీ పరిశీలిస్తుందని తెలిపింది.

అలాగే ఈ ప్రకటనలో బీజేపీ ఎంపీ, సినీ నటి కంగనా రనౌత్‌ను మహిళా సెక్యూరిటీ గార్డు చెంప దెబ్బ కొట్టడం సమర్థనీయం కాదని ఎస్కేఎం తెలిపింది. అయితే చారిత్రాత్మక రైతు ఉద్యమానికి వ్యతిరేకంగా కంగనా రనౌత్ అహంకారపూరిత, దురుద్దేశపూరిత ప్రకటనలను ఎస్కేఎం విమర్శించింది.

కాగా, చౌహాన్‌ను వ్యవసాయ శాఖ మంత్రిగా నియమించడాన్ని ఏఐకేఎస్ కూడా ఖండించింది. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో మధ్యప్రదేశ్‌లో మందసౌర్‌లో జరిగిన ఘటనకు చౌహాన్ బాధ్యత వహించాలని స్పష్టం చేసింది. 17వ విడత పీఎం కిసాన్ నిధిని విడుదల చేయాలనే కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని కేవలం కంటి తడుపు చర్యగా అభివర్ణించింది. 159 గ్రామీణ నియోజకవర్గాల్లో ఓటమి చెందినా బీజేపీ ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని విమర్శించింది.

యడియూరప్పకు ఊరట

తదుపరి విచారణ వరకూ అరెస్టు వద్దని హైకోర్టు ఆదేశం



బెంగళూరు : పోక్సో చట్టం కింద నమోదైన కేసులో కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పకు ఆ రాష్ట్ర హైకోర్టు ఊరట కలిగించింది. తదుపరి విచారణ వరకూ అరెస్టు చేయవద్దని పోలీసుల్ని శుక్రవారం ఆదేశించింది. 17 ఏండ్ల బాలికపై వేధింపుల కేసులో యడియూరప్పకు వ్యతిరేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు (పోక్సో కోర్టు) గురువారం సాయంత్రం నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదయింది.ఈ నేపథ్యంలో యడియూరప్ప హైకోర్టులో రెండు వేరువేరు పిటీషన్లు దాఖలు చేశారు. ఈ కేసులో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ చట్ట బద్ధతను ప్రశ్నిస్తూ ఒక పిటీషన్‌ను, సెషన్ కోర్టు జారీ చేసిన అరెస్టు వారెంట్ ఆధారంగా తనను అరెస్టు చేయవద్దని కోరుతూ మరొక పిటీషన్‌ను వేశారు. ఈ పిటీషన్లను శుక్రవారం జస్టిస్ కృష్ణ ఎస్ దీక్షిత్ విచారించారు. ఈ కేసు విచారణ కోసం సీఐడీ ముందు యడియూరప్ప హాజరైన విషయాన్ని, విచారణకు సహకరించిన విషయాన్ని కోర్టు గుర్తించింది. అలాగే, ఈ నెల 17న సీఐడీ ముందు విచారణకు హాజరవుతానని యడియూరప్ప తెలిపిన విషయాన్ని ప్రస్తావించింది. దీంతో తదుపరి విచారణ వరకూ యడియూరప్పను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం యడియూరప్ప బీజేపీ పార్లమెంటరీ బోర్డు, కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులుగా ఉన్నారు. 2012 ఫిబ్రవరిలో సహాయం కోరి తన తల్లితోపాటు వచ్చిన 17 ఏండ్ల బాలికపై యడియూరప్ప తన నివాసంలోనే లైంగిక వేధింపులకు పాల్పడినట్లు సదాశివనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. యడియూరప్పను ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని కర్నాటక హైకోర్టు ఇటీవల ప్రశ్నించింది. దీంతో, ఈ నెల 12న విచారణకు హాజరు కావాలని యడియూరప్పకు సీఐడీ సమన్లు జారీ చేసింది. యడియూరప్ప విచారణ కు హాజరుకాకపోవడంతో ఆయనను అరెస్టు చేయడానికి వారెంట్ జారీ చేయాలని కోరుతూ సిఐడి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఆశ్రయించింది. దీనిపై అంగీకరిస్తూ గురువారం సాయంత్రం యడియూరప్పపై కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేసింది.

పోషకాహార లోపంతో దయనీయ పరిస్థితులు !

గాజాలో పరిణామాలపై కమల్ అద్వాన్ ఆస్పత్రి హెడ్ ఆందోళన

- తాజా దాడుల్లో 9మంది మృతి


గాజా : ఇజ్రాయిల్ మూర్ఖత్వం, దురహంకారం గాజాలో బాలల ఉసురు తీస్తోంది. మానవతా సాయం సరఫరాలకు వీల్లేకుండా దారులన్నీ మూసివేయడంతో గాజాకు ఆహార సరఫరాలు నిలిచిపోయాయి. దీంతో ఆకలితో పిల్లలు అల్లాడుతున్నారు. తాజాగా సరైన పోషకాహారం లేక ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తడంతో 14ఏళ్ళ ముస్తఫా హిజాజి మరణించాడు. గాజా ఆరోగ్య వ్యవస్థ చాలా దయనీయమైన స్థితిలో వుందని వైద్య సరఫరాలు, ఇంధన కొరత కారణంగా సక్రమంగావైద్య సేవలు అందించలేకపోతున్నామని కమల్ అద్వాన్ ఆస్పత్రి హెడ్ హెూసమ్ అబూ సఫియా ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఇజ్రాయిల్ హెలికాప్టర్ గన్‌షిప్‌లు, అటాక్ డ్రోన్‌లు, యుద్ధ విమానాలు రఫాపై దాడులు కొనసాగిస్తున్నాయి. మరోవైపు వీధుల్లో ఎక్కడ చూసినా పోరాట దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 37,266మంది మరణించారు. 85,102మంది గాయపడ్డారు. గత 24గంటల్లో ఒక నివాస భవనంపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో ముగ్గురు పిల్లలతో సహా ఏడుగురు మరణించగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. తూర్పు రఫాలో మరో ఇద్దరు చనిపోయారు.



కనీస వైద్య సరఫరాలు వున్నా మనం చాలామంది ప్రాణాలు కాపాడవచ్చని కమల్ అద్వాన్ ఆస్పత్రి హెడ్ హెూసమ్ అబూ వ్యాఖ్యానించారు. పోషకాహార లోపంతో బాధపడే కేసులను పరిష్కరించ వచ్చన్నారు. కానీ అవసరమైన సరఫరాలు, వసతులు లేకపోవడంతో పోషకాహారం లోపం ఎదుర్కొంటున్న వారిలో సమస్యలు మరింత ముదిరి తీవ్ర పర్యవసా నాలకు దారి తీస్తున్నాయన్నారు. కేవలం మైదా పిండి తప్ప మరే విధమైన ఆహారపదార్థాలు అందు బాటులోవుండడం లేదని, తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పశు సంపద లేకుండా పోయిందని, దాంతోఎలాంటి మాంసం లేదని, ప్రొటీన్ల లోపం తీవ్రంగా వున్నందువల్ల కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు, కొవ్వు వంటి వాటి కోసం అదనపు చికిత్సలు చేయాల్సిన అవసరం ఏర్పడుతోందన్నారు. అయితే వైద్య సరఫరాలు, ఆహార పదార్థాలు ఇలా అందుబాటులో ఏవీ లేకపో వడంతో తమకు చేతులు కట్టేసినట్లు అవుతోందని ఆయన ఒక ఇంటర్వ్యూలో తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. రెండు మాసాల క్రితమే ఉత్తర గాజాలో పోషకాహార లోపంతో 26మంది పిల్లలు మరణించారు. సరైన ఆహారం లేక సుదీర్ఘకాలం ఇదే పరిస్థితి వుంటే పిల్లల్లో చాలా తీవ్రమైన పర్యవసానాలు ఎదురవుతాయ న్నారు. ఇకనైనా తక్షణావసరాలు తీరేలా అన్ని రకాల ఆహార పదార్థాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. రాబోయే రోజుల్లో ఎలాంటి సాయం అందకపోతే మరింత మంది పిల్లలు మృత్యువాత పడే అవకాశం వుందని హెచ్చరించారు. గత రెండు మాసాలుగా గాజాలోకి ఎలాంటి పోషకాహార పదార్థాలు రాలేదని పాలస్తీనా ఆరోగ్య శాఖ వెల్లడించింది. ప్రస్తుతం 200మందికి పైగా పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని, వీరికి త్వరలో ఎలాంటి సప్లిమెంట్ అందని పక్షంలో మృత్యువుకు చేరువయ్యే ప్రమాదముందన్నారు.

సంపాదకీయం

'భగవత్' గీత వెనుక...



"**భా**రతీయ జీవన విధానంలో మర్యాద అనేది ఒక భాగం. ఆ మర్యాదే మన సంస్కృతి. మన ధర్మం. మర్యాదను పాటించేవాడు పని చేసుకుంటూ పోతాడు తప్ప నేనే చేశాను అని అహంకరించడు. అలా అంతానేనే అని అహంకరించేవాడికి నేను ప్రజాసేవకుడిని అని చెప్పుకునే అర్హతలేదు"... సరిగ్గా కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి, నూతన మంత్రివర్గం సమావేశమవుతున్న వేళ, సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలివి. ఇవి ఎవరినుద్దేశించి?ఆయన అంతటితో ఆగలేదు.... "ఏడాదిగా మణిపూర్ శాంతికోసం ఎదురు చూస్తోంది. పదేళ్ళుగా అక్కడ శాంతి నెలకొనివుంది. పాత తుపాకీ సంస్కృతి ముగిసిపోయింది. కానీ ఏడాది క్రితం అక్కడ అశాంతి అంటుకుందో అంటించబడిందో తెలియదుగానీ ఆ మంటలు ఇంకా మండుతూనే ఉన్నాయి..." అన్నారు.

వాస్తవానికి బీజేపీ అధికారాన్నేమీ కోల్పోలేదు. వారనుకున్న 400+ రాలేదనేదే వీరి ఆక్రోషానికి కారణం. వచ్చుంటే ఏమేం చేయాలి అని వేసుకున్న బ్లూ ప్రింట్ భగ్నమైందనేదే వీరి ఆవేదన. మైతీలకు కుకీలకు మధ్య ఘర్షణ రాజేయడం ఆరెస్సెస్ గేమ్ ప్లాన్‌లో అంతర్భాగమే. ఇప్పుడు హఠాత్తుగా మణిపూర్ మంటల గురించి వీరు మాట్లాడటం ఆశ్చర్యమే మరి! నిజానికి సంఘ్‌నేతలు 'ఆవేదన' చెందుతున్నట్లుగా ఈ ధోరణులన్నీ బీజేపీలో ఇప్పుడు కొత్తగా మొదలైనవేమీ కావు. పదేండ్ల క్రితమే మొదలై అయిదేండ్లుగా ఊపందుకొన్నవే. కాషాయపెద్దల కండ్లముందే వారి కనుసన్నల్లో జరుగుతున్నవే.
కానీ ఇవేవో ఇప్పుడే మొదలైనట్టు, తామేదో ఇప్పుడే గుర్తించినట్టు సంఘ్ పెద్దలు మాట్లాడటమే విడ్డూరంగా ఉంది.

ఇప్పుడు ఆయన ఎవరిగురించి మాట్లాడుతున్నారో అర్థమవుతోంది కదూ...!

"రాజకీయాల్లో ఎదుటి పక్షం ఎప్పుడూ ప్రతిపక్షమే అవుతుంది తప్ప శత్రుపక్షం కాదు. ప్రత్యర్థిని విరోధిగా చూడకూడదు. వారు మరో కోణం చూపుతారు. వ్యవస్థలో ఆ అవకాశం ఎప్పుడూ ఉండాలి. ఇరుపక్షాల మధ్య ఉండాల్సింది పోటీయేకానీ యుద్ధం కాదు" అని హితవు పలికారు. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని అన్నీ అబద్ధాలే ప్రచారం చేశారన్నారు... ఇప్పుడిక ఆయన ఏ పేరూ చెప్పకపోయినా ఎవరి గురించి మాట్లాడుతున్నారన్నది సుస్పష్టం. సంఘ్‌నూ దాని సమస్త పరివారాన్నీ పక్కన పెట్టి, నాదీ "గ్యారంటీ" అని ప్రకటించుకున్నది ఎవరు? అసత్య అర్థసత్య విభజన విద్వేష ప్రసంగాలతో విషం చిమ్మింది ఎవరు? మణిపూర్ మారణకాండను కనీసం కన్నెత్తి చూడకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నది ఎవరు? కేసులతో వేధించి, జైళ్లకు పంపించి, అనేకానేక భయాందోళనలకు గురిచేసి, ఆఖరికి వారి బ్యాంకు ఖాతాలను సైతం నిలిపేసి... ఎన్నికల్లో ఎదుటి పక్షానికి పోరాడే అవకాశమే లేకుండా దారులన్నీ మూసేసిన పన్నాగాలు ఎవరివి? అంతా బహిరంగ రహస్యమే కదా. అందువల్ల సర్ సంఘ్‌చాలక్ ఆగ్రహావేదనలు ఎవరినుద్దేశించినవో ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.

అయితే... ఈ ఆరెస్సెస్ అగ్రనేత 'ఆక్రందనలు' అర్థం చేసుకోదగినవీ, అక్షర సత్యాలే అయినా, ఇందులో చిత్తశుద్ధిని చూడలేం. ఎందుకంటే, ఇవన్నీ వీరి ప్రమేయం లేకుండానే జరిగాయా? అలా జరగడం సాధ్యమేనా? ఆరెస్సెస్ ప్రమేయం లేకుండానే మోడీ తనని తాను దైవాంశసంభూతుడిగా ప్రకటించుకున్నాడా? అయినా ఈ పదేండ్లుగా లేనిది వీరికిప్పుడే ఎందుకీ జ్ఞానోదయమైందీ? జూన్ నాలుగుకు ముందు ఈ హితబోధలో అభిశంసనలో ఎందుకు బయటికి పెగల్లేదు. ఇవీ ఇప్పుడు ప్రశ్నలు.
అసలీ విభజన విద్వేష భావజాలానికీ ఫాసిస్టు ధోరణులకూ మూలమే వీరు కదా. నిజానికి ఆరెస్సెస్ ఆధ్వర్యంలోని రెండువందల యాభై పైచిలుకు సంస్థలలో బీజేపీ ఒకటి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే బీజేపీ అనేది ఆరెస్సెస్ రాజకీయ విభాగం మాత్రమే. ఆ బీజేపీకి సైద్ధాంతిక నాయకత్వం అందించేదే ఆరెస్సెస్. దానికి సర్వాధిపతి సర్ సంఘ్‌చాలక్. అందువల్ల బీజేపీనీ ఆరెస్సెస్‌ను వేరుగా చూడలేం. పైగా ఈ సర్ సంఘ్‌చాలక్‌కు, వీరి ప్రధాన స్థావరమైన నాగ్‌పూర్ కేంద్రానికీ బీజేపీలో తిరుగే ఉండదని ప్రతీతి. మరి అలాంటి ఈ సర్వాధినేత ఇప్పుడు ఎందుకు ఆందోళన చెందుతున్నారు? నాగ్‌పూర్‌కూ ఢిల్లీకి మధ్య అంతరం పెరుగుతున్నదా? నాగ్‌పూర్ ఆధిపత్యానికి సవాలుగా ఢిల్లీలో అధికారం ఘనీభవిస్తున్నదా? ఇది నమ్మశక్యమేనా?

ఇక ఆరెస్సెస్ అధికార పత్రిక 'ఆర్గనైజర్' ప్రచురించిన ఒక వ్యాసాన్ని కూడా ఇక్కడ ప్రస్తావించాలి. సంఘ్ సీనియర్ నేత రతన్ శార్దా రాసిన ఈ వ్యాసంలో మితిమీరిన అతివిశ్వాసమే బీజేపీ కొంపముంచిందని పేర్కొన్నారు. వాస్తవానికి బీజేపీ అధికారాన్నేమీ కోల్పోలేదు. వారనుకున్న 400+ రాలేదనేదే వీరి ఆక్రోషానికి కారణం. వచ్చుంటే ఏమేం చేయాలి అని వేసుకున్న బ్లూ ప్రింట్ భగ్నమైందనేదే వీరి ఆవేదన. మైతీలకు కుకీలకు మధ్య ఘర్షణ రాజేయడం ఆరెస్సెస్ గేమ్ ప్లాన్‌లో అంతర్భాగమే. ఇప్పుడు హఠాత్తుగా మణిపూర్ మంటల గురించి వీరు మాట్లాడటం ఆశ్చర్యమే మరి! నిజానికి సంఘ్‌నేతలు 'ఆవేదన' చెందుతున్నట్లుగా ఈ ధోరణులన్నీ బీజేపీలో ఇప్పుడు కొత్తగా మొదలైనవేమీ కావు. పదేండ్ల క్రితమే మొదలై అయిదేండ్లుగా ఊపందుకొన్నవే. కాషాయపెద్దల కండ్లముందే వారి కనుసన్నల్లో జరుగుతున్నవే. కానీ ఇవేవో ఇప్పుడే మొదలైనట్టు, తామేదో ఇప్పుడే గుర్తించినట్టు సంఘ్ పెద్దలు మాట్లాడటమే విడ్డూరంగా ఉంది. అందువల్ల ఇదంతా కేవలం ఓ తంతులా కనిపించడంలో ఆశ్చర్యంలేదు. ఇంతకీ ఈ తతంగమంతా ఎందుకు? జరిగిన పరాభవం నుంచి తప్పుకునేందుకా? లేక దోషం బీజేపీదే తప్ప తమది కాదని చెప్పుకునేందుకా? బహుశా తాము ప్రజల విశ్వాసం కోల్పోతున్నామన్న సత్యాన్ని మరుగుపరిచేందుకు కాబోలు..! ఏమైతేనేం.. మొత్తానికి అటు కమలనాథులు ఇటు కాషాయపెద్దలు... నేతగణమంతా కలిసి నాటకాన్ని రక్తికట్టిస్తున్నారు...!

నూతన పార్లమెంట్‌లో 'నారీశక్తి' ఏది?



పి.సతీష్
9441797900

మహిళలను జాతి నిర్మాణ ప్రదాతలుగా మలచడానికి, నారీ శక్తిని గౌరవించడానికి ప్రధాని మోడీ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును 2023లో ఆమోదించారని గతేడాది సామాజిక మాధ్యమాల్లో హోరెత్తిపోయే ప్రచారం జరిగింది. పార్లమెంట్ ఆమోదించిన మహిళా చట్టం ప్రకారం పార్లమెంటు, శాసనసభ ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు 2026లో జాతీయ జనాభా గణన పూర్తయి, ఆ పిమ్మట పార్లమెంటు స్థానాల పునర్వ్యవస్థీకరణ(డి- లిమిటేషన్) పూర్తయిన పిదప అమలులోకి వస్తుంది.అంటే 2029లో మాత్రమే అది అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.ఏదైనా కారణాల వల్ల ఈ డెడ్‌లైన్ మిస్ అయితే 2034లో జరగబోయే ఎన్నికల వరకు మహిళా రిజర్వేషన్లు అమలయ్యే పరిస్థితి లేదని మనం అర్థం చేసుకోవాలి.

ఇటీవల జరిగిన 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఎప్పటివలే మహిళా సభ్యుల ప్రాతినిధ్యం తీసికట్టుగానే ఉంది. దేశవ్యాప్తంగా 74 మంది మహిళలు మాత్రమే ఎంపీలుగా ఎన్నికయ్యారు.ఇది మొత్తం పార్లమెంట్ సభ్యుల్లో 13.6శాతం మాత్రమే.2019లో 78 మంది మహిళా పార్లమెంట్ సభ్యులు ఎన్నికయ్యారు. ఇది 14.4శాతంగా ఉంది.గత ఎన్నికల్లో 726 మంది మహిళలు పోటీ చేయగా,2024 ఎన్నికల్లో పోటీ చేసేవారి సంఖ్య 797కి పెరిగింది.అయినా ఎన్నిక అయిన మహిళా పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గడం గమనార్హం.ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించే విషయం మనకు తెలిసిందే.రాష్ట్రాలలో శాసనసభలకు జరిగే ఎన్నికల సందర్భంగా,మహిళలకు ప్రత్యేకంగా కొన్ని సంక్షేమ పథకాలను కూడా రాజకీయ పార్టీలు ప్రకటిస్తూ ఉంటాయి. ఈసారి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల లాగే, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మహిళా ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అనేక పార్టీలు తమ మ్యానిఫెస్టోలలో ప్రత్యేక పథకాలను పొందుపరిచాయి. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ఎన్నికల్లో పాలక, ప్రతిపక్ష పార్టీలు మహిళలే కేంద్ర బిందువు అన్నట్టుగా అనేక పథకాలు తీసుకువచ్చాయి.వీటన్నింటి ప్రభావం ఎన్నికల్లో ఉంటుందని, ఓట్లు వేయడానికి మహిళా ఓటర్లు పోటెత్తుతారని అందరూ భావించారు. కానీ అలా జరగలేదు. ఎండతీవ్రతతో పాటు ఓటింగ్ పట్ల నిరాసక్తతతో ఓటింగ్ శాతం తగ్గింది.

2019లో దేశవ్యాప్తంగా 67.01శాతం పురుష ఓటర్లు ఓట్లేయగా,67.18 శాతం మహిళా ఓటర్లు ఓట్లేశారు.ఈ ఎన్నికల్లో 65.8శాతం పురుష ఓటర్లు ఓట్లేస్తే,65.78శాతం మాత్రమే మహిళా ఓటింగ్ నమోదయ్యింది. ఈ ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు ఓట్లేసినప్పటికీ ,గతంతో పోలిస్తే దాదాపు రెండు శాతం మహిళా ఓటింగ్ తక్కువ నమోదవడం గమనార్హం. అస్సాం , ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల లో మాత్రం 80శాతం పైబడి మహిళా ఓటింగ్ నమోదైంది.2019లో పార్లమెంట్ ఎన్నికలకు పోటీపడిన మహిళల్లో 9.4శాతం గెలిస్తే, ఈసారి 9.6శాతం మంది మాత్రమే గెలిచారు.పశ్చిమ బెంగాల్ నుంచి అత్యధికంగా 11 మంది మహిళలు పార్లమెంటకు ఎన్నికవడం విశేషం. 2023లో ప్రపంచ వ్యాప్తంగా 52 దేశాల్లో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి.ఇంటర్ పార్లమెంటరీ యూనియన్(ఐపియు) సమాచారం మేరకు ప్రపంచ వ్యాప్తంగా 27.6శాతం మహిళలు పార్లమెంటు సభ్యులుగా గెలుపొందారు.ఈ విషయంలో 185 ప్రపంచ దేశాల్లో భారత్ స్థానం 143 గా ఉంది. ఇది ఈ ఏడాది ఎన్నికలు జరగడానికి ముందు మన దేశ పరిస్థితి. ఈ ఎన్నికల తర్వాత, మన దేశ స్థానం ఇంకా దిగజారే ప్రమాదం లేకపోలేదు. ఫిన్లాండ్, నార్వే, ఐస్‌లాండ్, న్యూజిలాండ్, స్వీడన్ దేశాలు ఎప్పుడో మహిళా సమానత్వాన్ని సాధించాయి. అక్కడి ప్రజాప్రతినిధుల్లో అత్యధికులు మహిళలే. ఫలితంగా ఎలాంటి పథకాలైనా నూటికి నూరుశాతం విజయవంతమవుతుంటాయి.



మన దేశం పార్లమెంట్‌లో మహిళల భాగస్వామ్యం అంతంత మాత్రంగా ఉంటే, అనేక దేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆశాజనకంగా ఉన్నాయి.ఈ మధ్యే మెక్సికోలో క్లాడియో మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.అధ్యక్ష స్థానం కోసం పోటీ పడిన ఇద్దరు అభ్యర్థులు మహిళలు కావడం విశేషం. ఇదేదో ఒక రోజులో జరిగింది కాదు. మెక్సికో కూడా లిబరల్ దేశమేమీ కాదు.అక్కడ కూడా చాందసవాద శక్తులు,గుత్త పెట్టుబడిదారీ శక్తులు వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని అడ్డుకుంటూనే ఉన్నాయి. అయితే,ఈ శక్తులపై పురోగామి శక్తులు,ఫెమినిస్టులు దశాబ్దాలుగా పోరాటం సాగిస్తూనే ఉన్నారు.దాని ఫలితమే ప్రస్తుతం మెక్సికోలో కొన్ని సానుకూల పరిణామాలు చోటు చేసుకున్నాయి

మన దేశం పార్లమెంట్‌లో మహిళల భాగస్వామ్యం అంతంత మాత్రంగా ఉంటే, అనేక దేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆశాజనకంగా ఉన్నాయి.ఈ మధ్యే మెక్సికోలో క్లాడియో మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.అధ్యక్ష స్థానం కోసం పోటీ పడిన ఇద్దరు అభ్యర్థులు మహిళలు కావడం విశేషం. ఇదేదో ఒక రోజులో జరిగింది కాదు. మెక్సికో కూడా లిబరల్ దేశమేమీ కాదు.అక్కడ కూడా చాందసవాద శక్తులు,గుత్త పెట్టుబడిదారీ శక్తులు వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని అడ్డుకుంటూనే ఉన్నాయి. అయితే,ఈ శక్తులపై పురోగామి శక్తులు,ఫెమినిస్టులు దశాబ్దాలుగా పోరాటం సాగిస్తూనే ఉన్నారు.దాని ఫలితమే ప్రస్తుతం మెక్సికోలో కొన్ని సానుకూల పరిణామాలు చోటు చేసుకున్నాయి,

మన దేశంలో పార్లమెంటరీ రంగంలోనే కాదు నిర్ణయాత్మక రంగాలలో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉండడం వల్లనే,దేశం అనుకున్న రీతిలో అభివృద్ధి చెందడానికి అవరోధంగా ఉంది.1947లో దేశ మొత్తం అక్షరాస్యత కేవలం 12శాతం ఉండగా నాడు మహిళల్లో అక్షరాస్యులు 6శాతం మాత్రమే. ప్రస్తుతం మొత్తం అక్షరాస్యత 77.7శాతం ఉండగా మహిళలది 70.3శాతంగా నమోదైంది. పురుషులతో పోలిస్తే మహిళల అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్నప్పటికీ స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లతో పోలిస్తే గణనీయంగా పెరిగింది.1957లో కేరళ లో నంబూద్రి నేతృత్వంలో వామపక్ష ప్రభుత్వం భూ సంస్కరణలు అమలు చేసింది.1977లో పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసు ప్రభుత్వం కూడా భారీగా భూ సంస్కరణలు అమల్లోకి తీసుకొచ్చింది. మిగులు భూమిని పేద ప్రజలకు ఇవ్వబడింది.తినడానికి ఆహారం,చదువుకోవడానికి విద్య ప్రజలకు లభించింది.అందుకే మానవాభివృద్ధిలో మొదటి స్థానం కేరళ రాష్ట్రానిది. 100శాతం అక్షరాస్యత సాధించబడింది.ఈ నిర్ణయాల వల్ల కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో మహిళల స్థితిగతులు గణనీయంగా పెరిగాయి.

1992లో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా మహిళలకు అన్ని స్థానిక సంస్థల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించారు. తర్వాత 2002లో పట్టణ స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగాన్ని మరోసారి సవరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, త్రిపుర, కేరళ రాష్ట్రాల్లో పంచాయతీల్లోనూ మహిళలకు 50శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. ఫలితంగా వారి ప్రాతినిధ్యం గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాల్లోనూ మహిళలు సమర్థంగా తమ విధుల్ని నిర్వర్తిస్తున్నారు. పారిశ్రామిక, ఐటీ, సాంకేతిక, బ్యాంకింగ్ రంగాల్లో ముందంజ వేస్తున్నారు. ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగంలో సమాన అవకాశాలు అంది పుచ్చుకుంటున్నారు. కార్యాలయంలో నూతనత్వం, సామర్థ్యం, సమానత్వాన్ని తీసుకురావడానికి సంస్థలు ఎక్కువగా మహిళలను నియమించుకోవాలని చూస్తున్నాయి. ఐటీ తర్వాత బ్యాంకింగ్, అకౌంటింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగాల్లో అతివలకు అత్యధిక అవకాశాలు లభిస్తున్నాయి. దేశాభివృద్ధికి మహిళలు చేస్తున్న సేవ ఏ జీడీపీ లెక్కలతోనూ కొలవలేనిది. చంద్రయాన్3 అద్భుత విజయంలో మహిళా సైంటిస్టుల పాత్ర తిరుగులేనిది. అయితే, అన్ని రంగాలలో మన దేశంలో మహి ళలు తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారు. కానీ అనుకున్న స్థాయిలో వారి పురోగతి మాత్రం ముందుకు సాగడం లేదు.

ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాల్లోనూ మహిళలు సమర్థంగా తమ విధుల్ని నిర్వర్తిస్తున్నారు. పారిశ్రామిక, ఐటీ, సాంకేతిక, బ్యాంకింగ్ రంగాల్లో ముందంజ వేస్తున్నారు. ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగంలో సమాన అవకాశాలు అంది పుచ్చుకుంటున్నారు. కార్యాలయంలో నూతనత్వం, సామర్థ్యం, సమానత్వాన్ని తీసుకురావడానికి సంస్థలు ఎక్కువగా మహిళలను నియమించుకోవాలని చూస్తున్నాయి. ఐటీ తర్వాత బ్యాంకింగ్, అకౌంటింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగాల్లో అతివలకు అత్యధిక అవకాశాలు లభిస్తున్నాయి. దేశాభివృద్ధికి మహిళలు చేస్తున్న సేవ ఏ జీడీపీ లెక్కలతోనూ కొలవలేనిది. చంద్రయాన్3 అద్భుత విజయంలో మహిళా సైంటిస్టుల పాత్ర తిరుగులేనిది. అయితే, అన్ని రంగాలలో మన దేశంలో మహి ళలు తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారు. కానీ అనుకున్న స్థాయిలో వారి పురోగతి మాత్రం ముందుకు సాగడం లేదు.

చదువు, అవకాశాల్లో ఆడపిల్లలపై వివక్ష, భ్రూణ హత్యలు, అత్యాచారాలు దేశంలో ఏదోమూలన నిత్యం జరుగుతూనే ఉన్నాయి. స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక, రాజకీయ సమానత్వానికి చట్టాలు తీసుకొచ్చినా పోరాటం తప్పడం లేదు.మహిళలపై, బాలికలపై జరుగుతున్న హింస ఆకృత్యాలు పెరుగుతూనే ఉన్నాయి. అసంఘటిత రంగాలలో మహిళలు వారి కనీస సదుపాయాల కోసం నిత్యం పోరాటం చేయాల్సి వస్తుంది. భారతదేశానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన మహిళా రెజ్లర్లపై కూడా లైంగిక వేధింపులు తప్పలేదు. మణిపూర్‌లో కుకీ ప్రజలపై జరిగిన దాడులు, మహిళలపై జరిగిన అత్యాచారాల ఘటనలపై విచారం వ్యక్తం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని సుప్రీం కోర్టు హెచ్చరిక చేసేవరకు కూడా కేంద్రం పట్టించుకోలేదు. మహిళా ముఖ్యమంత్రులు ఉన్న చోట్ల కూడా మహిళలు, చిన్నారులపై దాడులు యథేచ్ఛగా ఎందుకు కొనసాగుతున్నాయి?మన దేశంలో పురుషాధిక్య ధోరణి,లైంగిక అణచివేత పోవాలంటే చట్టసభల్లో కేవలం మహిళల ప్రాతినిధ్యం పెరిగితే మాత్రమే సరిపోదు, రాజకీయాల తీరుతెన్నులు కూడా మారాల్సివుంది.

18వ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన పార్లమెంట్ సభ్యులలో 93శాతం మంది కోటీశ్వరులని, అనేకమంది ఎంపీలకి నేర చరిత్ర ఉందని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అనే స్వచ్ఛంద సంస్థ తెలియచేస్తోంది.ధనమయ, నేరమయ రాజకీయాలు రూపుమాపకుండా పురోగామి, మహిళాభ్యుదయ రాజకీయాలు సాధ్యమా అనేదే ప్రశ్న? బాధాకరమైన విషయం ఏమిటంటే మహిళాభ్యుదయంలో ముందంజలో ఉన్న కేరళ రాష్ట్రం నుంచి ఒక్క మహిళా పార్లమెంట్ సభ్యులు కూడా ఎన్నిక కాలేదు. కనుక,పార్లమెంట్‌లో,చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచే మహిళా చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి. ప్రజల సర్వతోముఖావృద్ధి లక్ష్యంగా ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలతో ముందుకొచ్చే వామపక్ష, అభ్యుదయ శక్తులను ప్రజలు ఆదరించాలి. మతవాద, చాందసవాద రాజకీయ శక్తులను ఓడించాలి. అన్ని రకాల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడే, ప్రత్యామ్నాయ శక్తుల రాజకీయ ప్రాబల్యం పెరిగినప్పుడే నిజమైన మహిళాభ్యున్నతి, మహిళా సాధికారత సాధ్యం. ■

మన దేశంలో పార్లమెంటరీ రంగంలోనే కాదు నిర్ణయాత్మక రంగాలలో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉండడం వల్లనే,దేశం అనుకున్న రీతిలో అభివృద్ధి చెందడానికి అవరోధంగా ఉంది.1947లో దేశ మొత్తం అక్షరాస్యత కేవలం 12శాతం ఉండగా నాడు మహిళల్లో అక్షరాస్యులు 6శాతం మాత్రమే. ప్రస్తుతం మొత్తం అక్షరాస్యత 77.7శాతం ఉండగా మహిళలది 70.3శాతంగా నమోదైంది. పురుషులతో పోలిస్తే మహిళల అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్నప్పటికీ స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లతో పోలిస్తే గణనీయంగా పెరిగింది.1957లో కేరళ లో నంబూద్రి నేతృత్వంలో వామపక్ష ప్రభుత్వం భూ సంస్కరణలు అమలు చేసింది.1977లో పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసు ప్రభుత్వం కూడా భారీగా భూ సంస్కరణలు అమల్లోకి తీసుకొచ్చింది. మిగులు భూమిని పేద ప్రజలకు ఇవ్వబడింది.తినడానికి ఆహారం, చదువుకోవడానికి విద్య ప్రజలకు లభించింది. అందుకే మానవాభివృద్ధిలో మొదటి స్థానం కేరళ రాష్ట్రానిది.

ప్రాచీన కవిత్వం సంకెళ్లు తెంపిన
గంధ్రగొడ్డలై గర్జించాడు
నవకవితకు తొలి వేకువై కలం
విదిల్చిన గళం తానే అయ్యాడు
ఆకాశాన విహరిస్తున్న కవితా కన్యను
దివి నుండి భువికి దింపి
దీనుల హీనుల ఆకలికేకలు
విని తరించమన్నాడు!
యమాతారాజభానస బానిసత్వం
రద్దుచేసి ఛాందస ఛందస్సుకు


యుగకవి!



చెలియలి కట్టేసి..
పతితుల భ్రష్టుల
బాధాసర్పద్రష్టుల
ఆకలి ఆవేదనల కవితా మంత్రం
జగమంతా వినేలా కోడై కూసాడు
సంకుచిత భావాల మళ్లు తెగ్గొట్టి
అనంత భావజలధిని
సమస్త శ్రామిక కవితా సేద్యానికి
జలజలా ప్రవహింపజేశాడు!
మానవత్వమే కవిత్వమన్న తత్వాన్ని
సలసలా మరిగే తన భావాల
కొలిమిలోంచి
పాఠకుల మెదళ్లలో భగభగా వొంపుతూ
ధ్వంస జీవితాల ఆకలి పేగులతో
నవకవన రుద్రవీణ
మోగించి పండిత
పామరుల్ని ప్రభావితుల్ని చేసాడు!
కుక్కపిల్ల అగ్గిపుల్ల సబ్బుబిళ్ల..
కాదేదీ కవిత కనర్హమంటూ ప్రతీ
పాఠకుణ్ణి తన్ను మించిన కవిగా
మల్చేంత ప్రేరణ అవుతూ మరో
ప్రపంచం పిలిచిందంటూ
నవయుగాన్నే పలవరిస్తూ
మహాప్రస్థానం వైపు సాగిపోయాడు..!!
(నేడు శ్రీశ్రీ వర్ధంతి)

- భీమవరపు పురుషోత్తమ్
సెల్: 9949800253


అధికారం కారాదు ఏకపక్షం!



మేకిరి దామోదర్
9573666650

మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాల ప్రజలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన స్థాయిలో అభివృద్ధి సాధించబడాలి, అలా కాకపోతే అది ప్రజాస్వామ్యం అనబడదు. ప్రజా సంక్షేమమే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మని భావిస్తారు. పాలకుల పాలనా విధానాలు, ప్రణాళికలు క్షేత్రస్థాయిలో వాటి అమలుపై ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే అభివృద్ధి, స్వేచ్ఛ, సమానతలు కాపాడబడతాయి. రాజకీయ నాయకు (పార్టీ)ల తప్పుడు విధానాల ఫలితంగా అన్నెం,పున్నెం ఎరగని లక్షల, కోట్ల మంది ఆ ఫలితాన్ని అనుభవించాల్సి వస్తుంది. మొన్నటి ఎన్నికల ఫలితాల్లో అవి స్పష్టంగా కనిపించాయి. ఈ ఫలితాల నుంచి పాఠాలు, గుణ పాఠాలు పాలక, ప్రతిపక్షాలకు నేర్చుకోవాల్సిందే. అభివృద్ధి అంటే? ప్రజల ఖాతాల్లో డబ్బులు వేయడం కాదు. పాలన అంటే అప్పులు చేసి ప్రజలకు అంటగట్టడం, పంచిపెట్టడం పేరుతో పాలకులు వెనకేసుకోవడం అంతకన్నా కాదు!?. పవర్ అంటే అహంకారం కానే కాదు, బాధ్యతతో కూడిన సేవ అనేది విస్మరించరాదు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిపూజ, నిరంకుశత్వ అవకాశవాద ఓటు బ్యాంకు రాజకీయాలకు కాలం చెల్లిందనే రీతిలో జనం ఓటు కత్రుతో కాల్చివాత పెట్టారు! ప్రజల ముందు ఈ విద్వేష రాజకీయ వేషాలు నడవవన్న సంగతి తెలుసుకోవాలి. అనుకున్న మెజార్టీ రాకపోవడానికి కారణాలు విశ్లేషించుకోవాలి. అలాగే అధికారపక్షాన్ని ఇకనుంచి సరైన దారిలో నడిపించడం ప్రతిపక్షాల బాధ్యతేనని గుర్తుంచుకోవాలి.

నూతన పార్లమెంట్‌లో కొలువుదీరిన ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అభివృద్ధి ఎజెండాకు ప్రాధాన్యమిస్తేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. భారత ప్రజాస్వామ్యం ఇంకెంత మాత్రం ఏకపక్షం కాకూడదని బలంగా కోరుకున్న ఓటర్ల విజ్ఞతకు తాజా ఫలితాలు అద్దం పడుతున్నాయి. నేడు ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తూ ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలి. ప్రజల ఆకాంక్షలకి పట్టం కడుతూ, నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి. అంతేకాదు సమాఖ్య స్ఫూర్తికి పెద్దపీట వేస్తూ రాష్ట్రాలను కలుపు కొని వెళ్తేనే మనుగడ సాగిస్తామనేది కాదనలేని వాస్తవం. సంకీర్ణ రాజనీతి ప్రదర్శిస్తేనే దేశానికి క్షేమదాయకం అవుతుంది. మన భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఉందంటున్నారు మన ప్రధాని. అభివృద్ధి రేటు ఏడు శాతం అని చెబుతున్నారు. వృద్ధి అంత వేగంగా ఉంటే నిరుద్యోగం ఎందుకు ఉందన్నది ఓ చిక్కుముడి. ఇప్పటికైనా దానిపై ప్రభుత్వాలు నేడు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. రాజకీయంగా నిలదొక్కుకోవడానికో, భవిష్యత్తులో మళ్లీ అధికారం చేపట్టడానికో ఓటు బ్యాంకు రాజకీయాలకో నగదు బదిలీ పథకాలు అమలు చేస్తున్నారు. దీని మూలంగా అతి ప్రధానమైన ప్రజల ఆరోగ్యం, విద్య, వైద్యం మీద పెట్టాల్సినంత శ్రద్ధ, తగినన్ని నిధులు ఖర్చు చేయడం లేదు. పేదరికంలో ఉన్నవారికి ఈ పథకాలు ఉపశమనం మాత్రమే. కానీ దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరలన్నా, అభివృద్ధి కావాలన్నా వారి కొనుగోలు శక్తి పెంచడం ద్వారానే సాధ్యమవుతుంది. ఉపాధి కల్పించడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపరచాలి. ఇప్పటి వరకు ఆ దృష్టి మన పాలకుల్లో లేకపోవడం పెరుగుతున్న పేదరికానికి సంకేతం. ప్రజల అవసరాలు, వారి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని స్వల్పకాలిక, దీర్ఘకాలిక విధానాలతో ప్రాధాన్యాన్ని గుర్తించి వ్యవహరించాల్సి ఉంది. కానీ ఈరోజు గడిచిపోతే చాలు అనుకునే విధంగా వ్యవహరిస్తే? మరి విద్య, వైద్యం, ఆరోగ్యం ఎప్పటికీ సామాన్యులకు అందని ద్రాక్షగానే మిగలనుంది.



75 ఏండ్ల స్వాతంత్ర్య 'అమృతోత్సవాలు' జరుపుకున్నాం. సాంకేతిక వినియోగం కూడా బాగా పెరిగింది. కానీ దేశ సంపద మాత్రం కొద్ది మంది వద్ద కేంద్రీకృతం అవ్వడంతో అభివృద్ధిలో అసమానతలు, నిరుద్యోగం, పేదరికం మాత్రం ఇప్పటికీ అలానే కొనసాగుతున్నాయి. దీనికి తోడు రాజకీయ పార్టీ(నాయకు)ల్లో, అధికారుల్లో అంకితభావం, నిజాయితీ తగ్గి స్వార్థం పెరిగిపోయి ప్రజా ప్రయోజనాలు విస్మరిస్తున్నారు. ప్రపంచంలోనే యువ జనాభా ఎక్కువ గల మనదేశంలో ముఖ్యంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే అభివృద్ధే మనకు అవసరం. దానిపై దృష్టి పెడితేనే అభివృద్ధి జరుగుతుంది. ఇప్పుడున్న అసమానతలను తగ్గించాలి, అప్పుడే సహకార ధోరణి పెరుగుతుంది. క్షేత్రస్థాయిలో ఆదాయ వనరులు ఎలా పెంచాలి? లబ్ధిదారులకు ఎలా అందించాలనేది నేటి పాలకులు గమనించి పాటించాల్సి ఉంది.

75 ఏండ్ల స్వాతంత్ర్య 'అమృతోత్సవాలు' జరుపుకున్నాం. సాంకేతిక వినియోగం కూడా బాగా పెరిగింది. కానీ దేశ సంపద మాత్రం కొద్ది మంది వద్ద కేంద్రీకృతం అవ్వడంతో అభివృద్ధిలో అసమానతలు, నిరుద్యోగం, పేదరికం మాత్రం ఇప్పటికీ అలానే కొనసాగుతున్నాయి. దీనికి తోడు రాజకీయ పార్టీ(నాయకు)ల్లో, అధికారుల్లో అంకితభావం, నిజాయితీ తగ్గి స్వార్థం పెరిగిపోయి ప్రజా ప్రయోజనాలు విస్మరిస్తున్నారు. ప్రపంచంలోనే యువ జనాభా ఎక్కువ గల మనదేశంలో ముఖ్యంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే అభివృద్ధే మనకు అవసరం. దానిపై దృష్టి పెడితేనే అభివృద్ధి జరుగుతుంది. ఇప్పుడున్న అసమానతలను తగ్గించాలి, అప్పుడే సహకార ధోరణి పెరుగుతుంది. క్షేత్రస్థాయిలో ఆదాయ వనరులు ఎలా పెంచాలి? లబ్ధిదారులకు ఎలా అందించాలనేది నేటి పాలకులు గమనించి పాటించాల్సి ఉంది. ఈ సమస్య మూలాలు గుర్తించి పరిష్కరించాలి. అమెరికా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశమని చెప్పుకునే ముందు ఆ పాలకుల, సమాజం వినూత్న విధానాలను, ఫలితాలను అధ్యయనం చేయాలి. ఆ తర్వాత మన విద్య ,వైద్యంలో పరిశోధనలు, ఉన్నత చదువులపై ప్రత్యేక దృష్టితో ఉద్యోగ అవకాశాలు పెంపొందించాలి.

మన దేశ రాజ్యాంగంలో పొందుపరచుకున్న విధంగా మనది రాష్ట్రాల సమాహారం. ఆ సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలి. మనదేశంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య భిన్న అభిప్రాయాలు ద్వంద్వ విధానాలు కనిపిస్తున్నాయి. పన్నుల వాటా-బదిలీ అయినా, పెట్టుబడులైనా నిష్పాక్షికంగా వ్యవహరిస్తే దేశానికి మంచిది.రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడితే దేశానికి కూడా మంచిదే కదా!.కేంద్రం గుత్తాధిపత్యం, ఏక చత్రాధిపత్యంతో వ్యవహరించరాదు. ఇప్పటివరకు మందబలంతో చేసిన చట్టాలు ప్రజలకు మేలుకంటే నష్టాన్నే ఎక్కువ చేశాయి. సభలో చర్చించకుండా ప్రతిపక్షాల సలహాలు, సూచనలు తీసుకోకుండా చేసిన నిర్ణయాల పట్ల ప్రజలు ఒకింత అసహనంతోనే ఉన్నారన్న విషయం పాలకులు గమనంలో పెట్టుకోవాలి. అలాగే స్వయం ప్రతిపత్తి గల వ్యవస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తుందనే అభిప్రాయం కూడా ప్రజల్లో బలంగా వచ్చింది. ఎందుకంటే దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన తీరే దానికి నిదర్శనం. అధికారంలోకి రావడానికి మత,విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా వారి పట్ల ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోలేదు. ఎందుకు రాజకీయ నాయకులకు లోబబడిందనే విమర్శలు వచ్చాయి? ఇది పాలకపక్షం పట్ల సహజంగానే వ్యతిరేకతను పెంచింది. అందుకే ఎన్నికల్లో చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారు జనం. అధికార యంత్రాంగాన్ని తమ చెప్పు చేతుల్లో ఉంచుకోకూడదు. వారిని స్వేచ్ఛగా పనిచేయించాలి.

కేంద్రం ఇవ్వాల్సిన నిధుల్లో రాష్ట్రానికో తీరు, ప్రాంతానికో తీరు తమ డబులింజన్ సర్కార్లు ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ ప్రాధాన్యత, ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తున్నది. పెట్టుబడులు, మౌలిక వసతులు అక్కడికే వెళుతున్నాయి. ప్రయివేటు పెట్టుబడులు కూడా అక్కడే పెట్టించి కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరుస్తున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది. అన్ని రాష్ట్రాలను సమాన అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగాలి. సంకీర్ణ ప్రభుత్వం ఆ బాధ్యతను తీసుకోవాలి. ఎన్డీయేపై ఒత్తిడిని పెంచి ఇప్పటివరకు అందని రాష్ట్రాలకు నిధులు వచ్చేలా చూడాలి. రాజకీయ పార్టీలైనా అధికార, ప్రతిపక్షాలైనా అంతిమ లక్ష్యం ప్రజా ప్రయోజనాలే అనే అంశాన్ని విస్మరించకూడదు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన, విద్య, వైద్య రంగాల పరిపుష్టికి ప్రాధాన్యతనిస్తూ పాలన చేయాలి. విద్వేషం, కుల, మత, ప్రాంత, లింగ వివక్ష, విభేదాలు లేని విధంగా సమ్మిళిత అభివృద్ధికి పాటుపడుతూ పౌర స్వేచ్ఛను పరిరక్షించాలి. ఈ తీర్పు నుండి "పాలక, ప్రతిపక్షాలను అధికారానికి బెత్తెడు దూరంలో ఉంచిన ప్రజల చైతన్యం ఓ గుణపాఠం" నేర్పుతుంది. పాలకులంటే ప్రభువులు కాదనే ఆలోచనతో ప్రజల ఆకాంక్ష మేరకు పాలన సాగించాలి.లేదంటే అధికారానికే కాదు, ప్రజలకే దూరమవుతారు. ■

బీఆర్ఎస్ పనైపోయింది..

- కాంగ్రెస్‌కు బీజేపీయే ప్రత్యామ్నాయం : ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్
- ఆయనతో బండి సంజయ్ భేటీ
- రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో



తెలంగాణలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పనైపోయిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయమనే విషయం కూడా పార్లమెంట్ ఫలితాలతో రుజువైందని చెప్పారు. శుక్రవారం ఢిల్లీ సౌత్ ఎవెన్యూలోని తరుణ్ చుగ్ నివాసంలో ఆయనను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై నేతలు చర్చించినట్లు చుగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం ఐదు నెలల్లోనే ప్రజా విశ్వాసం కోల్పోయిందన్నారు. ఆ పార్టీపై ప్రజలకు ఉన్న నిరాశను ఎన్నికల ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. సాధ్యం కాని హామీలిచ్చిన కాంగ్రెస్, వాటిని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల ఫలితాలు ఆ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న ఆగ్రహానికి అద్దం పడుతున్నాయన్నారు. మరోవైపు బండి సంజయ్‌కు పలువురు నేతలు, తెలుగు రాష్ట్రాలకు చెందిన 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాధారెడ్డిపై బదిలీ వేటు

- ఎస్సీఈఆర్టీ డైరెక్టర్‌గా రమేష్
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) డైరెక్టర్ ఎం రాధారెడ్డిపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. సమగ్ర శిక్ష అసిస్టెంట్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఏఎస్పీడీ)గా ఆమెను బదిలీ చేసింది. ప్రభుత్వ ముద్రణాలయ సంస్థ డైరెక్టర్ శ్రీనివాసాచారిని తొలగించింది. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు తెలుగు పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లను ముందుమాటను మార్చకుండా ముద్రించి పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అందులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, అధికారుల పేర్లున్నాయి. దీనిపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. రాధారెడ్డితోపాటు ప్రభుత్వ ముద్రణాలయ సంస్థ డైరెక్టర్ ఎస్ శ్రీనివాసాచారికి షోకాజ్ నోటీసులను జారీ చేసింది. ఎస్సీఈఆర్టీ అధికారుల నిర్వాకం వల్ల సుమారు 24 లక్షల పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాల విద్యాశాఖలో పలువురు అధికారులను బదిలీ చేస్తూ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీఈఆర్టీ డైరెక్టర్‌గా పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు రమేష్‌కు బాధ్యతలను అప్పగించారు. తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ (టీఆర్ఈఐఎస్) కార్యదర్శి సిహెచ్ రమణకుమార్‌కు ప్రభుత్వ ముద్రణాలయ సంస్థ సంచాలకులుగా అదనపు బాధ్యతలను అప్పగిస్తున్నట్టు తెలిపారు. మోడల్ స్కూల్ అదనపు సంచాలకులుగా ఎస్ శ్రీనివాసాచారిని నియమించారు.

ఇంజినీర్లందరినీ విచారించాం

- సాక్ష్యాలు కీలకం
- అవి లేకుండా ఏమీ చేయలేం
- ఇది సుదీర్ఘ ప్రక్రియ
- అయినా వేగంగా చేస్తున్నాం : కాళేశ్వరం జ్యుడిషీయల్ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి విచారణ ప్రక్రియను వేగంగా చేస్తున్నామని జ్యుడిషీయల్ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు సాగునీటి శాఖలోని ఇంజినీర్లందరినీ విచారించామని చెప్పారు. సాక్ష్యాలు లేకుండా ఏమీ చేయలేమనీ అన్నారు. ఇది సుదీర్ఘంగా చేయాల్సిన ప్రక్రియ అని, అయినా వేగంగా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో కొద్దిసేపు మీడియాతో చిట్‌చాట్ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వైఫల్యంలో ఎవరి పాత్ర ఉందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అవసరమైన సమాచారాన్ని సేకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వ్యక్తులు ఇచ్చిన సమాచారం ఆధారంగా కూడా కమిషన్ విచారణ చేస్తుందని గుర్తు చేశారు. రికార్డులు చాలా కీలమన్నారు. ఈనెల 27 నాటికి అఫిడవిట్లు వస్తాయని అన్నారు. నిపుణుల కమిటీ నుంచి ఇద్దరు ఇంజినీర్లను తొలగించడంపై మీడియా జస్టిస్ ఘోష్‌ను ప్రశ్నించగా 'కమిటీలో ఎవరు ఉండాలి..ఎవరు ఉండకూడదు అనేది ప్రభుత్వం నిర్ణయించుకుంటుందనీ, ఉన్న వారిని వినియోగించుకోవడమే నా పని అని" అభిప్రాయపడ్డారు. జులై ఏడువరకు ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చే అవకాశముందనీ, అప్పుడు వారితోనూ విచారణ చేస్తామన్నారు. విజిలెన్స్ నివేదిక కోసం ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేశామని వివరించారు. సాంకేతికపరమైన అంశాలు పూర్తయ్యాకే ఆర్థిక విషయాలను పరిశీలించనున్నట్టు తెలిపారు.

ఇంత పెద్ద ప్రాజెక్టు అవసరమా ?

మేడిగడ్డలో మూడు, నాలుగు నెలల వరద కోసం ఇంత పెద్ద ప్రాజెక్టు అవసరమా ? అనే కోణంలోనూ కమిషన్ విచారణ చేస్తున్నట్టు తెలిసింది. ప్రాణహిత దగ్గర గ్రావీటి ద్వారా వచ్చే నీటిని వదిలేసి, ఎత్తిపోయడం ఎందుకనే ఆలోచనను కమిషన్ చేస్తున్నట్టు సమాచారం. ఈ ప్రాజెక్టులో పంపులకు సైతం మూడు నెలలు మాత్రమే పని ఉంటుందనీ, మిగతా తొమ్మిది నెలలు పంపులు ఖాళీగా ఉంచుతారా అనే ప్రశ్నలు సైతం కమిషన్‌ను తొలుస్తున్నట్టు తెలిసింది. ఈనేపథ్యంలో కాస్త లోతుగానే విచారణ చేయాలనే భావనలో కమిషన్ ఉన్నట్టు సమాచారం.

రేపటినుంచి గ్రూప్-2 దరఖాస్తుల సవరణ

- ఆన్‌లైన్‌లో 20 వరకు అవకాశం : టీజీపీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-2 పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు వారి దరఖాస్తులను సవరణ (ఎడిట్ ఆప్షన్) చేసుకునేందుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) అవకాశం కల్పించింది. ఆదివారం ఉదయం పది గంటల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సవరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటిని సవరణ చేసుకునేందుకు ఈనెల 20న సాయంత్రం ఐదు గంటల వరకు అవకాశముందని పేర్కొన్నారు. పేరు, జెండర్, పుట్టినతేదీ, కులం, నాన్ క్రీమిలేయర్, వికలాంగుల కేటగిరీ, వైకల్య శాతం, స్థానికత, స్పోర్ట్స్ వంటి వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. వాటిలో ఏమైనా తప్పులుంటే సవరించాలని కోరారు. ఆ సమాచారాన్ని ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఆగస్టు ఏడు, ఎనిమిది తేదీల్లో గ్రూప్-2 రాతపరీక్షలు జరుగుతాయి.

త్వరలో 13వేల టీచర్ పోస్టుల భర్తీ

- ప్రభుత్వ బడులకు రూ.600 కోట్లు
- నాలుగు నెలల్లో 'ఉదయ సముద్రం' ప్రారంభం
- బ్రాహ్మణ వెల్లంలలో ఇందిరమ్మ ఇండ్లతో నూతన కాలనీ
- నార్కట్‌పల్లి బస్ డిపో పునరుద్ధరణ : రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించాలి. ప్రభుత్వ బడులకు రూ. 600 కోట్లు కేటాయించాం.. త్వరలోనే 13వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తాం.. అలాగే, బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టును నాలుగు నెలల్లో ప్రారంభిస్తాం.. అని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంత్రి యూనిఫామ్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చదువుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలందరినీ బడికి పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడం ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రూ. 600 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టినట్టు తెలిపారు. అందులో భాగంగా జిల్లాకు రూ.50 కోట్లు మంజూరు చేసినట్టు వెల్లడించారు. పాఠశాలల్లో పనులతో పాటు, విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టే బాధ్యత కూడా మహిళా సంఘాలకు అప్పగిస్తామన్నారు. త్వరలోనే 13 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. టాయిలెట్స్‌ను తనిఖీ చేశారు. ఇందిరమ్మ



ఇండ్ల నిర్మాణంలో భాగంగా బ్రాహ్మణ వెల్లెంలకు త్వరలోనే ఇండ్లు కట్టించి పేదల కోసం నూతన కాలనీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటికే శంకుస్థాపన చేసిన రోడ్డు పనులు రూ.70 కోట్లతో ప్రారంభం కానున్నాయని తెలిపారు. నాలుగు నెలల్లో బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టును ప్రారంభిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా డిజైన్ చేసినట్టు చెప్పారు. నార్కట్‌పల్లి బస్ డిపోను పునరుద్ధరించేందుకు అన్ని చర్యలూ చేపట్టామని, త్వరలోనే కొత్తగా 20 బస్సులను డిపోకి అందిస్తామని తెలిపారు.

చదువుకుంటేనే కుటుంబాలు బాగు పడతాయని, మంత్రి కోమటిరెడ్డి ఆశయాల కనుగుణంగా పాఠశాలలను తీర్చిదిద్దుతామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బ్రాహ్మణ వెల్లెంల పాఠశాలను జిల్లాలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, ఎస్పీ చందనా దీప్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోకిరీలకు షీ టీమ్స్ దడ

- వేధిస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- మహిళల పట్ల పురుషులు బాధ్యత, మర్యాదగా నడుచుకోవాలి : రాచకొండ సీపీ డా.తరుణ్ జోషి
- 15 రోజుల్లో 147 మంది ఆకతాయిల ఆటకట్టు
- కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్



నవతెలంగాణ-హయత్‌నగర్

బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్, పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తే లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ డా.తరుణ్ జోషి అన్నారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నాయని తెలిపారు. బాలికలను, మహిళలను వెంబడించే.. వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తున్నట్టు చెప్పారు. కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురిచేసిన 147 (మేజర్స్-87, మైనర్స్-60) మందిని షీ టీమ్స్ పట్టుకున్నాయి. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు వారి కుటుంబసభ్యుల సమక్షంలో శుక్రవారం ఎల్‌బీనగర్‌లో ఉన్న రాచకొండ కమిషనరేట్ క్యాంప్ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 183 ఫిర్యాదులు అందాయని రాచకొండ విమెన్ సేఫ్టీవింగ్ డీసీపీ టి.ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఆడవారికి ఎదురయ్యే వేధింపుల నుంచి రక్షించేందుకు రాచకొండ షీ టీమ్స్ పోలీసులు 24 గంటలూ అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. పురుషులు మహిళల పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని సూచించారు. స్త్రీలను గౌరవించడం వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే షీ టీమ్స్ రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ఆయా ప్రాంత షీ టీమ్ అధికారుల నెంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా-8712662599, ఇబ్రాహీంపట్నం ఏరియా -8712662600, కుషాయిగూడ ఏరియా -8712662601, ఎల్‌బీనగర్ ఏరియా -8712662602, మల్కాజిగిరి ఏరియా-8712662603, వనస్థలిపురం ఏరియా -8712662604కు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశం, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు

నవతెలంగాణ-హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువు దీరిన వేళ రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు నియమితులయ్యారు.

ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో అచ్చెన్నాయుడు ఉన్నారు. నూతన ప్రభుత్వంలో



ఆయనకు మంత్రిగా చోటు దక్కడంతో అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు.

దీనితో గాజువాక నియోజక వర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన పల్లా శ్రీనివాస రావును ఏపీ శాఖ అధ్యక్షుడిగా నియమిస్తూ టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు.

20 ఏండ్ల భాషాపండితుల కలసాకారం

- ఎస్జీటీల కేసు డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు
- స్కూల్ అసిస్టెంట్ భాష పదోన్నతులు పండితులకే
- భాషేతర పోస్టుల్లో ఎస్జీటీలకు ప్రమోషన్లు
- ఆర్‌యూపీపీటీఎస్ హర్షం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని గ్రేడ్-2 భాషా పండితులు 20 ఏండ్లుగా ఎదురుచూస్తున్న కల సాకారమైంది. సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ)ల కేసుకు సంబంధించిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టేసింది. రాష్ట్రంలో భాషా పండితుల పోస్టుల అప్‌గ్రెడేషన్ కోసం గత ప్రభుత్వం ఇచ్చిన సర్వీసు రూల్స్ జీవోలపై హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ పండితులకు అనుకూలంగా హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే. దాన్ని సవాల్ చేస్తూ ఎస్జీటీలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వెకేషన్ బెంచ్‌లో కేసు దాఖలు చేశారు.

శుక్రవారం సుప్రీంకోర్టు ఆ కేసును కొట్టేసింది. భాషాపండితులకు అనుకూలంగా హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. భాషాపండితుల తరపున సీనియర్ కౌన్సిల్ సురేందర్‌రావు, మాదిరాజు శ్రీనివాసరావు వాదించారు. దశాబ్దాలుగా భాషాపండితులకు రావాల్సిన న్యాయమైన పదోన్నతులకు సంబంధించి ఆర్‌యూపీపీటీఎస్ అధ్యక్షులు సి జగదీశ్ గత ప్రభుత్వంతో సంప్రదించి 2,3, 9,10 జీవోలను సాధించారు.

ఎస్జీటీలు హైకోర్టును ఆశ్రయిస్తే ఉమ్మడిగా ఆ పోస్టులను పంచుకోవాలంటూ సింగిల్ బెంచ్ తీర్పునిచ్చింది. తెలుగు, హిందీ, ఉర్దూ పోస్టుల్లో ఎక్కువ భాగం ఎస్జీటీలకే పదోన్నతులు దక్కుతాయి. దీన్ని గ్రహించిన ఆర్‌యూపీపీటీఎస్ సీనియర్ కౌన్సిల్ సురేందర్‌రావును సంప్రదించి న్యాయ సలహా తీసుకుని హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ రద్దు చేస్తూ తీర్పును వెలువరించింది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన 2,3,9,10 జీవోలు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది.

అప్‌గ్రెడేషన్‌తోపాటు పదోన్నతుల పోస్టుల్లో కేవలం భాషాపండితులనే పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. భాషేతర పోస్టులను ఎస్జీటీలతో నింపాలని కోరింది. పండితుల పోస్టుల్లో ఎస్జీటీలకు అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదంటూ చారిత్రాత్మక తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ వెలువరించింది.

ఈ తీర్పును సుప్రీం కోర్టు సమర్థించింది. దీంతో మల్టీజోన్-1, మల్టీజోన్-2లో భాషాపండితులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులను కల్పించడానికి ఎలాంటి అడ్డంకులు లేవు. పదోన్నతుల ప్రక్రియ సాఫీగా సాగేందుకు మార్గం సుగమమైంది. సుప్రీంకోర్టులో వాదనల సమయంలో ప్రభుత్వం తరఫున అడ్వకేట్‌తోపాటు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన హాజరయ్యారు.

సుప్రీం కోర్టుకు, ప్రభుత్వానికి ధన్యవాదాలు : ఆర్‌యూపీపీటీఎస్

సుప్రీంకోర్టులో వాదనల సమయంలో ఆర్‌యూపీపీటీఎస్ నుంచి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి జగదీశ్, ఎస్ నర్సిములు, రాష్ట్ర సహాధ్యక్షులు రమణాచార్యులు, నాయకులు లింగం, విజయ్, శ్రీనివాసులు, రవికుమార్ తదితరులు హాజరయ్యారు. రెండు దశాబ్దాల కల సాకారమైనందుకు రాష్ట్రంలోని వేలాది మంది పండితులు, పీఈటీలకు పదోన్నతులు లభిస్తాయని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు పట్ల వారు హర్షం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

పండితులకు ఊరట : ఆర్‌యూపీపీటీ

భాషాపండితులకు సుప్రీంకోర్టులో ఊరట లభించిందని ఆర్‌యూపీపీటీ అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి తిరుమల కాంతికృష్ణ తెలిపారు. భాషాపండితులతోపాటు కలిపి ఉమ్మడిగా పదోన్నతులను ఇవ్వాలంటూ ఎస్జీటీలు వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టేసిందని పేర్కొన్నారు. దీంతో ఉపాధ్యాయ పదోన్నతులకు ఆటంకం లేకుండా షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఈ విజయం భాషాపండితులు, ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నకిలీ పత్రాల విషయంలో కార్పొరేటర్ అరెస్ట్

- రిమాండ్‌కు తరలింపు



నవతెలంగాణ - మీర్‌పేట్

నకిలీ పత్రాలు సృష్టించి భూమి రిజిస్ట్రేషన్ చేయిస్తానని చెప్పి డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ మొక్క నరేందర్ కుమార్ అలియాస్ నందును పోలీసులు అరెస్టు చేశారు. మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం..తాను రియల్ ఎస్టేట్ చేస్తానని.. అందులో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని కార్పొరేటర్ మొక్క నరేందర్(నందు) స్నేహితుడు చిత్రోజు కష్ణకు చెప్పాడు. ఈ మేరకు కృష్ణ నుంచి నరేందర్ రూ.5 కోట్లు తీసుకున్నాడు. కొంగరకలాన్‌లోని సర్వే నెంబర్ 76అ, 74ఆ, 75అ తదితర నెంబర్లలో దాదాపు 6 ఎకరాల 17గుంటల భూమిపై తప్పుడు అగ్రిమెంట్ పత్రాలు సృష్టించాడు. దాన్ని కృష్ణ, బొడ్డుపల్లి సతీష్ కుమార్, మొక్క నరేందర్ కుమార్ పేర్లపై అగ్రిమెంట్ చేసినట్టు చూపెట్టాడు. తర్వాత భూమి రిజిస్ట్రేషన్ చేయించాలని కృష్ణ పలుమార్లు కార్పొరేటర్‌ను అడిగాడు. అయితే కార్పొరేటర్ వాయిదాలు వేస్తూ రావడంతో అనుమానం వచ్చిన కృష్ణ భూమి యజమానులైన తుమ్మల ధీరజ్ రెడ్డి, తోట మాధవరెడ్డి, గుండు శ్రీకాంత్‌ను కలిశాడు. తమ భూమిని ఎవరికీ అమ్మలేదని వారు తెలిపారు. దాంతో మోసపోయినట్టు గ్రహించిన కృష్ణ మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టి కార్పొరేటర్ నరేందర్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.

యూపీలో కార్పొరేట్, కమ్యూనల్ శక్తులకు గుణపాఠం

- వ్యకాస జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కార్పొరేట్, కమ్యూనల్ శక్తులకు ఉత్తరప్రదేశ్ ప్రజలు, సామాజిక శక్తులు తగిన గుణపాఠం చెప్పారని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. ఏఐఏడబ్ల్యూయూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. 80 పార్లమెంటు స్థానాలున్న యూపీలో 43 స్థానాల్లో ఇండియా బ్లాక్‌ను గెలిపించి, బీజేపీ ఎన్డీయే కూటమిని 37 స్థానాలకు పరిమితం చేయటం దేశవ్యాప్తంగా అభ్యుదయ, ప్రజాస్వామిక శక్తులకు గొప్ప స్ఫూర్తినిచ్చిందన్నారు. కార్పొరేట్ కమ్యూనల్ శక్తులకు యూపీలో సీట్లు తగ్గటంలో గ్రామీణ పేదలు, కార్మిక కర్షకులతో పాటు సామాజిక తరగతులు ముఖ్య భూమిక పోషించాయన్నారు. రాముడి పేరుతో ముస్లిం వ్యతిరేకత, కుల ఇంజనీరింగ్‌తో ప్రజలను చీల్చడానికి మోడీ, యోగి ఎన్ని కుట్రలు కుతంత్రాలకు పాల్పడినా, ప్రజలు వారికి కర్రు కాల్చి వాత పెట్టారని విమర్శించారు. ఎన్నికలకు ముందుగా హిందూ మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టే చర్యల్లో భాగంగా మోడీ రామాలయాన్ని ప్రారంభించారన్నారు. ఆ రామాలయ నిర్మాణం జరిగిన చోట ఫజియాబాద్ జనరల్ ఎంపీ స్థానంలో ఒక దళితుడు గెలవడం అసాధారణ విషయమన్నారు. ఆయన గెలుపు ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా, మత ఉన్మాదాన్ని ప్రజలు తిప్పికొట్టేలా ఉందని అభివర్ణించారు. ఉన్మాదం కాదు ఉపాధి కావాలని, కార్పొరేట్ల కొమ్ము కాయటం కాదు, కష్టజీవుల, వ్యవసాయ కార్మికుల వెతలు మార్చండనే వాదన ముందుకు రావడం హర్షించదగ్గ పరిణామని అన్నారు. అలాగే బీజేపీకి పరోక్షంగా సహకరించాలనుకున్న బీఎస్పీని ఈసారి ప్రజలు తిరస్కరించారని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ఉపాధ్యక్షులు బ్రిజిలాల్ భారతి, యూపీ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర నాయకులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 1 విద్యార్థుల వినతులు పరిగణనలోకి తీసుకోండి

మాజీమంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్స్ విద్యార్థుల వినతులను పరిగణనలోకి తీసుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్ 1 మెయిన్స్‌కు ఒక పోస్టుకు 100 మందినీ, అదే విధంగా గ్రూప్ 2, 3 పోస్టులు పెంచాలని నిరుద్యోగులు కోరుతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ గ్రూప్ 1కు ఒక పోస్టుకు 100 మందిని అర్హులుగా పరిగణించాలని విజ్ఞప్తి చేసిందని గుర్తుచేశారు. 25 వేల టీచర్ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి కేవలం 11 వేల పోస్టులు మాత్రమే వేసి చేతులు దులుపుకుందని ఎద్దేవా చేశారు.

జూన్ 14 బ్లాక్‌డే

- ఉపాధ్యాయులు ఆందోళనకు సిద్ధం కావాలి : ప్రైమరీ టీచర్స్ జేఏసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విద్యాశాఖ అధికారుల తప్పుడు వైఖరికి నిరసనగా ఉపాధ్యాయులు ఆందోళనకు సిద్ధం కావాలని ప్రైమరీ టీచర్స్ జేఏసీ పిలుపునిచ్చింది. ఈ మేరకు జేఏసీ నాయకులు సయ్యద్ షౌకత్‌అలీ, ఎ అనిల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 65 వేల మంది ప్రాథమిక ఉపాధ్యాయులు కావాలో, వద్దో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ చరిత్రలో జూన్ 14 బ్లాక్‌డేగా నిలిచిపోతుందని తెలిపారు. పదివేల మంది భాషాపండితుల కోసం 65 వేల మంది ప్రాథమిక ఉపాధ్యాయుల ప్రయోజనాలను ఫణంగా పెట్టిన రోజని పేర్కొన్నారు. ప్రాథమిక ఉపాధ్యాయులు ఉమ్మడి సీనియార్టీ, హక్కుల పరిరక్షణ కోసం నాలుగేండ్లుగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. చివరికి సుప్రీంకోర్టులో ప్రయత్నిస్తే విద్యాశాఖ అధికారులు భాషాపండితులకు అనుకూలంగా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు. ఈనెల 18న భోజన విరామ సమయంలో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఉచిత శిక్షణ, హాస్టల్, భోజన వసతి, ఉద్యోగ కల్పన

- స్వామి రామానందతీర్థ రూరల్ ఇనిస్టిట్యూట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పంచాయతీ రాజ్ , గ్రామీణాభివద్ధి శాఖకు చెందిన స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, హాస్టల్, భోజన వసతితో పాటు ఉద్యోగాన్ని కల్పించనున్నారు. ఈ మేరకు ఆ సంస్థ డైరెక్టర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

డాటా ఎంట్రీ ఆపరేటర్, ఎకౌంట్స్ అసిస్టెంట్ కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్, ఆటోమొబైల్ - 2 వీలర్ సర్వీసింగ్ తదితర కోర్సుల్లో మూడున్నర నెలల నుంచి ఐదు నెలల వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. 18 ఏండ్ల నుంచి 30 ఏండ్ల మధ్య ఉన్న గ్రామీణులు వీటిని చేసేందుకు అర్హులు. మరిన్ని వివరాలకు 91339 08000, 91339 08111, 91339 08222 నెంబర్లలో సంప్రదించవచ్చు. ఆయా కోర్సులకు వేర్వేరు విద్యార్హతలు కలిగి ఉండాలి.

రన్నింగ్ బస్సు దిగుతూ చక్రాల కింద పడి..

● ఇంటర్ విద్యార్థిని మృతి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కదులుతున్న బస్సు నుంచి ఓ విద్యార్థిని కిందకు దిగుతూ జారి చక్రాల కింద పడిపోయింది. దాంతో అక్కడికక్కడే మృతిచెందింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. బోరబండ సంజయ్ నగర్‌కు చెందిన మెహరీన్(17) యూసుఫ్‌గూడలోని మాస్టర్స్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ఆమె అక్క కూడా అదే కాలేజీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. శుక్రవారం కాలేజీ అయిపోయిన అనంతరం యూసుఫ్‌గూడ చెక్ పోస్ట్ బస్టాప్‌లో కూకట్‌పల్లి డిపోకు చెందిన బస్సులో మెహరీన్ ఎక్కి ఫుట్ బోర్డుపై నిల్చుంది. అయితే బస్సులో ముందువైపు మహిళలతో నిండిపో వడంతో ఆమె అక్క ఎక్కలేదు. అది గమనించిన మెహరీన్ తాను కూడా దిగి ఇద్దరు కలిసి వేరే బస్సులో రావాలనే ప్రయత్నంలో కదులుతున్న బస్సును దిగేందుకు యత్నించింది. ఈ క్రమంలో ఆమె జారి కింద పడిపో యింది. డ్రైవర్ గమనించకపోవడంతో బస్సు ముందు చక్రాలు, వెనుక చక్రాలు కూడా ఆమెపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే విద్యార్థిని మృతిచెం దింది. మధురానగర్ పోలీసులు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

వంద పడకల ఆస్పత్రుల్లో బ్లడ్ బ్యాంకులు

-మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రతి జిల్లా కేంద్రంతో పాటు వంద పడకలున్న ప్రతి ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేయాల్సిన అవసరముందని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సీఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ సమీపంలో నిర్వహించిన ప్రపంచ రక్తదాతల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులను కోరారు. తాను కూడా ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. వీటి ఏర్పాటు కోసం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను వినియోగించుకోవాలని సూచించారు. అవి సరిపోకపోతే ప్రభుత్వం సహకరిస్తుందని భరోసా నిచ్చారు. ఐఆర్ సీఎస్ కొనే వాహనాల రిజిస్ట్రేషన్‌పై పన్ను మినహాయిం పునివ్వాలనీ, తలసేమియా రోగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఐఆర్ సీఎస్ చేసిన వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. వీటిని పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు మూఢ నమ్మకాలు తొలగించుకోవాలని కోరారు. రక్తదానంతో శరీరంలో రక్తం తగ్గదని స్పష్టం చేశారు. ప్రతి 120 రోజులకు ఒకసారి శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని చెప్పారు. రాజ్ భవన్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ రక్తదాతలు,, రక్తాన్ని స్వీకరించే వారంతా రక్తబంధువులేనని అభివర్ణించారు. వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ మాట్లాడుతూ అన్ని దానాల్లో ప్రాణాన్ని నిలిపే రక్తదానం విశిష్టమైందని తెలిపారు. ఐఆర్ సీఎస్ ప్రధాన కార్యదర్శి కె.మదన్ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐఆర్ సీఎస్ అందిస్తున్న సేవలను వివరించారు. అత్యధికసార్లు రక్తదానం చేసిన రక్తదాతలను, రక్తదాన ప్రచారకులను అభినందించి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ తెలంగాణ బ్రాంచ్ చైర్మెన్ అజయ్ మిశ్రా, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, గవర్నర్ సంయుక్త కార్యదర్శి జె. భవానీశంకర్ పాల్గొన్నారు.

నిమ్స్‌లో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని పలువురు డాక్టర్లు సూచించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిమ్స్ ఆస్పత్రి బ్లడ్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్ని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి బి. శాంతి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు డాక్టర్ మహేష్, డాక్టర్ సుధీర్, డాక్టర్ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్ తదితరులతో కలిపి 150 మంది రక్తదానం చేశారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 11 వేల మంది రక్తదానం చేసినట్టు శాంతి తెలిపారు. రక్తదాతలను ఆమె సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీజీలు టెక్నికల్ స్టాఫ్ మల్లికార్జున్, బిడుగు శేఖర్ నర్సింగ్ స్టాఫ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

మే నెల పారితోషికాలు చెల్లించాలి

● ఆశా యూనియన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మే నెల పారితోషికాలు తక్షణమే చెల్లించాలని ఆశా యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి, రాష్ట్ర నాయకులు ఎం.మీనా, టి.యాదమ్మ,రాణి, లత, రీటా, రఫత్ పర్వీన్ శుక్రవారం వైద్యారోగ్యశాఖ కమిషనర్ ఆర్.వీ.కర్ణన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మే 29న 23 డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించామనీ, వాటన్నింటిని పరిష్కరిం చాలని కోరారు. అయితే పారితోషికాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయలేదనీ, బడ్జెట్ లేదని ప్రభుత్వం చెబుతు న్నట్టు అధికా రులు యూనియన్ నాయకులకు తెలిపారు. జూన్ నెల ప్రారం భమై 14 రోజులు గడుస్తున్నా గత నెల చేసిన పనికి పారితోషికాలు రాక ఆశాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని కమిషనర్‌కు తెలిపారు. వారి ఇబ్బం దుల గురించి ప్రభుత్వంతో మాట్లాడి అకౌంట్లలో డబ్బులు వేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.

కేటీఆర్ ఎన్నిక చెల్లదని పిటిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సిరిసిల్ల సీటు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేటప్పుడు బీఆర్ఎస్ సీనియర్ నేత కేటీఆర్ సమర్పించిన ఎలక్షన్ అఫిడవిట్‌లో కొడుకు హిమాన్స్ ఆస్తిని ఎలా సమకూర్చుకున్నది వివరించలేదంటూ కాంగ్రెస్ నేత కే.కే మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ ఎలక్షన్ పిటిషన్లు వేశారు. వీటిని విచారించిన హైకోర్టు, కేటీఆర్‌తోపాటు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, రిటర్నింగ్ అధికారి అయిన ఆర్డీవోలకు నోటీసులిచ్చింది. విచారణను నాలుగు వారాలకు వాయి దా వేస్తూ శుక్రవారం జస్టిస్ ఎస్. రాజేశ్వరరావు ఆదేశాలిచ్చారు. తన భార్య, కూతురు మాత్రమే తనపై ఆధారపడ్డారనీ, కొడుకు హిమాన్స్ మేజ రని, తనపై ఆధారపడలేదని చెప్పారు. సిద్ధిపేట మర్కూక్ మండలం వెంకటాపూర్‌లో 4 ఎకరాలు, ఎరబల్లిలో 32 ఎకరాలను హిమాన్స్ కొన్నారనీ, దీనికి రూ.కోటి అయ్యిందనీ, ఈ డబ్బు హిమాన్స్‌కు తండ్రి నుంచే వచ్చింది కాబట్టి ఈ వివరాలు చెప్పని కేటీఆర్ ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పాలని కోరారు. వాదనల అనంతరం కేటీఆర్, ఈసీలకు, సిరిసిల్ల ఆర్డీవోలకు నోటీసులు ఇచ్చిన న్యాయమూర్తి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేశారు

నిర్దేశిత సమయంలో పారితోషికాలు

● ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, పారితోషికాల ప్రాతిపదికన పని చేసే వారికి చెల్లింపులు ఆలస్యం కాకుండా ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీరికి ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించాల్సి ఉండగా జాప్యం జరుగుతున్నట్టు గుర్తిం చింది. వీరి పనికి మార్చి 31 వరకే పరిమితి ఉండటంతో చెల్లింపుల వద్ద ఇబ్బంది తలెత్తుతున్నట్టు గుర్తించి జులై 31 వరకు వారి కోసం కొనసాగింపునిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వులు డైలీవేజ్, పార్ట్‌టైం, ఫుల్ టైం గెస్ట్, తది తర ప్రాతిపాదికల్లో ప్రభుత్వ శాఖల్లో పని చేసే వారందరికీ వర్తించనున్నాయి. ఈ మేరకు ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్ బిల్లులను అనుమతించాలని ప్రభుత్వం ఆదేశించింది.

నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

● ఎన్టీఏ చైర్మెన్ డైరెక్టర్లను తప్పించాలి
● దోషులు ఎంతటివారైనా వదలొద్దు : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, నాగరాజు
● ఎస్వీకే వద్ద భారీ ర్యాలీ, నిరసన



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలో నీట్ పరీక్ష గందరగోళం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం..గ్రేస్ మార్కులను తొలగిస్తామని చెప్పడం కాదు.. పేపర్ లీకేజీపై విచారణ జరిపి దోషులు ఎంతటి వారైనా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. శుక్రవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.. అనంతరం నిరసన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ.. నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేసి.. ఈ నెల 23న రీ-ఎగ్జామ్ నిర్వహించి, 30న ఫలితాలు ఇస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలపడం కాదని, అసలు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందిం చకుండా.. ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి, వారికి మళ్లీ రీ-ఎగ్జామ్ నిర్వహించడమంటే.. నీట్ అవకతవకలపై పక్కదారి పట్టించడమేనన్నారు. దీని వల్ల నీట్ ర్యాంకులు తారుమారై గందరగోళం ఏర్పడుతుం దన్నారు. నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమా నాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయ కుండా, ఎన్టీఏ ఏకపక్షంగా వ్యవహరిస్తోం దన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీలో అరెస్టు చేశారని గుర్తు చేశారు. హర్యానాలో ఒకే సీరియల్ నెంబర్ కలిగిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకొచ్చాయని చెప్పారు. వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడమంటే నీట్ అవకతవకలను విస్మరించడం అవుతుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఘటనలు జరుగు తున్నాయని, వాటిపై తక్షణమే విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలన్నారు. మొత్తం రీ- ఎగ్జామ్ నిర్వహించి, ఎన్టీఏను రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఎన్టీఏ చైర్మెన్, డైరెక్టర్లను తప్పించాలని, వారిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శు లు దామెర కిరణ్, మమత, వీరభద్రం, కె.అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రశాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, లెనిన్ గువేరా, మందా శ్రీకాంత్, యార ప్రశాంత్, తారాసింగ్, జె.రమేష్, విఘ్నేష్, వినోద్, ప్రశాంత్, అరవింద్, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కు పంచాయతీరాజ్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో మంత్రివర్గానికి శాఖలు కేటాయించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. గెజిట్ నోటిఫికేషన్ సైతం విడుదలైంది. టీడీపీతోపాటు జనసేన, బీజేపీకి చెందిన సభ్యులు ఇటీవల మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. అనంతరం సచివాలయంలో సీఎం చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులతో భేటీ అయ్యారు. పోలవరం సహా ఆయా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సోమవారం పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు సందర్శించే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు శ్వేత పత్రాలు విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత పాలనకుఇప్పటికీ భిన్నత్వాన్ని చూపించాలని మంత్రులకు చంద్రబాబు చెబుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు సచివాలయంలో ఉండాలనీ, కచ్చితంగా సమయ పాలన పాటించాలని నిర్ణయించారు. జిల్లాల్లో, నియోజకవర్గాల్లో కొత్త మంత్రుల పర్యటన పూర్తయ్యాక తొలి క్యాబినెట్ భేటీ నిర్వహించే అవకాశముందని తెలిసింది. పోలవరం పర్యటన పూర్తయ్యాక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రతిరోజూ సచివాలయానికి మంత్రులు రావాలని తనను కలిసిన మంత్రులకు చంద్రబాబు సూచించారు. శాఖలపై పట్టు పెంచుకోవాలనీ, పాలనాపరంగా పూర్తిస్థాయి అవగాహన ఏర్పరచుకోవాలని మంత్రులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

మంత్రులు... శాఖలు

1. **చంద్రబాబు** : సీఎం, సాధారణ పరిపాలన, శాంతిభద్రతలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, మంత్రులకు కేటాయించని ఇతర శాఖలు
2. **పవన్‌కల్యాణ్** : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక శాఖలు
3. **లోకేష్** : విద్యాశాఖ, ఐటీ, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ
4. **అచ్చెన్నాయుడు** : వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ
5. **కొల్లు రవీంద్ర** : గనులు, భూగర్భ, అబ్కారీ శాఖ
6. **నాదెండ్ల మనోహర్** : ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు
7. **పి నారాయణ:** పురపాలక, పట్టణాభివృద్ధి
8. **వంగలపూడి అనిత:** హోం, విపత్తుల నిర్వహణ
9. **ఆనం రాం నారాయణ రెడ్డి:** దేవదాయ శాఖ
10. **పయ్యావుల కేశవ్:** ఆర్థిక శాఖ, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాలు శాఖ
11. **కొలుసు పార్థసారథి:** గృహ, సమాచార, పౌర సంబంధాలు
12. **గొట్టిపాటి రవికుమార్:** విద్యుత్
13. **సత్యకుమార్ యాదవ్:** ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమం, వైద్య, విద్య
14. **ఎన్.రామానాయుడు** : జలవనరుల అభివృద్ధి
15. **ఎన్ఎండీ ఫరూక్** : న్యాయ, జస్టిస్, మైనార్టీ సంక్షేమం
16. **బాల వీరాంజనేయస్వామి** : సాంఘీక సంక్షేమం, సచివాలయం
17. **గొట్టిపాటి రవి** : విద్యుత్
18. **కందుల దుర్గేష్** : పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ

29\. **జి. సంధ్యారాణి** : మహిళా శిశుసంక్షేమం, గిరిజన సంక్షేమం

20. **బీసీ జనార్థన్‌రెడ్డి** : రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు
21. **టీజీ భరత్** : పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి
22. **ఎస్.సవిత** : బీసీ సంక్షేమం,హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్స్‌త
23. **వాసంశెట్టి సుభాష్** : కార్మిక, కర్మాగార, బాయిలర్లు, వైద్యబీమా సేవలు
24. **కొండపల్లి శ్రీనివాస్:** ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ, సాధికారత, సంబంధాలు
25. **ఎం. రాంప్రసాద్‌రెడ్డి** : రవాణా, యువజన,క్రీడలు

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

● టీజీఎస్‌ట్రాన్స్‌కో సీఎమ్‌డీకి టీజీయూఈఈయూ విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సంస్థల్లోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీయూఈఈయూ) టీజీఎస్ ట్రాన్స్‌కో సీఎమ్‌డీ రిజ్వీని కోరింది. ఈ మేరకు శుక్రవారంనాడిక్కడి విద్యుత్ సౌధ కార్యాలయంలో ఆయనకు యూనియన్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే రాష్ట్రంలోని ఉత్తర, దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థల సీఎమ్‌డీలకు యూనియన్ నేతలు వినతిపత్రాలు సమర్పించిన విషయం తెలిసిందే. తాజాగా ట్రాన్స్‌కో సీఎమ్‌డీని కలిసి ఆర్టిజన్స్, రెగ్యూలర్, పీస్‌రేట్ సహా అన్ని రకాల ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు సీఎమ్‌డీతో పలు అంశాలపై చర్చించినట్టు యూనియన్ నాయకులు తెలిపారు. వారంరోజుల్లో మరోసారి యూనియన్ నేతలతో పూర్తిస్థాయిలో భేటీ అయ్యి, సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని సీఎమ్‌డీ చెప్పినట్టు నాయకులు పేర్కొన్నారు. సీఎమ్‌డీని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గోవర్థన్, వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి, టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు చంద్రారెడ్డి, ఎన్పీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సుధాకర్, రవీంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు మధు, వెంకటేశ్వరావు, కోశాధికారి బస్వారాజు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ప్రసాద్ రాజు, జాయింట్ సెక్రెటరీ రవీందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు మూరళి, నర్సింహారావు, నాయకులు మహేందర్ శంకర్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సాయంపై రంధ్రాన్వేషణ చేస్తారా?

● సీఎం రేవంత్‌కు నిరంజన్‌రెడ్డి ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులకు ఇచ్చే సాయంపై కూడా రంధ్రాన్వేషణ చేస్తారా? అంటూ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. రుణమాఫీ అందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరైందికాదని పేర్కొన్నారు. రుణమాఫీ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ డేటాను ప్రాతిపదికగా తీసుకోవాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల హామీమేరకు ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు దాటినా ఇంకా కట్ ఆఫ్ డేట్ కూడా నిర్ణయించకపోవడమేంటని ప్రశ్నించారు. దేశంలోనే కేసీఆర్ తొలిసారి రైతుబంధు పథకం అమలు చేయడంతో కేంద్రంపై ఒత్తిడి పెరిగి పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని తీసుకొచ్చిందని ఆయన గుర్తు చేశారు.

కేసీఆర్ అవినీతిపై ఈడీ, సీబీఐలతో విచారణ జరిపించాలి

● గజ్జెల కాంతం, సతీష్ మాదిగ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు గజ్జెల కాంతం, సతీష్‌మాదిగ ఆరోపించారు. కేసీఆర్ అవినీతిపై రాష్ట్రానికి చెందిన విచారణ సంస్థలతోపాటు ఈడీ, సీబీఐలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆయన్ను వెంటనే కేసీఆర్‌ను జైలుకు పంపాల్సిన అవసరముందన్నారు. కాళేశ్వరంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేయాలని కోరారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ముప్పై వేల ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని తెలిపారు. ఇందులో కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్, కల్వకుంట్ల కవిత భాగస్వాములేనని వారు ఆరోపించారు. దేశంలో గోమాతకు ఉన్న రక్షణ, మాతృమూర్తులకు లేదన్నారు. బీజేపీ పాలనలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయనీ, చివరకు బేటీ బచావో అనే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ సీనియర్ నేత యడ్యూరప్ప 17 ఏండ్ల బాలికను లైంగిక వేధింపులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

చేసిన తప్పులకు కేసీఆర్ సమాధానం చెప్పాల్సిందే...

● డాక్టర్ లింగం యాదవ్, ఇందిరా శోభన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పులకు, చేసిన పొరపాట్లకు మాజీ సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాల్సిందేనని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లింగం యాదవ్ డిమాండ్ చేశారు. ఆయన పాలన భూకబ్జాలు, లిక్కర్, గొర్రెలు, చేపల వంటి కుంభకోణాలతో నిండిపోయిందని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేత ఇందిరా శోభన్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. గొర్రెల కుంభకోణంలో మాజీ సీఎంకు ఇప్పటికే ఈడీ నోటీసులు జారీ చేసిందన్నారు. తమ కుటుంబానికి ప్రయోజనం చేకూర్చేలా ఆయన వ్యవహరించారని విమర్శించారు. కేసీఆర్ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటికి తీస్తామంటూ కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పొందుపరిచిందని గుర్తు చేశారు. విద్యుత్ కొనుగోలుపై కమిషన్ ఏర్పాటు చేసి కేసీఆర్‌కు నోటీసులిచ్చినా ఆయన సమాధానం చెప్పుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేత ఇందిరాశోభన్ మాట్లాడుతూ గరిబీ హటావో నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ ఇండ్లు అందించిందని విమర్శించారు. 2,91,000 ఇండ్లు మంజూరైతే, బీఆర్ఎస్ ఇచ్చింది మాత్రం 46973 ఇండ్లు మాత్రమే ఇచ్చిందన్నారు. కేసీఆర్, మోడీ పేద ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

విద్యాశాఖకు మంత్రి కావలెను : బీజేపీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో విద్యా శాఖకు మంత్రి కావలెను అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ ప్రకటించారు. బడిబాట మొదలైందిగానీ రాష్ట్రంలో చదువుల మంత్రి లేరనీ, అదే మద్యానికి మాత్రం మంత్రి ఉన్నారని దెప్పిపొడిచారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. పుస్తకాలపై ఇంకా పాత సీఎం, పాత మంత్రి, అధికారుల పేర్లు ఉండటం దారుణమన్నారు. పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది అనడానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలని అడిగారు. రాష్ట్రంలో 26 జిల్లాలకు డీఈఓలు లేరనీ, 62 డిప్యూటీ ఈఓలకు గానూ ఒక్కరూ డ్యూటీలో లేరని విమర్శించారు.

మెకానిక్‌లకూ టెస్ట్ పెట్టండి

● ఆర్టీసీ యాజమాన్యానికి ఎస్‌డబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జూనియర్ అసిస్టెంట్ పరీక్షలకు డ్రైవర్లను అనుమతించినందుకు టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపింది. ఈ అంశంపై గతంలో తాము రాసిన లేఖకు స్పందించి, సానుకూల నిర్ణయం తీసుకున్నారని ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు శుక్రవారంనాడొక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్) పోస్టులకోసం మెకానిక్‌లకు టెస్ట్ పెట్టాలని కోరారు.

శంకర్‌దాదాల తయారీ!

న్యూఢిల్లీ : నీట్ పేపర్ లీక్ కేసులో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) తీరు రోజురోజుకీ వివాదస్పదమవుతోంది. నీట్‌ను సక్రమంగా నిర్వహించామని కేంద్రం ముందు తప్పించుకునే ప్రయత్నం చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపణలన్నింటినీ ఖండించారు. నీట్-యూజీలో పేపర్ లీకేజీ ఆరోపణలను తోసిపుచ్చిన ఆయన, 'దీనికి ఎలాంటి ఆధారాల్లేవు. పేపర్ లీకేజీకి ఎలాంటి సాక్ష్యాల్లేవు. ఎన్టీఏపై అవినీతి ఆరోపణలు నిరాధారమైనవి. ఇది చాలా విశ్వసనీయమైన సంస్థ " అని ఎన్టీఏకు క్లీన్‌చిట్ ఇచ్చారు. కానీ, నీట్ పేపర్ లీక్ వ్యవహారం తీగలాగితే డొంక కదిలినట్టు ఒకటొకటిగా బయటకు వస్తోంది. మొదట పాట్నా.., ఇప్పుడు గోద్రాలో పోలీసుల విచారణలో విస్తుగొలిపే విషయాలు వెలుగుచూస్తున్నాయి. నీట్ పేపర్ లీక్ కేసులో ఓ టీచర్ సహా ఐదుగురిని గోద్రా పోలీసులు అరెస్ట్ చేశారు.

గోద్రా ఎగ్జామ్ సెంటర్‌లోనే..

నీట్ యూజీ పరీక్షను మే 5న దేశవ్యాప్తంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో నిర్వహించారు. పరీక్ష రోజు, గుజరాత్‌లోని పంచమహల్ జిల్లా కలెక్టర్‌కు పరీక్షా కేంద్రం వద్ద గందరగోళంపై సమాచారం వచ్చింది. పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న అసిస్టెంట్ సూపరింటెండెంట్ తుషార్ భట్ మొబైల్ ఫోన్ నుంచి 30 మంది అభ్యర్థుల పేర్లు, మొబైల్ నంబర్లు లభ్యమయ్యాయి. ఈ 30 మంది అభ్యర్థులకు పరీక్ష ప్రారంభానికి ముందు వీలైనంత వరకు మాత్రమే ప్రయత్నించమని, మిగిలిన షీట్‌లను ఖాళీగా ఉంచాలని తుషార్‌భట్ ఉప్పందించారు. మిగిలిన సమాధానాలను ఓఎంఆర్ షీట్‌లో తుషార్ పూరించినట్టు సమాచారం.

ముగ్గురు ప్రధాన నిందితులతో సహా..

గోద్రాలో ముగ్గురు ప్రధాన నిందితులు సహా ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు తుషార్ భట్ ఫోన్ నుంచి పేపర్‌లీక్ సమాచారమిచ్చి విద్యార్థుల నుంచి డబ్బులు తీసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇది తెలిసిన వెంటనే పరీక్ష రోజునే తుషార్ భట్ సహా ఐదుగురు నిందితులు, ఇద్దరు ప్రధానోపాధ్యాయులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. వారందరి బెయిల్ పిటిషన్లను కోర్టు తిరస్కరించింది. 30 మంది అభ్యర్థుల తల్లిదండ్రులను కూడా పోలీసులు విచారించారు.

కోట్లల్లో డీల్..

నీట్ పేపర్ లీక్ వెనుక రూ.2.30 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. ఇందులో పాత్రధారులు వెలుగులోకి రాగా...సూత్రధారులెవరన్నదానిపై ఇంకా మిస్టరీ కొనసాగుతోంది. అయితే బీజేపీ నేతల హస్తం లేకుండా పేపర్ లీక్ అసాధ్యమన్న వాదనలు వినిపిస్తున్నాయి. రాయ్ ఓవర్సీస్ యజమాని పరశురామ్ రాయ్‌కు మెడికల్ అడ్మిషన్ కోసం విద్యార్థుల తల్లిదండ్రులు చెక్కులు, డబ్బులు అందజేశారు. పరశురామ్ రాయ్ చెక్కుల ద్వారా రూ.2.30 కోట్ల ఆర్థిక లావాదేవీలు నడిపినట్టు పోలీసుల విచారణలో తేలింది.

ఈ కేసులో ఎనిమిది బ్లాంక్ చెక్కులు, రూ.2.30 కోట్ల విలువైన చెక్కులు, ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లిదండ్రులు, విద్యార్థుల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు కూడా వెలుగులోకి వచ్చాయి. అనుమానిత విద్యార్థులు, తల్లిదండ్రుల వాంగ్మూలాలను కూడా పోలీసులు తీసుకుంటున్నారు. నిందితుల మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకుని ఎఫ్ఎస్ఎల్‌కు పంపారు. డబ్బులు తీసుకుని విద్యార్థులందరినీ నీట్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యేలా చేయాలన్న కుట్రే ఇదని పంచమహల్ ఎస్పీ హిమాన్షు సోలంకి తెలిపారు.

ఢిల్లీ హైకోర్టు సహా ఏడు హైకోర్టుల్లో నీట్ పరీక్ష కేసులపై దాఖలైన పిటిషన్లను బదిలీ చేయాలని జూన్ 14న ఎన్టీఏ సుప్రీంకోర్టుకు దరఖాస్తు చేసింది. వీటిలో ఒక పిటిషన్‌లో నీట్ పరీక్ష పేపర్ లీక్‌పై సీబీఐ విచారణకు డిమాండ్ చేశారు. ఈ పిటిషన్‌లో, పెద్ద ఎత్తున పేపర్ లీక్‌ల సంఘటనలను ఉటంకిస్తూ, కావాల్సిన పరీక్షా కేంద్రాన్ని ఎంచుకోవడానికి అనుసరిస్తున్న వ్యూహాల గురించి కూడా ప్రస్తావించి మరీ దండుకున్నట్టు తేలింది.

ఆ మూడు రాష్ట్రాల విద్యార్థులు కోరుకున్నట్టుగా..

ఉదాహరణకు ఒడిశా, జార్ఖండ్, గుజరాత్ వంటి రాష్ట్రాల విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరయ్యేందుకు గుజరాత్‌లోని గోద్రాలో ప్రత్యేక కేంద్రాన్ని ఎంచుకున్నారు. గోద్రాలోని ప్రత్యేక కేంద్రమైన జై జల్ రామ్ స్కూల్‌ను తమ కేంద్రంగా ఎంచుకోవడానికి రూ.10 లక్షలు లంచం ఇచ్చారు.

ఇప్పటికీ వ్యాపం లాంటి కుంభకోణంలో మిస్టరీలు.. అంతుచిక్కని హత్యలెన్నో.. తాజాగా నీట్ పరీక్ష పేపర్ లీక్ అయినా ఎన్టీఏ నోరువిప్పటం లేదు. ప్రతిపక్షాలు నిలదీస్తున్నా.. మోడీ ఇంకా 240 సీట్ల చుట్టూనే ఆలోచిస్తున్నట్టున్నారు. అందుకే రిలీఫ్ కోసం ఫారిన్ ట్రిప్‌కు రెడీ అయ్యారనే విమర్శ వినిపిస్తోంది. జీ7 దేశాల సదస్సు అంటూ ఇటలీకి పయనమయ్యారు. ఈ పర్యటనకు ముందే జమ్ముకాశ్మీర్‌పై సమీక్ష నిర్వహించిన ప్రధాని.. నీట్‌పై మాత్రం ఎందుకు నోరు విప్పడం లేదని విద్యార్థిలోకం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

ఎన్టీఏ సహకారం అందిస్తుందా..?

పోలీసులు ఎన్టీఏ నుంచి అవసరమైన సమాచారం కోరారు. ఈ విద్యార్థులకు ఈ పరీక్షా కేంద్రాన్ని ఎలా కేటాయించారని ఎన్టీఏ అధికారులను అడిగారు? అసలు మొత్తం ప్రక్రియ ఏమిటి? సిబ్బందిని ఎలా కేటాయించారు? సిబ్బంది ఎంపిక ప్రక్రియ ఏమిటి? అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రస్తుతం ఎన్టీఏ నుంచి ఇంకా ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు రాగానే ఎంపికలోనే స్కామా లేక పరీక్షలోనే స్కామ్ జరిగిందా అనేది తేలిపోనుంది.

బీహార్‌లో కాలిన పేపర్లు లభ్యం


బీహార్ పోలీసులు స్వాధీనం చేసుకున్న పేపర్లు, ఇవి లీకైన కాగితాలా కాదా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదని, దీనికి సంబంధించి ఎన్టీఏ ఎటువంటి సమాధానం ఇవ్వలేదని బీహార్ పోలీసులు అంటున్నారు. మధ్యప్రదేశ్, గుజరాత్ నుంచి బీహార్‌కు పేపర్ వచ్చినట్టు విచారణలో తేలింది. మూలాలను విశ్వసిస్తే, రవాణా సమయంలో పేపర్ లీక్ అయింది. వీటితో పాటు బీహార్ పోలీసులు లీకైన ప్రశ్న పత్రాలు కాలిపోయినట్టు కూడా గుర్తించారు. పేపర్ లీక్ కేసులో 13 మందిని అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో కొందరు అభ్యర్థుల బంధువులు, బ్రోకర్లు కూడా ఉన్నారు. నీట్ పేపర్ లీక్ కేసులో పలువురు నిందితులు పోలీసుల వద్ద నేరం ఒప్పుకున్నారు.

విద్యార్థులు హెచ్చరిస్తున్నా..

నీట్ పరీక్షలో మొదటి నుంచి అక్రమాలు జరుగుతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. పేపర్ లీక్‌పై విద్యార్థులు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించినా పరీక్ష ఆపలేదు. ఇప్పుడు గ్రేస్ మార్కులు వచ్చిన 1563 మంది విద్యార్థులకు జూన్ 23న మళ్లీ పరీక్షలు నిర్వహించాలని ఎన్టీఏ నిర్ణయించడంతో విద్యార్థుల ఆగ్రహం మరింత పెరుగుతోంది. ఎన్టీఏ తన తప్పును దాచుకునేందుకే ఇలా చేసిందని, దీని వల్ల 23 లక్షల మంది విద్యార్థులకు న్యాయం జరగబోదన్నారు.

పేపర్ లీక్ కాకుంటే బీహార్‌లో 13 మంది అరెస్ట్ ఎందుకు...?

● నీట్ అవకతవకలపై కేంద్రంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మండిపాటు



'నీట్-యూజీ 2024'లో జరిగిన కుంభకోణాన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ), విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ద్వారా కప్పిపుచ్చే ప్రయత్నాలను కేంద్రం ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. సుప్రీం పర్యవేక్షణలో జరుగుతున్న ఫోరెన్సిక్ విచారణే లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ కాపాడుతుందన్నారు. నీట్ పేపర్ లీక్ కాకపోతే బీహార్‌లో పేపర్ లీక్ పేరుతో 13 మందిని ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. కోచింగ్ సెంటర్ యజమాని, పరీక్షా కేంద్రం నిర్వాహకులు కుమ్మక్కు కావడం వల్లే నీట్ పరీక్షా పత్రం లీకైందని, డబ్బులు ముట్టాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గోద్రాలో చీటింగ్ రాకెట్ గుట్టు రట్టు కాలేదా? అని నిలదీశారు. ఎన్టీఏను దుర్వినియోగం చేసిన కేంద్రం దేశంలోని 24 లక్షల మంది యువత ఆకాంక్షలను తుంగలో తొక్కిందన్నారు. నీట్ యూజీ-2024 కుంభకోణంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్లు రాకుండా చేసేందుకే కేంద్రం ఈ ఆటలాడినట్లు కనిపిస్తోందని ఆరోపించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) డైరెక్టర్ జనరల్‌ను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని తెలిపారు. కానీ దీనిపై విచారణ జరపాలన్న డిమాండ్‌ను పట్టించుకోకపోవడం బాధ్యతా రాహిత్యం అని వ్యాఖ్యానించారు.

సర్కార్ భూమిలో హద్దు రాళ్లు మాయం



నవతెలంగాణ- హయత్ నగర్

సర్కార్ భూమిని గుర్తు తెలియని వ్యక్తులు గతంలో కబ్జా చేశారని వచ్చిన ఫిర్యాదుల మేరకు హయత్ నగర్ రెవిన్యూ అధికారులు హద్దు రాళ్లు పాతారు. అన్మాగల్ హయత్ నగర్ సర్వే నెంబర్ 191లో సుమారు 1 ఎకరం 9గుంటల భూమి ఉంది. గతంలో వేసిన ఫెన్సింగ్‌ను మళ్ళీ తొలగించినట్లు ఆనవాళ్లు కలిపించాయి. మరి రెవిన్యూ అధికారులు ఆ ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటారా..? లేదా అని వేచిచూడాలని మరి.



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 8వ డివిజన్ కార్పొరేటర్ గుడేపు పావని ఇంద్రసేన దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ యతం పవన్, మున్సిపల్ కార్పొరేషన్ మైనార్టీ అధ్యక్షులు అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

సమస్యను పరిష్కారం చేయరా..?





నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి 16వ వార్డులో గత ఆరు సంవత్సరాలుగా డ్రయినేజీ నిండి రోడ్డుపై ప్రవహిస్తుంది. మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులెవ్వరూ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రయినేజీ నిండి మ్యాన్ హెూల్స్ నుండి మురుగు నీరు బయటకు వస్తుందని, దీని నుండి వెలువడే దుర్వాసనను భరించలేకపోతున్నామని, అంతేకాదు దోమలకు, ఈగలకు నిలయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఈ క్రమంలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మున్సిపల్‌లోని పలు కాలనీలలో డెంగ్యూ, మలేరియా, తదితర రోగాల బారిన పడి చిన్నారులు మృతి చెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ విషయంపై మున్సిపల్ కార్యాలయంలో పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ లోని అనేక కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధీ దీపాలు, తాగునీటి సౌకర్యం లేకపోవడంతో పలు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు..
పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

డ్రయినేజీ సమస్యను పరిష్కరిస్తాం



మున్సిపల్‌లోని పలు కాలనీలల్లో రోడ్లు, డ్రయినేజీలు, విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యం లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంన్నారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లాను. మున్సిపల్‌లో ఉన్న నిధుల కొరతతో ప్రజలకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించలేకపోతున్నాం. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

కమిషనర్ వాణిరెడ్డి

ఆకతాయిల
ఆటకట్టిస్తున్న రాచకొండ షీ టీమ్స్

15 రోజుల్లో 147 మంది పోకిరీలను పట్టుకున్న షీ టీమ్స్



నవతెలంగాణ-హయత్‌నగర్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్స్ పోకిరీల ఆట కట్టిస్తున్నారు. తాజాగా కమిషనరేట్ పరిధిలో గత నెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 183 ఫిర్యాదులు అందగా.. మహిళలను, యువతులను వేధింపులకు గురిచేసిన 147 మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శుక్రవారం ఎల్బీనగర్‌లో ఉన్న రాచకొండ కమిషనరేట్ క్యాంప్ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ సీపీ డా.తరుణ్ జోషి, రాచకొండ విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి. ఉషా విశ్వనాథ్ పాల్గొన్నారు. ఈ మేరకు వారు వెల్లడించిన వివరాల ప్రకారం..

ముఖ్యమైన కేసులు

పోర్న్ వీడియోస్ చూపిస్తూ వేధించిన వ్యక్తి అరెస్టు

ఉప్పల్‌లో నివాసం ఉంటున్న మహిళ సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తున్నది. నిందితుడు ఆమె ఆఫీసుకు వచ్చి నోటీస్ రాయాలని చెప్పి ఆమె పక్కన కూర్చొని అతని ఫోన్‌లో పోర్న్ వీడియోస్ పెట్టి ఆమెకు చూపిస్తూ ఇబ్బంది పెట్టాడు. ఆ మహిళ ఎంత తిరస్కరించినా అలాగే చేశాడు. అక్కడే ఫోన్ పే స్కానర్ పై ఆమె ఫోన్ నెంబర్‌ను గుర్తించి ఫోన్ కి కాల్ చేస్తూ వేధించేవాడు. దీంతో సదరు మహిళ షీ టీమ్ మల్కాజ్ గిరిని సంప్రదించగ నిందితున్ని అదుపులోకి తీసుకొని ఉప్పల్ పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

రామంతపూర్‌లో నివాసం ఉంటున్న ఓ యువతికి రెండేండ్ల క్రితం నిందితునితో పరిచయం ఏర్పడింది. వారిరువురూ మధ్య స్నేహం ఏర్పడి అది ప్రేమగా మారింది. కొద్ది రోజుల తర్వాత ఆమెని పెండ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెకు ఇష్టం లేకపోయినా బల వంతంగా పలుమార్లు శారీరకంగా అనుభవించాడు. బాధితురాలు గర్భం దాల్చడంతో అబార్షన్ చేయించాడు. తరువాత పెండ్లికి నిరాకరించాడు. దీంతో బాధితురాలు ఈ విషయంపై షీ టీం ఎల్బీనగర్ వారిని సంప్రదించగా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపారు.

ప్రేమించమంటూ వేధింపులు.. అరెస్టు

జవహర్ నగర్ లో నివాసముండే యువతికి ఓ వ్యక్తి గత మూడు సంవత్సరాలుగా ప్రేమించాలని వెంటపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. అంతే కాకుండా అసభ్య పదజాలంతో ఆమెకు మెసేజ్‌లు పంపిస్తూ వేదిస్తున్నాడు. దీంతో విసిగిపోయిన యువతి షీ టీమ్ కుషాయిగూడను సంప్రదించగ నిందితున్ని అదుపులోకి తీసుకొని జవహర్ నగర్ పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తి అరెస్టు

వనస్థలిపురం ఏరియాలో నివాసముండే యువతికి చిన్నప్పటి స్నేహితుడు స్నేహంగా ఉంటూ ప్రేమించమని వెంటపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ప్రేమించకుంటే ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను చంపేస్తానని యువతిని బెదిరించి డబ్బు, బంగారం తీసుకున్నాడు. సదరు యువతి ఎంత చెప్పినా వినకుండా అలాగే వెంటపడేవాడు. దీంతో సదరు యువతి షీ టీమ్ వనస్థలిపురంని సంప్రదించగ నిందితున్ని అదుపులోకి తీసుకొని వనస్థలిపురం పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

కళాశాల విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలు అరెస్టు

ఇబ్రహీంపట్నం బస్ స్టాండ్‌లో ఈవ్ టీజింగ్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ ఇబ్రహీంపట్నం అక్కడికి చేరుకొని ముగ్గురు పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపైన కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

అవగాహన కార్యక్రమాలు

గత నెల 16 నుండి 31 వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 39 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 6265 మందికి మహిళా చట్టాలు, వారి హక్కులు, నేరాల గురించి వివరించి అవగాహన కల్పించారు.

మెట్రో-రైల్ డెకాయ్ ఆపరేషన్స్

రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న 9 మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించారు.

డెకాయ్ ఆపరేషన్స్

షీ టీమ్స్ రాచకొండ తమ పరిధి ఏరియాలలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి రోడ్డు మీద వెళ్తున్న యువతులను, మహిళలను, వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న 120 మంది పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ చేశారు.

అదనపు గదులతో పాటు
ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - హస్తినాపురం

ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులతో పాటు ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినపురం డివిజన్ పరిధిలోని నందనవనం (మూసా నగర్) ప్రైమరీ స్కూల్‌ను హైస్కూల్‌గా (తెలుగు అండ్ ఇంగ్లీష్ మీడియం) పునరుద్ధరిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎనిమిదవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతిలోకి దాదాపు 88 విద్యార్థులు ఉన్నారని, వచ్చే సంవత్సరం పదవ తరగతి ప్రారంభం కానున్న తరుణంలో తరగతి గదుల నిర్మాణం కోసం విద్యాశాఖ నుంచి 44 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. కానీ విద్యార్థుల సౌలభ్యం కోసం అదనపు తరగతుల అవసరం ఉంటుందని, అదేవిధంగా పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలని కోరారు. ప్రైమరీ స్కూల్ హైస్కూల్‌గా రూపాంతరం చెందడానికి మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు కృషి చేశారని తెలిపారు. అనంతరం విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్‌ను హైస్కూల్‌గా చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు తెలిపారు. అలాగే అదనపు గదుల నిర్మాణాలతో పాటు స్కూల్ నందు అన్ని రకాలుగా వసతులు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమావత్ శ్రీనివాస్ నాయక్, ఆనంతుల రాజిరెడ్డి, కటికరెడ్డి అరవింద్ రెడ్డి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయ శాస్త్రంలో
వెంకటేశ్వర్లకు డాక్టరేట్

నవతెలంగాణ - వనస్థలిపురం



ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్ర విభాగంలోని డాక్టర్ దామోదర్ గౌడ్ పర్యవేక్షణలో 'యూస్ ఆఫ్ లైబ్రరీ రిసోర్సెస్ అండ్ సర్వీసెస్ ఇన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ' అనే అంశంపై ఉస్మానియ విశ్వవిద్యాలయంలోని పరీక్షల విభాగం కొంపెల్లి వెంకటేశ్వర్లకు గ్రంథాలయ శాస్త్రంలో డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన కొంపెల్లి కైలాసం, పార్వతమ్మల ప్రథమ పుత్రుడు కొంపెల్లి వెంకటేశ్వర్లు. అతి సామాన్య కల్లు గీత కార్మిక కుటుంబానికి చెందిన వారు వెంకటేశ్వర్లు. ఇతని విద్యాభ్యాసం తాళ్ల వెల్లంల, పలివేల, చిట్యాల, నాగార్జున డిగ్రీ కళాశాల నల్లగొండ నందు పూర్తి చేశారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్ లైబ్రరీ సైన్స్ ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయలలో పూర్తి చేశారు. గ్రంథాలయ శాస్త్రంలో నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఉత్తీర్ణులయ్యారు. వాలంతరి రీసెర్చ్ సెంటర్, నోవా, వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రంథపాలకునిగా పనిచేశారు. గత ఫిబ్రవరిలో గురుకుల పాఠశాల గ్రంథ పాలకునిగా ప్రభుత్వ ఉద్యోగం కూడా సంపాదించారు. అనంతరం గ్రంథాలయ శాస్త్ర సీనియర్ అద్యాపకులు ఆచార్య విశ్వమోహన్, లక్ష్మణ్ రావు, సుదర్శన్ రావు, వివేకవర్ధన్, యాదగిరి, చక్రవర్తి, పవన్ కుమార్, రామ్ చందర్, రవికుమార్ గౌడ్ చేగోని తదితరులు వెంకటేశ్వర్లను అభినందించారు.

యువకుల్లో
రక్తదానంపై అవగాహన పెరగాలి

- 18 ఏండ్లు దాటిన వారు రక్తదానం చేయవచ్చు
- కిమ్స్ హాస్పిటల్స్ గ్రూప్ చైర్మెన్ అండ్ ఎండీ బొల్లినేని భాస్కరరావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

యువకుల్లో రక్తదానంపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని కిమ్స్ హాస్పిటల్స్ గ్రూప్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని భాస్కరరావు అన్నారు. అంతర్జాతీయ రక్తదానం దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో పెరుగుతున్న బాధితుల కోసం సరిపడా రక్తం అందుబాటులో లేకపోవడం అనేక ఇబ్బందులకు దారి తీస్తుందన్నారు. కిమ్స్ హాస్పిటల్‌లోని గణాంకాలను పరిశీలిస్తే 30 నుంచి 50 ఏండ్ల వారు అధికంగా రక్తదానం చేస్తున్నారు, కానీ 18 నుంచి 30 ఏండ్ల యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానంపై అపోహలు ఉండడం వల్లే ఈ ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. ఇక్కడ బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డాక్టర్ కీర్తి అన్ని అపోహలను నివృత్తి చేస్తున్నారనీ, రక్త దానం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

యువతకు అవగాహన అవసరం

"చాలా మంది యువతకు రక్తదానంపై సరైన అవగాహన ఉండటం లేదు. ఎప్పుడైనా తమ బంధువులకు గానీ, స్నేహితులకు గానీ రక్తం అవసరమైనప్పుడు మాత్రమే వస్తున్నారు తప్ప, ఇతర సందర్భాల్లో పెద్దగా రావడం లేదనీ, వారికి రక్తదానం ప్రాధాన్యం అంతగా తెలియడం లేదు. ఇందుకు కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి" అని డాక్టర్ కీర్తి చెప్పారు. అంతర్జాతీయ రక్తదానం దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదానం చేసిన వారికి జ్ఞాపికలు అందజేశారు.

విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్

- కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

నవతెలంగాణ - హస్తినాపురం

విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థులకు తగిన వసతులను కల్పిస్తూ రాష్ట్రాన్ని పూర్తి స్థాయి అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడ బాటలో భాగంగా హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీలోని మూసానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తల్లీదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ఏర్పాటుతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులను క్రీడలతో పాటు ఉన్నత శిఖరాల వైపు బాటలు వేసి విధంగా కార్యాచరణ ఉటుందన్నారు. పాఠశాలలో తలెత్తిన మౌలిక సమస్యలను పరిష్కరిస్తూ.. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం మరొకరికి ప్రాణదానం

- డాక్టర్ రాహుల్ రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడిన వారవుతారని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ చిన్నమారి రాహుల్ రెడ్డి అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా చైతన్యపురి ప్రాణహిత హాస్పిటల్ లో సంఘం బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ చాలామందిలో రక్తం దానం చేయడం వల్ల బలహీనపడతారనే అపోహలు ఉన్నాయని, రక్తం దానం చేయడం వల్ల మరింత ఆరోగ్యవంతులు అవుతారని చెప్పారు. యుక్త వయసులో ఉన్నవారు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం సంఘం బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు మాట్లాడుతూ దాదాపు 150 మంది పాల్గొని రక్త దానం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, గిరి యాదవ్, డాక్టర్ గిరి వర్ధన్, డాక్టర్ అలేఖ్య నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముసుకు లోకేష్ రెడ్డి ఆధ్వర్యంలో
రక్తదాన శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ - నాగోల్

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు అవ్వాలని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు ముసుకు శేఖర్ రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు ముసుకు లోకేష్ రెడ్డి శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం నిర్జీవమవుతున్న మనిషికి జీవాన్ని, జీవితాన్ని దానం చేసినట్లే అని అన్నారు. ముసుకు శేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలి

- కార్పొరేటర్ అరుణా సురేంద్రనాథ్ యాదవ్



నవతెలంగాణ - నాగోల్

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగోల్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జైపురి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ బడులలో అన్ని వసతులు ఉన్నాయని, తల్లీదండ్రులు ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని కోరారు. మన బస్తీలోని పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రవి మాట్లాడుతూ... రెండు సంవత్సరాల నుండి మన పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వరలక్ష్మి మాట్లాడుతూ..తల్లీదండ్రులు ఆలోచించి మన బస్తీలోని మన ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, రెండు జతల స్కూల్ యూనిఫామ్స్, పౌష్టికాహార మధ్యాహ్న భోజనం అందిస్తుందని అన్నారు. తాగునీటి వసతి, విద్యుత్, మరుగుదొడ్లు మరమ్మతులు, పాఠశాలకు రంగులు, విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచీలు అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా అమలు పరుస్తుందని తెలిపారు. మన ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధన, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వరలక్ష్మి, జైపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊరిపక్క రవి కుమార్, కాలనీ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- ఇన్‌స్పెక్టర్ ఎం.కాశీ విశ్వనాథ్

నవతెలంగాణ - మీర్ పేట్

విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. కాశీ విశ్వనాథ్ అన్నారు. బాలాపూర్ చౌరస్తాలోని శ్రీ వాగ్దేవి కళాశాలలో డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి సహకారం అందినప్పుడే డ్రగ్స్ దందాను పూర్తిస్థాయిలో అరికట్టడం సాధ్యమవుతుందన్నారు. పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల క్రయవిక్రయాలు జరుగుతున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా పెడతామన్నారు. నేడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అతి పెద్ద భూతం, భయంకరమైన వ్యసనం డ్రగ్స్ అన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందన్నారు. వందలాది కుటుంబాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాల దందాను పూర్తి స్థాయిలో నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, కళాశాల డైరెక్టర్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా హర్షలత

నవతెలంగాణ - చైతన్యపురి

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌కు చెందిన తమలపాకుల హర్షలతను నియమించారు. ఈ మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హర్షలత మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువయ్యేలా నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువులోని గుర్రపు డెక్కను తొలగింపు పనులను నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో గుర్రపు డెక్క తొలగించడానికి కాస్త ఆలస్యమైందని పేర్కొన్నాంరు. హెచ్ఎంటీ నగర్‌లోని పెద్ద చెరువులోని గుర్రపు డెక్కతో పాటు పటేల్ కుంట చెరువులోని గుర్రపు డెక్కను తొలగిస్తామన్నారు. ఎఫ్‌టీసీ అనే యంత్రం సాయంతో గుర్రపు డెక్కను తొలగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, బీఆర్ఎస్ నాచారం డివిజన్ నాయకులు, ఎంటమాలజీ రాంకీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కౌకుంట్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం రాంపల్లి చౌరస్తాలోని మానస వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు, అభిమానులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బీజేపీ నాయకులు కౌకుట్ల రాహుల్‌రెడ్డి మాట్లాడుతూ.. కౌకుట్ల చంద్రారెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. వృద్ధాశ్రమంలో ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జంగారెడ్డి, వెంకటేశ్వరరావు ,జూపల్లి నరేష్, శేఖర్ రెడ్డి, జ్యోతి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వమాన్, రమేష్, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కండువా మారిస్తే సరి..!

- అక్రమ దందాలకు గ్రీన్ సిగ్నల్
- అధికార పార్టీల ముసుగులో..
- యథేచ్ఛగా సాగుతున్న దందాలు
- అధికారుల ప్రేక్షక పాత్ర..!



నవతెలంగాన-సీటీబ్యూరో

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ గొడుగు నీడన తమ అక్రమ దందాలకు తెరలేపుతున్న కొంత మంది నేతల తీరుపై ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి. జిల్లాలోని ఆయా నియోజవక వర్గాల్లో వివిధ పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున అధికార పార్టీలోకి వలస బాట పట్టిన విషయం తెలిసిందే. వీరిలో చాలా మంది గతంలో తాము ఉన్న పార్టీ విధానా లు.. నేతల తీరు నచ్చక పార్టీలు వీడి అధికార పార్టీ సంక్షే మ పథకాలకు ఆకర్షితులై చేరినవారే.. కానీ, వీరిలో కొంత మంది మాత్రం అధికార పార్టీ అండతో పబ్బం గడుపుకో వాలన్న లక్ష్యంతో పార్టీలు మారిన తీరు గమనార్హం.

అప్పుడు.. ఇప్పుడూ..

ఆరునెలల క్రితం వరకు అప్పటి అధికార పార్టీలో ఉండి అక్రమ దందాలకు తెగబడ్డ వారిలో కొంత మంది మళ్లీ ఆ పార్టీని వీడి అధికార పార్టీలోకి వచ్చారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మల్కాజిగిరి సెగ్మెంట్ పరిశీలిస్తే.. జిల్లా కేంద్రానికి చెందిన ఓ కీలక నేత పార్టీ మార్పు వెనక అక్రమ దందాలకు అడ్డు ఉండ వద్దన్న దూరాలోచన ఉందన్న ప్రచారం సాగుతోంది. ఇదే రీతిలో మరికొందరు గతంలో అధికారంలో ఉన్న పార్టీ అండతో అక్రమ దందాకు తెగబడి మళ్లీ ప్రస్తుత అధికార పార్టీలోకి మారిన వారే కావడం గమనార్హం. ఇక మల్కాజిగిరి నియోజక వర్గంలోనూ ఇటీవల కాలంలో చేరిన కొంతమంది పలు దందాల్లో పాలుపంచుకున్న వారే కావడం గమనార్హం. మేడ్చల్ నియోజకవర్గంలో ఇద్దరు బడా నేతలు తమ దందాను కాపాడుకునేందుకు పార్టీలు మారినట్టు విమర్శలు వచ్చాయి. మరికొందరు నేతలు అధికార పార్టీలో ఉంటే తమ భూదందాలకు ఎలంటి అడ్డు ఉండదన్న ఆశతో కండువాలు మార్చినట్టు సమాచారం. చివరికి కొంత మంది కబ్జాదారులు సైతం తమ దందాకు పోలీసుల నుంచి ఎలాంటి ముప్పు ఉండవద్దన్న దురాశతో ఏడాపెడా కండువాలు మార్చేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఇక కొంత మంది చోటా మోటా నాయకులు తమ భూ దందాలకు అధికారుల నుంచి ఎలాంటి సమస్యలు ఉండరాదన్న దూరాలోచనతో పార్టీల కండువాలు మార్చినట్టు సమాచారం.

అధికారుల ప్రేక్షక పాత్ర.. కార్యకర్తల నిరాశ..

గతంలో అధికారంలో ఉన్న పార్టీల నేతలు ఏం దందాలు చేసినా అధికారులు చూసీచూడనట్టుగా ఉన్నార న్న ప్రచారం జరిగింది. ప్రస్తుతం అధికార పార్టీ మారిన క్రమంలో అక్రమ దందాలకు చెక్ పడుతుందని ఆశించిన వారికి భంగపాటే మిగిలింది. అప్పుడు అక్రమ దందాలకు తెగబడ్డ నేతలు కొందరు మళ్లీ అధికారంలోకి వచ్చిన పార్టీ కండువాలతో కనిపించడం.. ఆయా కీలక నేతల వెనకాలే ఉండటంతో అధికార యంత్రాంగం నిక్కచ్చిగా చర్యలు తీసుకునేందుకు వెనకాముందాడుతోంది. ఇదిలా ఉంటే ఇన్నాళ్లు పార్టీని పట్టుకుని అష్టకష్టాలు పడ్డ నేతలు, కార్యకర్తలు.. పబ్బంగడుపుకునే నేతల రాకతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం విశేషం. జిల్లాలోని కొన్ని సెగ్మెంట్లలో అధికార పార్టీలో ఈ అసంతృప్తి సెగలు లోలోన రగులుతున్నట్టు సమాచారం. అప్పుడు.. ఇప్పుడు.. అదే నేతలు కొంత మంది, తమ మాట నెగ్గించుకోవడం కంటగింపుగా మారింది. అక్రమ దందాల కోసం కండువాలు మార్చుతున్న నేతల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పార్టీ కీలక నేతలతో చాలా మంది కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు వాపోతున్నట్టు సమాచారం. కేవలం కండువాలు మారిస్తే చాలు తమ అక్రమ దందాలు ఎప్పటిలాగే చెల్లుబాటు అవుతాయన్న సంస్కృతి సరికాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రక్తదానం చేసి.. ప్రాణ దాతలు కండి



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రక్తదానం దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రక్తదానం చేస్తే ప్రాణాలు కోల్పోతున్న వారికి జీవితం ఇచ్చిన వారు అవుతారని తెలిపారు. రక్త హీనతతో అనేక వ్యాధుల బారిన పడిన వారి ప్రాణాలను కాపాడటానికి యువకులు రక్తదానం చేయాలన్నారు. ఎవరైతే రక్తదానం చేస్తారో వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. రక్తదానం చేస్తే బరువు తగ్గడానికి, కాలేయం, ఐరన్ స్థాయిని మెరుగ్గా ఉంచడానికి దోహద పడుతుందన్నారు. గుండెపోటు, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు, ఆస్పత్రి సూరింటెండెంట్ డాక్టర్ కమల, డాక్టర్స్, తదితరులున్నారు.


రక్తదానం మహాదానం



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఘట్కేసర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరం ఇన్‌చార్జి మహేందర్ మాట్లాడుతూ.. క్షతగాత్రుల ప్రాణాలను కాపాడడానికి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. అన్ని దానాల కన్నా.. రక్తదానం మిన్న అని పేర్కొన్నారు. రక్తదానంతో ఇతరుల ప్రాణాలను రక్షించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన్నెం రాజుకుమార్ ముదిరాజ్, వీరబాబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జలమండల అధికారులతో కార్పొరేటర్ సమీక్ష



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి జలమండలి అధికారులతో మల్లాపూర్ వార్డు కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్, బ్రహ్మపురి కాలనీ 51వ బస్‌స్టాప్, అశోక్ నగర్, నెహ్రూ నగర్, చండియా నగర్, సూర్య నగర్, బాబా నగర్, ఐస్ ఫ్యాక్టరీ సమీపంలో, బ్యాంక్ కాలనీల్లో డ్రయినేజీలకు, పాడైపోయిన రోడ్లను మరమ్మతులు చేయాలని సూచించారు. డ్రయినేజీలు పొంగకుండా పూడికను తీయాల న్నారు. వర్షాకాలం కావడంతో అధికారుల, సిబ్బంది అంద రూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జల మండలి డీజీఎం సతీష్, జలమండలి మేనేజర్ వేణుగోపాల్‌రావు ఉన్నారు.

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి



నాగారం కమిషనర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-కీసర


నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎల్‌నగర్ రాంపల్లి ప్రధాన రహదారిపై ఆర్టీసీ కాలనీ సర్వే నెంబర్ 408లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా భవనం నిర్మిస్తున్నారని శ్రీనాథ్ గౌడ్ అనే వ్యక్తి ఆరోపించారు. దీనిపై నాగారం మున్సిపాలిటీ కమిషనర్ రాజేంద్ర కుమార్‌కు, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలో అనేక అక్రమ కట్టడాలు వెలుస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ పరిధిలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-మేడ్చల్

ఓ బాలిక (11)పై అత్యాచారానికి యత్నించిన వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండల పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో గురువారం సాయంత్రం 5.30గంటల ప్రాంతంలో ఓ బాలిక ఆడుకోవడానికి తన పక్కింటికి వెళ్లగా ఆ ఇంట్లో ఉన్న వ్యక్తి (40) బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఇదే విషయం బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని బాధితురాలి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

కరాటే పోటీలో గెలుపొందిన షేక్ కలీంకు ఎంపీ ఈటల అభినందన



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్ బొలారానికి చెందిన షేక్ కలీం మలేషియాలో నిర్వహిం చిన 20వ ఇంటర్నేషనల్ OKI-NAWA GOJU-RYU IPOH సిటీ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2024లో పాల్గొని వివిధ విభాగాల్లో గోల్డ్, వెండి పతకాలు సాధించాడు. శుక్రవారం కలీంను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అభినందించారు.

'ధరణి' పెండింగ్స్ త్వరగా పూర్తి చేయాలి

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ధరణి మాడ్యూల్స్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత పరంగా అన్ని స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు ఆదేశించారు. శుక్రవారం వీసీ మీటింగ్ హాల్‌లో సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సీసీఎల్ఏ కమిషనర్ వీసీ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, ఆర్డీవోలు, మండల తహశీల్దార్‌లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఘటకేసర్, మూడుచింతలపల్లి, గండి మైసమ్మ, కీసర, శామీర్‌పేట, మేడ్చల్ మండలంలోని ధరణి మాడ్యూల్స్‌లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యాలయ స్థాయిలో పరిశీలన చేసి వాటిని క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. జిల్లాలో తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్ అన్ని స్థాయిలో ప్రాధాన్యతాపరంగా దరఖాస్తులను ప్రతిరోజూ మానిటర్ చేస్తూ డిస్పోజల్ చేయాలన్నారు. అనంతరం ఆర్డీఓ, తహసీల్దార్‌తో కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ధరణి, ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని మండల తహసీల్దార్‌లను ఆదేశించారు. డబుల్ డిజిటల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'న్యూరోపతి నొప్పితో మనిషి జీవనశైలిపై ప్రభావం'

నవతెలంగాణ-సిటీబ్యూరో

న్యూరోపతిక్ నొప్పి జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని డాక్టర్ శ్రీరామ్ అన్నారు. ఈ సమస్య శరీరం-మెదడు మధ్య సందేశాలను తీసుకెళ్లే నరాల్లో సమస్యగా ప్రారంభమవుతుందన్నారు. ఈ నొప్పి కేంద్ర నాడీ వ్యవస్థ లోపాలు, మధుమేహం ఇతర పరిస్థితుల కారణంగా ఏర్పడుతుందన్నారు. వెన్నుముక, మెదడు భాగాలకు అనుసంధానమైన ప్రాంతంలో ఈ నొప్పి ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఈ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుందనీ, పొడిచనట్టుగా, కాలినట్టుగా, కాల్చినట్టుగా ఉంటుందని తెలిపారు. కొన్ని సార్లు కరెంటు షాక్ కొట్టినట్టు, సూదులతో గుచ్చినట్టు ఉంటుందన్నారు. ఈ నొప్పితో బాధపడేవారిని ముట్టుకున్నా చాలా ఇబ్బందికి గురవుతుంటారన్నారనీ, దీన్నే వైద్యశాస్త్ర పరంగా అలోడినియా అంటారన్నారని తెలిపారు. అలడోనియా, హైపరాల్జీసియా అని రెండు రకాలుగా ఇది ఉంటుందనీ, అలోడినియా సమస్య ఉన్న వారిలో చిన్నపాటి స్పర్శకు ఇబ్బందికి గురవుతారనీ, జుత్తు దువ్వినా నొప్పిని కలిగి ఉంటారన్నారు. హైపరాల్జిసియాలో అంతర్గతంగా ఉన్న నొప్పిని పెంచుతుందనీ, చిన్న గాయాలైన తీవ్రమైన నొప్పిని కలిగిస్తుందన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తిమ్మిరి, జలదరింపు, బలహీనత లక్షణాలు ఉంటాయన్నారు. మద్యపానం, మధుమేహం, కేంద్ర నాడీ వ్యవస్థలో తలెత్తే రుగ్మతలు ఇందుకు కారణమనీ, దీనికితోడు కీమోథెరపీ మందులు, గాయం, శస్త్రచికిత్స, కణితుల సైతం నరాల నొప్పికి కారణమవుతాయన్నారు. తగిన విశ్రాంతి తీసుకోవడంతోపాటు వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలన్నారు. ఖచ్చితమైన చికిత్స కోసం వైద్యుడి సలహా ఎంతో మేలని సూచించారు.

ప్రధానోపాధ్యాయుడికి స్వాగతం పలికిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయుడిగా నియమితులైన ఆదిల్ పాషాను పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,సాయిబాబు,వెంకట్, ఉపాధ్యాయులు బేబి తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల మధ్యలోని సెల్ ఫోన్ టవర్లను తొలగించాలి



- రేడియేషన్‌తో ప్రజల ప్రాణాలకు ముప్పు
- పట్టించుకోని ప్రభుత్వాధికారులు
- లక్ష్మీ నరసింహ కాలనీవాసులు

నవతెలంగాణ - జవహర్ నగర్

ఇండ్ల మధ్యలో అక్రమంగా నిర్మిస్తున్న సెల్ ఫోన్ టవర్లను తక్షణమే తొలగించాలని, రేడియేషన్ ప్రభావం వలన ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని లక్ష్మీనరసింహ కాలనీవాసులు పేర్కొన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఇండ్ల మధ్యలో విచ్చలవిడిగా సెల్ ఫోన్ టవర్లను ఏర్పాటు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. రేడియేషన్ ప్రభావంతో పలువురు అనారోగ్యానికి గురవుతున్నా అధికారులు ఎపట్టించుకోకపోవడం గమనార్హం. 28వ డివిజన్ శ్రీలక్ష్మీ నరసింహా స్వామీ కాలనిలోని సర్వే నెంబర్ 691లో ఎలాంటి అనుమతులు లేకుండా గతంలో తాత్కాలిక సెల్ ఫోన్ టవర్‌ను ఏర్పాటు చేశారని, ఇప్పుడు అదే స్థలంలో పర్మినెంట్‌గా ఉండేలా పనులు చేస్తున్నారన్నారు. పేద ప్రజలు చిన్న రేకుల ఇండ్లు కట్టుకుంటేనే పర్మిషన్లు లేవంటూ కూల్చివేసే ప్రభుత్వ అధికారులు, సెల్‌ఫోన్ టవర్లకు అనుమతులు ఎవరిచ్చారని, అలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. సెల్ ఫోన్ టవర్ల వల్ల చుట్టుపక్కల కుటుంబాల ప్రజలకు ప్రమాదమంటూ, శ్రీ లక్ష్మీనరసింహ కాలనీవాసులు, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, కాప్రా ఎమ్మార్వో సుచరిత, మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్‌లకు సెల్ ఫోన్ టవర్‌ను వెంటనే తొలగించాలని వినతి పత్రాలు అందజేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఇండ్ల మధ్యలో ఉన్న సెల్ ఫోన్ టవర్లను తొలగించి, రేడియేషన్ బారి నుండి ప్రజలను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ అధ్యక్షుడు కె కె చారి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వెంకన్న కోశాధికారి నరేష్ , సభ్యులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాగా విషయంపై మున్సిపల్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డిని వివరణ కోరాగా మున్సిపల్ కార్యాల యం నుంచి సెల్ ఫోన్ టవర్ ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. టవర్‌ను సందర్శించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సెల్ ఫోన్ టవర్ నిర్మాణం జరుగుతున్నట్లు తమ దృష్టికి రాలేదని, ప్రజలకు ఇబ్బంది కలిగించే వాటిని తొలగించేలా ఆదేశాలు జారీ చేస్తామని మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తెలిపారు.



దొంగల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి

- హైదరాబాద్ శివార్లలో దొంగల ముఠా సంచారం
- గేటెడ్ కమ్యూనిటీలోని ఇండ్లు, శివార్లలోని విల్లాలే దొంగల టార్గెట్
- అనుమానం వస్తే 100కు డయల్ చేయాలి
- శామీర్‌పేట సీఐ సాన శ్రీనాథ్



నవతెలంగాణ-శామీర్‌పేట

హైదరాబాద్ నగర శివార్లలో ధార్ అనే భయంకరమైన దొంగల ముఠా సంచరిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అపరిచితులు కనిపిస్తే, అనుమానం వస్తే 100నెంబరు కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని శామీర్ పేట సీఐ సాన శ్రీనాథ్ ప్రజలకు సూచించారు. శుక్రవారం నవ తెలంగాణతో మాట్లాడారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తూంకుంట మున్సిపాలిటీ, శామీర్‌పేట, మూడచింతలపల్లి మండలాల్లోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. గురువారం రాత్రి సమయంలో హయత్ నగర్, శివారు పరిసర ప్రాంతాలలో ధార్ అనే భయంకరమైన దొంగల ముఠా సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. ఈ గ్యాంగ్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఐదు నుంచి 10 మంది దొంగల ముఠాగా ఏర్పడి పట్టణ శివారు ప్రాంతాలలో చిన్న చిన్న లాడ్జిల్లో తాత్కాలికంగా నివాసం ఉంటూ పగలు సమయంలో రెక్కీ నిర్వహించి తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా నగర శివారు ప్రాంతాల్లోని ఇండ్లను, గేటెడ్ కమ్యూనిటీలోని విల్లాలు, అపార్టుమెంట్లను పరిశీలించి రాత్రి మెయిన్ గేట్ నుంచి రాకుండా ప్రహరీ గోడ దూకి ఇంటి మెయిన్ డోర్ కొట్టి డోర్ తీసిన వెంటనే ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న వ్యక్తులను కొట్టి చంపి బంగారు నగలు, ఇతర విలువైన వస్తువులు దోచుకెళ్తున్నారని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరైనా రాత్రి పూట తలుపు కొడితే ఎట్టి పరిస్థితుల్లో తలుపు తీయవద్దని కిటిలోంచి చూసిన తర్వాత మీ బంధువులు అయితేనే తీయాలని సూచించారు. అపరిచితులైతే వెంటనే 100 డయల్ చేసి శామీర్‌పేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

నగర మార్కెట్‌లోకి టాటా ఆల్ట్రోజ్ రేసర్ కారు

- ఆవిష్కరించిన డీటీసీ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ తన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌లో కొత్త ఆల్ట్రోజ్ రేసర్‌ను హైదరాబాద్ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. ఈ మేరకు శుక్రవారం మాదాపూర్‌లోని టాటా షోరూం వద్ద ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(డీటీసీ) మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆవిష్కరించారు. ఆర్1, ఆర్2, ఆర్3 పేరుతో మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. బ్లాక్ కలర్ బానెట్, రేసింగ్ లుక్ కోసం ఇచ్చిన చారలు కారుకు పూర్తిస్థాయిలో స్పోర్టీ లుక్‌ను తీసుకొచ్చాయి. భద్రతాపరంగా ఏబీఎస్, ఎస్-ఎస్సీ, ఆరు ఎయిర్‌బ్యాగులను అందిస్తున్నారు. ఇక ఇంజిన్ విషయానికొస్తే.. ఆల్ట్రోజ్ రేసర్ 1.2 లీటర్ 3 సిలిండర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో వస్తోంది. 118 బీహెచ్‌పీ, 170ఎన్ఎం టార్క్‌తో కూడిన 6 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్‌తో ఈ కారును తీసుకొచ్చారు. పలు వెరియంట్లలో లభించే ఈ కారు మోడల్ ధరలు రూ.9.50-12 లక్షల మధ్య ఉంటుందని అంచనా.



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ
తై బజార్ వేలం రూ.7 లక్షల 2 వేలకు కైవసం



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ తై బజార్ వేలం పాటను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 15.06.2024 నుంచి 31.03.2025 వరకు తై బజార్ వసూళ్ల హక్కును బహిరంగ వేలం నిర్వహించారు. ఈ ఇట్టి వేలంలో మల్లికార్జున్, సుంకు రమేష్, కొయ్యాడ మల్లేష్‌లు పాల్గొనగా దప్పు మల్లికార్జున్ రూ.7లక్షల రెండు వేలకు దక్కించుకున్నారు. మూడు నెలల అడ్వాన్స్ చెల్లించగా వర్క్ ఆర్డర్ జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ డి.ప్రభాకర్, కౌన్సిలర్లు బేరి బాలరాజు, అమరం జైపాల్ రెడ్డి, అమరం హేమంత్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

పిల్లలకు జ్ఞానాన్ని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల బాలికలకు అక్షరాభ్యాసంతో పాటు విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పుస్తకాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లలు చక్కటి విద్యను అభ్యసించి వృద్ధిలోకి వచ్చేందుకు, బడిలో టీచర్లు నేర్పించే విద్యతో పాటు పిల్లలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, కృష్ణ ప్రసాద్, ఎం.ఉమేష్, ఆకుల సురేందర్, సురేష్, నవీన్ కుమార్, శ్రీనివాస్, సాయి కుమార్, ఆనంద్ రావు, పాఠశాల హెచ్ స్వర్ణలత, టీచర్లు రేణుకా, ఉమా మహేశ్వరి,సంగీత సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అధికారులు దృష్టి సారించాలి

- కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

పరిశుభ్రతపై అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని శంకర్ నగర్‌లో కార్పొరేటర్ కార్యాలయంలో స్థానిక జీహెచ్ఎంసీ సిబ్బందితో సమావేశం నిర్వహించి పారిశుధ్యంపై అధికారులు దృష్టి సారించి సీజన్ వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శానిటైజర్ సూపర్‌వైజర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో ప్రపంచ రక్త దాతల దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ బ్లడ్ బ్యాంక్ సెంటంస్‌లో శుక్రవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ నగరి బీరప్ప, బ్లడ్ బ్యాంక్ హెచ్ఓడీ శాంతితో కలిసి ప్రారంభించా రు. రక్త దాతలు వారి సేవలను, రక్త దానం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, అపోహలను వివ రించారు. ఈ సందర్భంగా నిమ్స్ ఆస్పత్రిలో పనిచేసే వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వైద్య విద్యార్థులు, బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు డాక్టర్ మహేష్, డాక్టర్ సుధీర్, డాక్టర్ మురళీకష్ణ రక్త దానం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వారి స్టూడెంట్స్, మీడి యా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, డాక్టర్లు, టెక్నికల్ స్టాఫ్, నర్సింగ్, ఓటీ స్టాఫ్ పెద్ద సంఖ్యలో పాల్గొని 150 మంది రక్త దానం చేశారు. (ఈ ఏడాదిలో శుక్రవరం వరకు 11వేల మంది రక్త దానం చేశారు.) దాతలను హెచ్ఓడీ శాంతి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీజీ డాక్ట రులు, టెక్నికల్ స్టాఫ్ మల్లికార్జున్, బిడుగు శేఖర్, నర్సింగ్ స్టాఫ్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

- నులి పురుగులతో వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలి
- 20వ తేదీన ఎవరూ మిస్ కావద్దు
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలకు(1-19 వయస్సు వారికి) ఈ నెల 20న నులిపురుగుల నివారణ మాత్ర ఆల్బెండోజోల్ వేయించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. ఈ నెల 20న జరగనున్న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.హైదరాబాద్ జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు, విద్యార్థులు 11,17, 118 మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టల్‌లలో, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. 20న మిస్సయిన వారికి 27వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలందరికీ వేయించాలని సూచించారు. మాత్రల పంపిణీపై విస్తతంగా ప్రచారం నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ పద్మజ , డాక్టర్ శ్రీకాంత్, డి ఈ ఓ రోహిణి,జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్ రావు, బీసీడీవో ఆశన్నా, జిల్లా ఎస్అభివద్ధి అధికారి యాదయ్య, డిడబ్ల్యూఓ ఇలియాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

16న లింబ్, కాలిపర్స్ ఫిట్‌మెంట్ క్యాంప్



- నారాయణ్ సేవా సంస్థాన్ ట్రస్టీ డైరెక్టర్ దేవేంద్ర చౌబిసా

నవతెలంగాణ-అంబర్‌పేట:

నారాయణ్ సేవా సంస్థాన్ ఉదయపూర్ ఆధ్వర్యంలో తెలంగాణాలోని వికలాంగుల కోసం ఈ నెల 16న కింగ్ కోఠిలోని గార్డెన్ ఫంక్షన్ పాలస్ లో ఉ.8 నుండి సా.5 వరకు ఉచిత నారాయణ్ లింబ్, కాలిపర్స్ ఫిట్‌మెంట్ యొక్క భారీ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంస్థాన్ ట్రస్టీ డైరెక్టర్ దేవేంద్ర చౌబిసా పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త రీదేశ్ జాగీర్దార్, ఉత్తమ్‌దాద్రమానీ, సంస్థానాశ్రమ ఇన్‌చార్జి మహేంద్ర సింగ్ రావత్‌లతో కలసి ఈ శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ గత 39 సం.లుగా వివిధ రాష్ట్రాలలోని వికలాంగులకు ప్రయోజనం చేకూర్చేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు. ఈ క్రమంలో నారాయణ్ సేవ ఫిబ్రవరి 4న కింగ్ కోటిలోని ఈడెన్ గార్డెన్‌లో ఉచిత నారాయణ్ లింబ్ మెజర్మెంట్ క్యాంపును నిర్వహించిందన్నారు. దీనిలో 1500 కంటే ఎక్కువ మంది రోగులు వారి కొలతలు ఇవ్వగా, వీరిలో 800 మంది రోడ్డు ప్రమాదం లేదా ఇతర ప్రమాదాల కారణంగా చేతులు, కాళ్లు కోల్పోయి వైకల్యానికి గురైన వారిని ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం ప్రారంభోత్సవానికి గవర్నర్, రవాణా శాఖ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే సహా వందలాది మందిని ఆహ్వానించినట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే వికలాంగులకు సంస్థాన్ నుండి ఉచిత భోజన ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశం లో నారాయణ్ సేవా సంస్థాన్ హైదరాబాద్ బ్రాంచ్ పోషకులు జస్మత్‌భాయ్ పటేల్, అల్కాచౌదరి, భగవాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రక్త దానం.. ప్రాణ దానంతో సమానం



నవతెలంగాణ-ధూల్‌పేట్

రక్త దానం చేసేవారు ప్రాణ దాతంతో సమానమని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ అన్నారు. వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ కార్యాలయం నుండి ప్రధాన ద్వారం వరకు స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన నడక(ర్యాలీ) నిర్వహించారు. ఈ ర్యాలీలో అదనపు సూపరింటెండెంట్, సీఎస్ ఆర్ఎంఓ, డీప్యూటీ సీఎస్ ఆర్ఎంఓలు, అన్ని సీఏఎస్ ఆర్ఎంఓలు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాదయాత్రలో పాల్గొని రక్తదానం ప్రాముఖ్యతను తెలిపారు. అనంతరం ప్రతి సంవత్సరం ఉస్మానియా జనరల్ ఆసుపత్రి రక్త కేంద్రానికి మెగా క్యాంపులు నిర్వహించి పేద రోగులకు సహాయం చేస్తున్న రక్తదాతలకు, శిబిర నిర్వాహకులకు, నిర్మాణ సంస్థ డాక్టర్ రాజేష్‌కు సన్మానం చేశారు. మహాత్మాగాంధీ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి ఎస్ సురేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వీరేంద్ర, పేదలకు సేవ చేస్తున్న శిబిర నిర్వాహకులు రక్త కేంద్రం సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ అభినందించారు.

బక్రీద్ పండుగ వేళ పరిశుభ్రతను పాటించాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

బక్రీదు పండుగ సందర్భంగా ఖుర్బానీ (పశువును బలివ్వడం) చేసేవారు పరిశుభ్రతను పాటించాలని జమాఅతె ఇస్లామీహింద్ సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ ముబష్షిర్ అహ్మద్ ముస్లింలకు విజ్ఞప్తి చేశారు. ఖుర్బానీ చేసే ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటించాలని, ప్రజలు తిరిగే మార్గాల్లో, వీధుల్లో ఖుర్బానీ చేయరాదని సూచించారు. వధించిన జంతువు వ్యర్థాలను మట్టిలో పూడ్చిపెట్టాలన్నారు. ప్రభుత్వం నిషేధించిన పశువులను వధించవద్దన్నారు. సామరస్యంగా పండుగను ఆచరిస్తూ, పరిశుభ్రత పాటించాలని కోరారు.

హెలెన్ కెల్లర్ విగ్రహావిష్కరణ, జయంతి వేడుకలు నిర్వహించాలి

- డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ కన్వీనర్‌లు వల్లభనేని ప్రసాద్, వెంకటేష్ గౌడ్, భారతి
- వికలాంగుల వృద్ధుల ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ కమిషనర్ డైరెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-ముషీరాబాద్

హెలెన్ కెల్లర్ విగ్రహావిష్కరణ గావించి జయంతి వేడుకలు నిర్వహించాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ కన్వీనర్‌లు వల్లభనేని ప్రసాద్, వెంకటేష్ గౌడ్, భారతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం వికలాంగుల వృద్ధుల ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ కమిషనర్ డైరెక్టర్‌ను తన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేషనల్ కన్వీనర్లు మాట్లాడుతూ జూన్ 27న హెలెన్ కెల్లర్ జయంతి ఉత్సవాలు ప్రతి సంవత్సరం డీఎస్‌డీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాటుకు, జయంతి ఉత్సవాలు నిర్వహించుటకు ప్రభుత్వ అధికారులు 2023 జూన్ నెలలో వికలాంగుల సంక్షేమ భవనంలో సంఘాలు కలసి సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మలక్‌పేట్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు పూర్తిచేసి రాష్ట్ర ప్రభుత్వం జయంతి ఉత్సవాల సందర్భంగా విగ్రహావిష్కరణ గావించాలని కోరారు. దానికి సహకరించాలని కమిషనర్ కు వినతిపత్రం అందజేశామని తెలిపారు.

జీహెచ్ఎంసీ పరిధిని పెంచే ప్రతిపాదికను వెన్కకి తీసుకోవాలి

- బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిని పెంచే ప్రతిపాదనను బీజేపీ వ్యతిరేకిస్తుం దని, తద్వారా రంగారెడ్డి జిల్లా ఉనికి దెబ్బతినే ప్రమాదం పొంచి ఉందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మల్లారెడ్డిలు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 21 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్స్ జీహెచ్ఎంసీ విలీనం చేయాలనీ చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిని పెంచాలనే ప్రభుత్వ ప్రతిపాదనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరిస్తే హైదరాబాద్ చుట్టూ ఉన్న మల్కాజిగిరి, మేడ్చెల్ జిల్లాలో అభివృద్ధి కుంటుపడుతుందని వారు పేర్కొన్నారు. చెరువులు, కుంటలు కబ్జాలకు గురైయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసే ముందు తాము వ్యతిరేకించామని తెలిపారు. ప్రభుత్వం పన్నులు వసూలు చేసేందుకు, మజ్లిస్‌ను సంతృప్తి పరిచేందుకు ఈ నిర్ణయం తీసుకుందని వారు ఆరోపించారు. ఈ నిర్ణయం రాజకీయ కోణం మాత్రమే అన్నారు.గతంలో జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసి హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేసి హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని చెప్పారని వారు విమర్శించారు. జీహెచ్ఎంసీల విలీనం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీని విస్తరించే మానుకోవాలని లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలని కలుపుకుని అడ్డుకుంటామని, దీంతో పాటు లీగల్‌గా ఎదుర్కొంటా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర్, పగడాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో న్యాయవ్యవస్థపై అవగాహన పెంచేందుకు కృషి చేస్తా..

- టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ కె. భాను చందర్



నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రజల్లో న్యాయవ్యవస్థపై అవగాహన పెంచేందుకు కృషి చేస్తామని టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ కె. భాను చందర్ అన్నారు. గత కొన్నేళ్లుగా న్యాయ వాదిగా కొనసాగు తున్న ఆయన టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర లీగల్ సెల్ చైర్మెన్ పొన్నం కే. భానుచందర్ అశోక్ గౌడ్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. న్యాయవాదులకు, ప్రభుత్వా నికి వారధిగా ఉంటామన్నారు. ప్రజల్లో న్యాయవ్య వస్థపై నమ్మకం కల్పించేలా అవగాహన పెంచేందు కు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లీగల్ సెల్ చైర్మన్ అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

'జూ' లో ఏడు జాతుల జంతువుల దత్తత..



నవతెలంగాణ-ధూల్‌పేట్

నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఏడు జాతుల జంతువులను జంతు ప్రేమికుడు యువన్ ఎస్ హిరేమత్ తన 7వ పుట్టినరోజు సందర్భంగా ఆఫ్రికన్ సింహరాశి (అదిష్ఠ), గ్రేట్ ఇండియన్ వన్ హార్న్ రైనోసిరోస్ (నంద), మొసలి, గుడ్లగూబ, ఉష్ట్రపక్షి, తోడేలు, సింహం తోక గల మకాక్ అనే 7 జాతుల జంతువులను దత్తత తీసుకున్నాడు. ఈ సందర్భంగా జూ డైరెక్టర్, క్యూరేటర్ మాట్లాడుతూ.. జూలోని వన్యప్రాణుల సంక్షేమానికి జన్మదిన వేడుక బెంచ్‌మార్క్‌గా ఉంటుందన్నారు. ఒక నెల యువన్ ఎస్ హిరేమత్ తన తల్లిదండ్రుల నుండి ప్రేరణ పొందిన తరువాత జూలోని జంతువులను దత్తత తీసుకోవడానికి గొప్ప సంజ్ఞను చూపించాడన్నారు. 7 జాతుల జంతువులను దత్తత తీసుకున్నందుకు అభినందనలు తెలిపారు. రూ.75వేల చెక్కును జూ డైరెక్టర్, క్యూరేటర్ జంతు ప్రదర్శనశాలలోని 7 జాతుల జంతువుల దత్తత, సంక్షేమం కోసం అందజేశారు. ఈ సందర్భంగా జూ అధికారులతో యువన్ ఎస్ హిరేమత్ మాట్లాడుతూ.. నా తల్లిదండ్రులు ఇద్దరూ వన్యప్రాణులు, జంతు ప్రేమికులు కావడంతో తన తల్లిదండ్రుల నుంచి ప్రేరణ పొందానని తెలిపారు. జంతు వుల సంక్షేమం కోసం డబ్బును ఖర్చు చేయమని తల్లిదండ్రు లను అభ్యర్థించవచ్చని పేర్కొన్నారు. జూ పార్క్ యాజ మాన్యం జంతు దత్తత పథకం అద్భుతమైన అవకాశాన్ని అందించినందుకు యువన్ కృతజ్ఞతలు తెలిపారు, ఇక్కడ వారు తమకు నచ్చిన, కాలానికి చెందిన అడవి జంతువుల ను దత్తత తీసుకోవచ్చునని, నా ఎంపిక ప్రకారం నేను ఈ జంతువులన్నింటినీ దత్తత తీసుకున్నానన్నారు. నా 7వ పుట్టినరోజున నేను 7 జంతువులను దత్తత తీసుకున్నందుకు చాలా గర్వంగా భావిస్తున్నాను.



మ్యాన్ హెూళ్లు తెరిస్తే కఠిన చర్యలు

- గౌలిగూడ జలమండలి మేనేజర్ బి.సందీప్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గౌలిగూడ జలమండలి పరిధిలోని రహదారులు, ఇతర ప్రాంతాల్లో ఉన్న మ్యాన్ హెూళ్లు తెరిస్తే వాటర్ బోర్డు యాక్టు ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గౌలిగూడ జలమండలి మేనేజర్ బి.సందీప్ కుమార్ అన్నారు. శుక్రవారం అఫ్జల్ గంజ్‌లోని జలమండలి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జలమండలి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ జలమండలి పరిధిలో వెయ్యి పైచిలుకు మ్యాన్ హెూళ్లలు ఉన్నాయన్నారు. లోతైన మ్యాన్ హెూళ్లతో పాటు మ్యాన్‌హెూళ్లపై ఇప్పటికే సేఫ్టీ గ్రిల్స్ బిగించామని తెలిపారు. ప్రధాన రహదారుల్లో ఉన్న వాటిని కవర్స్‌తో సీల్ చేసి చేస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి రక్షణ పరికరాలు అందించమని చెప్పారు.వర్ష కాలంలో ఆయా ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండి తమ సిబ్బంది పనిచేస్తారన్నారు. నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక ఫోకస్ పెడతామన్నారు. ఎయిర్ టెక్ మిషన్లు సైతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మ్యాన్‌హెూళ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి సీవర్ ఇన్ స్పెక్టర్, సీవరేజీ సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు. ఎవరైనా ప్రజలు తమకు సమాచారం ఇవ్వకుండా మాన్ హెూళ్లు ఓపెన్ చేయరాదని సూచించారు. ఎక్కడైనా హెూళ్లు మూత ధ్వంసమైనా, తెరిచి ఉంచినట్లు గమనించినా లేదా ఇతర సమస్యలు ఉంటే జలమండలి కార్యాలయాల్లో నేరుగా సంప్రదించవచ్చునని ప్రజలకు సూచించారు.

మాహబుబియా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మహబూబియా ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు హెచ్ఎం సుధారాణి ఆధ్వర్యంలో అస్సరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత విద్యాభ్యాసం చేయించారు. అనంతరం హెచ్ఎం సుధారాణి మాట్లాడుతూ.. విద్య చేత వినయం జ్ఞానం వస్తుందన్నారు. సమాజంలో విద్య ద్వారానే గౌరవం లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ పాఠశాలలో అడ్మిషన్లు గణనీయంగా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం కిరణ్మయి, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు కల్పణ, సరోజా,వసుంధర,భవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ డా.కె.లక్ష్మణ్‌ను కలసిన డా.వెన్న ఈశ్వరప్ప



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత భారత్ లక్ష్య సాధనకు మద్దతుగా ప్రజా ఆశీర్వాదంతో లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అధిక స్థానాల్లో విజయదుందుభి మోగించిన సందర్భంగా బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కే.లక్ష్మణ్ ను బీజేపీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. ఓబీసీ మోర్చా సామాజిక సమ్మేళనాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యాన్ని నింపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డీకే.అరుణ విజయంలో కీలక పాత్ర పోషించిన సందర్భంగా డా.వెన్న ఈశ్వరప్పను డా. కే.లక్షణ్ అభినందించారు. తనపై నమ్మకంతో పార్లమెంటు ఎన్నికల్లో జోనల్ ఇన్‌చార్జీగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, డా.కె.లక్ష్మణ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనంద్ గౌడ్‌కు కృత్షతలు తెలిపారు. తనతో పాటు కలసి పోరాట స్పూర్తితో పనిచేసిన కో-ఆర్డినేటర్లు, జిల్లాల అధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



అతి చిన్న వయసులో సెంట్రల్ మినిస్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తెలుగు దేశం పార్టీ పార్లమెంటు సభ్యులు కింజరపు రామ్మోహన్ నాయుడుని రాజీవ్ గాంధీ భవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కల్వకుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బాదెపల్లి రాజు గౌడ్..

నవతెలంగాణ-ధూల్‌పేట్

మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు



నవతెలంగాణ-ముషీరాబాద్

బలహీన వర్గాలకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.రాజ్ కుమార్ అన్నారు. బీసీ కులానికి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ బూడిద రవాణాలో అనేక అవినీతి అక్రమాలు పాల్పడినట్లు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో ఈ బూడిద రవాణాలో అక్రమాలు జరగలేదా అప్పుడు జరిగిన విషయాలు గుర్తుకు రాలేదా కేవలం బీసీ నాయకుడు మంత్రిగా ఉన్నప్పుడు ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి ఆరోపణలు పాల్పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీసీ సంఘాల పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

అక్షర యోధుడిగా రామోజీరావు పేరు చిరస్మరణీయం

- రామోజీరావు సంతాప సభలో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

అక్షర యోధుడిగా రామోజీరావు పేరు చిరస్మరణీయంగా ఉండిపోతుందని ఆయన లేని లోటు తీర్చలేనిదని రామోజీరావు నివాళి సభలో వక్తలు తెలిపారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో పలువురు వక్తలు హాజరై రామోజీరావుకు ఘన నివాళులర్పించారు. ఈ నివాళి సభలో కవయిత్రి అత్తులూరి విజయలక్ష్మి మాట్లాడుతూ నిలువెత్తు సేవకు నిదర్శనం రామోజీరావు అని తెలిపారు. సినీ రంగానికైనా ఏ పరిశ్రమ కైనా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతి కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుకు వెలుగులద్దిన అక్షరమాలి భాషాభివృద్ధికి దిక్సూచి, పత్రికా రంగంలో రామోజీరావు చరిత్రను సృష్టించారు. విప్లవాత్మక మార్పులతో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. సాంస్కృతిక సాహిత్యానికి నిలువెత్తు గా నిలిచారని ఆయన లేని లోటు తీర్చలేనిదని అక్షర యోధుడిగా రామోజీరావు పేరు చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో లేఖిని రచయిత్రులు వేదిక అధ్యక్ష కార్యదర్శులు సరస్వతి, మణి, వర్షమని, టీపీఎస్కే నాయకులు మహేష్ దుర్గే, సీఐటీయూ నాయకులు రాములు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వ విద్యాలయాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా శుక్రవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డితో కలిసి ఎమ్మెల్యే దానం నాగేందర్ విద్యార్థులకు పుస్తకాలు బట్టలు పంపిణీ చేశారు.

ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా సుగంధిని



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి జనరల్ మేనేజర్ ఏజే సుగంధిని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆమెకు అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.జి.నిర్మల ధృవపత్రాన్ని అందజేశారు. సభ్యులంతా ఆమెను ఏకగ్రీకవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. వచ్చే మూడేండ్ల కాలానికి ఆమె ఈ పదవిలో కొనసాగనున్నట్టు నిర్మల వెల్లడించారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేసినందుకు సుగంధిని సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను వమ్ముచేయకుండా శాయశక్తులుగా కృషి చేస్తానన్నారు.



గ్రూప్ 2, 3 ఉద్యోగాలు పెంచాలి

- టీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ నాయక్

నవతెలంగాణ-ఓయూ

గ్రూప్ 2, 3 ఉద్యోగాలు పెంచాలని తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ నాయక్ కోరారు. శుక్రవారం నిరుద్యోగులు గ్రూప్ 2,3 అభ్యర్థుల తరపున ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ఆయన కలిసి ఉద్యోగాల గురించి వివరించి వినతి పత్రం అందజేశారు. తెలంగాణలోని గ్రూప్ 2 లో 1500 ఉద్యోగాలు పెంచాలని, గ్రూప్ 3లో 2500 ఉద్యోగాలు పెంచాలని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ దృష్టి కి తీసుకు వెళ్లారు. అలాగే గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:100 ఇవ్వాలని కోరారు. దీనిపైన ప్రవీణ్ కుమార్ సానుకూలంగా స్పందించి తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ తరపున విజయ్ నాయక్, అర్జున్, మహిళా ఆస్పిరెంట్ మడకం మిత్ర, దామోదర్ పాల్గొన్నారు.

బీసీలకు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

- రాహుల్ గాంధీకి జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి



నవతెలంగాణ-ఓయూ

జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి బీసీలకు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీకి శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ లేఖ రాసి మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేసినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ గెలుపు గుర్రాల పేరుతో గతంలో జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం చేశారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఓసి ముఖ్యమంత్రిని నియమించారని, ఎస్సీని ఉప ముఖ్యమంత్రిగా నియమించారని, కావున సామాజిక న్యాయం పాటించి బీసీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ సంక్షేమ సంఘం ద్వారా బీసీలకు అధ్యక్ష పదవి ఖచ్చితంగా ఇవ్వాల్సిందేనని విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్నారు.



అడ్డగుట్టలో బడిబాట

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజగవర్గం అడ్డగుట్ట డివిజన్‌లో బడిబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి, స్కూల్ యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలను అందజేశారు.ఈ కార్యకమంలో కాంగ్రెస్ నేతలు గంట రాజు సాగర్, నాగభూషణం, జాఫర్, కొమరమ్మ, అనంత కష్టారావు, భూపతి హరి, మంద ప్రభాకర్ లీగల్ నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

'వీసీల నియామకంలో జాప్యం తగదు'



నవతెలంగాణ-ఓయూ

వీసీల నియామకంలో జాప్యం తగదని ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ పృథ్వి తేజ అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల ఇన్‌చార్జిల వీసీల పదవీ కాలం ముగియడానికి వస్తున్నా ఇప్పటి వరకు సెర్చ్ కమిటీల మీటింగ్ జరగకపోవడన్ని నిరసిస్తూ శుక్రవారం ఆయన మాట్లాడారు. ఇన్‌చార్జి వీసీల పదవీ కాలం సైతం ముగియడానికి వచ్చిం దని.. అయినా ఇప్పటి వరకు కనీసం సెర్చ్ కమిటీల మీటింగ్ జరగకపోవడం విడ్డూరం అన్నారు. గత ప్రభుత్వం లాగే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూని వర్సిటీల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని ధ్వజమెత్తారు.గతంలో యూనివర్సిటీ వీసీ పదవీ కాలం ముగియకముందే సెర్చ్ కమిటీ వేసి నూతన వీసీల ఎంపిక జరిపేవారు కానీ ఇప్పటి ప్రభుత్వాలు మాత్రం వీసీల నియా మకంలో జాప్యం చేసి యూనివర్సిటీలను అంధకారంలోకి నెడుతున్నాయని విమర్శించారు. వెంటనే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూనివర్సిటీల కేంద్రంగా ఉద్యమానికి సైతం వెనకడం అని హెచ్చరించారు.



'ఆనంద్‌రావుకు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌గా అవకాశం ఇవ్వండి'

నవతెలంగాణ-ఓయూ

అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆనంద్ రావుకు జాయింట్ ఫుడ్ కంట్రోలర్‌గా పదోన్నతి కల్పించాలని మంత్రి దామోదర రాజనర్సింహను గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు కోరారు. శుక్రవారం మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రిని వారు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ ఐపీఎం నారాయణగూడ లో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గా విధులు నిర్వహిస్తున్న ఆనంద్ రావుకు అన్ని అర్హతలు ఉన్నా పదోన్నతి కల్పించడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం జీవో నెంబర్ 106ను అమలు చేయాలని, ఐపీఎంలో ఆంధ్రప్రదేశ్‌కు చెంది తెలంగాణలో పనిచేస్తున్న వారికి ప్రమోషన్స్ ఇవ్వకూడదని గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసినా దాన్ని పట్టించుకోలేదన్నారు. దానిపై కూడా విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ వాస్తవాలను తెలుసుకొని అన్యాయం జరిగితే వారికి ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్ పాల్గొన్నారు.

బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు కార్మికులకు
జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

- లేకుంటే కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు
- సీఐటీయూ నగర అధ్యక్షులు కుమారస్వామి



నవతెలంగాణ-సిటీబ్యూరో

బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు(హెచ్ఎండీఏ) పరిధిలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. శుక్రవారం బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు కార్యాలయం వద్ద బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు (హెచ్ఎండీఏ) కాంట్రాక్టు హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఓఎస్‌డీ చంద్రారెడ్డికి సీఐటీయూ ప్రతినిధుల బృందం వినతిపత్రం సమర్పించింది. అనంతరం సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి మాట్లాడుతూ బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు(హెచ్ఎండీఏ) పరిధిలోని సంజీవయ్య పార్క్, నెక్లెస్ రోడ్డు, ఎన్టీఆర్ గార్డెన్, లుంబిని పార్క్, ట్యాంక్‌బండ్ ప్రాంతాల్లో పనిచేసే హౌస్ కీపింగ్ కార్మికులకు 2023 జనవరి నెల వరకు జీవో నంబర్ 60 ప్రకారం 15,600(13600 చేతికి) రూపాయల వేతనాన్ని హెచ్ఎండిఏ కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా చెల్లించిందని తెలిపారు. అయితే 2023 ఫిబ్రవరి నెల వేతనం మాత్రం రూ.9,300లకు తగ్గించి ఇచ్చిందన్నారు. కార్మికుల వేతనాల్లో ఇంత భారీ కోత సరైనది కాదని ఆయన మండిపడ్డారు. కార్మికులకు జీవో 60 ప్రకారం వెంటనే వేతనాలు చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో కార్మికులంతా ఆందోళన కార్యక్రమాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని కుమారస్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు(హెచ్ఎండీఏ) కాంట్రాక్టు హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుమిత్ర, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, యూనియన్ నాయకులు ఊర్మిళ, స్వప్న, శివ, తాహెర బేగం, అనిత తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50శాతం రాయితీ ఇవ్వాలి

- డీఈవోకు హెచ్‌యూజే- టీడబ్ల్యూజేఎఫ్ వినతి
- ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో రోహిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ స్కూళ్లలో 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణీని హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది. దీనికి స్పందించిన డీఈవో.. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలని మేనేజ్‌మెంట్లకు ఆదేశాలు జారీచేసింది. ఈ సందర్భంగా డీఈవోకు హెచ్‌యూజే ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఫీజు రాయితీ ఉత్తర్వులను మేనేజ్‌మెంట్లు అమలు చేసేలా చూడాలని డీఈవోను వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యూజే వైస్ ప్రెసిడెంట్ రమేష్, జాయిం ట్ సెక్రటరీ మాధవరెడ్డి, ప్రతినిధులు ప్రేమ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా హామీలను నెరవేరుస్తాం

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్
- 'డబుల్' ఇండ్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 2 పరిధిలోని రసూల్ పూర సిల్వర్ కంపెనీ నారాయణ జోపిడి ప్రాంతంలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులను శుక్రవారం వారు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సహకారంతో పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు కేటాయింపులు చేస్తాం అన్నారు. తనపై నమ్మకంతో గెలిపించినందుకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యలు తీరుస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బద్రి యాదవ్ నయీం, మల్లేష్, ,సంతోష్ యాదవ్, రమేష్,. నగేష్, రాజు, ప్రభాకర్,నరసయ్య, సుధాకర్, వెంకటేష్, బాలాజ్, గోపి, యాదగిరి, నయీం, వహబ్, జరియాన, షమ్మి నాసర్, తదితరులు పాల్గొన్నారు



పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే శ్రీ గణేష్ రసూల్ పుర పోలీస్ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న పై కప్పును చూసి సంబంధిత అధికారితో, కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ నాణ్యమైన పనులను చేపట్టాలని కోరారు. పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసురరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్రి యాదవ్, నయీం, మల్లేష్, యాదగిరి, సంతోష్ యాదవ్, గఫార్,చాంద్,భాష,సలీం, వహబ్ తదితరులు పాల్గొన్నారు

పాఠశాలల ఫీజుల దోపిడీ నియంత్రించాలి



- సర్కారు బడులను బలోపేతం చేయాలి
- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ

ప్రయివేటు పాఠశాలల ఫీజుల దోపిడీ నియంత్రించాలని, సర్కారు బడులను బలోపేతం చేయాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సీపీఐ సికింద్రాబాద్ ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నఫీస్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలు ఫీజుల పేరుతో విచ్చలవిడి దోపిడి కొనసాగిస్తున్నా విద్యాశాఖ అధికారులు అటువైపు చూడకుండా దోపిడికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.సర్కార్ బడులను బలోపేతం చేయాలని, విద్యకు రాష్ట్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18 నుంచి 26 వరకు 'ప్రభుత్వ బడుల పరిశీలన' కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రయివేటు వ్యవస్థలకు కార్పెట్ పరిచిందని తెలిపారు. దీంతో 10 ఏండ్లలో తెలంగాణలో ప్రభుత్వ విద్య పూర్తిగా భ్రష్టు పట్టిందని, కావున కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సర్కార్ బడులను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ బడులలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమరెల్లి బాబు, గౌరీ నాగరాజ్, యాకోబ్, సయ్యద్ గౌస్, హుస్సేన్, వెంకట్, పాల్గొన్నారు.

రూ. 1000 కోట్ల ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి



- ప్రభుత్వానికి తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి

నవతెలంగాణ-బంజారాహిల్స్

రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండల పరిధిలో అన్యాక్రాంతమవుతున్న రూ. వెయ్యి కోట్ల విలువైన భూమిని పరిరక్షించాలని ప్రభుత్వాన్నితెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ కోరింది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ అధ్యక్షులు గోర శ్యామ్ సుందర్ గౌడ్,ప్రతినిధి హరిత్ రూడలు మాట్లాడారు. సరూర్‌నగర్ మండలం బహదూర్ గ్రామం, సర్వే నెంబర్ 49/13లో గల ప్రభుత్వ భూమిని ఓ ఫార్మా సంస్థ ఓ భారీ నిర్మాణ సంస్థతోపాటు ఇతర సంస్థలకు విక్రయించిందని ఆరోపించారు. కాగా సదరు భూమిపై సిరీస్ సంస్థకు ఎలాంటి యాజమాన్య హక్కులు లేకున్నా పది ఎకరాల భూమిని వారిదిగా చూపించి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపడంతో పాటు కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు.కబ్జా చేయడమే కాక సదరు భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని, సదరు భూమి రిజిస్ట్రేషన్ కు సహకరించిన తహసీల్దార్ జిల్లా కలెక్టర్, సబ్ రిజిస్ట్రార్ తదితర ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. ప్రభుత్వ స్పందించకుంటే అతి విలువైన భూములు అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇప్పటికే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అవకాశం ఇస్తే ముఖ్యమంత్రిని కలిసి విన్నవిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామాచారి,ధనుంజయ్ గౌడ్, గంగాధర్,నాగభూషణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడదాం




- ఏఐఎస్‌ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య

నవతెలంగాణ-ఓయూ

ప్రపంచ విప్లవకారుడు ఎర్నెస్టో చేగువేరా స్ఫూర్తితో పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడదామని ఏఐఎస్‌ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య పిలుపునిచ్చారు. చేగువేరా 96వ, జన్మదినాన్ని ఏఐఎస్‌ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నెల్లి సత్య మాట్లాడుతూ. "ఎర్నెస్టో చేగువేరా వైద్య విద్య పూర్తి చేసిన తర్వాత దక్షిణ అమెరికా దేశాల అంతట పర్యటించారు. ఆ క్రమంలో ఆయా దేశాలలో పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలను చూసి ఆయన చెల్లించి పోయారు. వీటన్నిటికీ కారణం అమెరికా సామ్రాజ్యవాదమే అని గుర్తించి దానికి వ్యతిరేకంగా పోరాటం చేసి, ఫెడరల్ క్యాస్ట్రో తో కలిసి క్యూబా దేశ విముక్తి పోరాటంలో ముఖ్య భూమిక పోషించారు. 1967 సంవత్సరం అక్టోబర్ 9న బొలీవియా దేశాన్ని సామ్రాజ్యవాదుల నుంచి విముక్తి కోసం వెళ్లి అక్కడే అమెరికా సీఐఏ ఏజెంట్ల చేతిలో హత్యకు గురయ్యారు. చేగువేరా మరణించిన తర్వాత అమెరికా సామ్రాజ్యవాదం నానాటికి విస్తరిస్తున్నదని చేగువేరా స్ఫూర్తితో దానికి వ్యతిరేకంగా పోరాడుతూ అసమానతలు లేని సమ సమాజం నిర్మాణానికి కృషి చేయాలి. పాలస్తిన ప్రజలపై ఇజ్రాయిల్ దేశం దాడి వెనుకాల అమెరికా సామ్రాజ్యవాదమే దాగి ఉంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పాలస్తీన ప్రజలకు యావత్ ప్రజానికం అండగా నిలబడాలి' అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌ఎ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌ఎం శ్రీకాంత్ ఏఐఎస్‌ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి భగత్, శ్రీకాంత్ నాగరాజ్ రాఘవేందర్ సంతోష్ పాల్గొన్నారు.

'పాత పింఛన్, సీపీఎస్ అమలు చేయాలి'



నవతెలంగాణ-ఓయూ

పాత పింఛన్, కంట్రిబ్యూటరీ పింఛన్ స్కీమ్ (సీపీఎస్) ను అమలు చేయాలని ఓయూ ఎన్‌జీఓఎస్ అధ్యక్షుడు బియాని.జ్ఞానేశ్వర్ కోరారు. శుక్రవారం ఓయూ నాన్ టీచింగ్ హోంలో జరిగిన ఎన్‌జీఓఎస్ స్టాఫ్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో అయిన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2001 నుండి 2004వరకు నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం, సెప్టెంబర్ 2004 నుండి నియమితులైన ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను అమలు చేయాలని అన్నారు. ఓయూ పాలక మండలిలో బోధనేతర సిబ్బందికి సభ్యులుగా అవకాశం కల్పించాలని, యూనివర్సిటీ చట్టాల ప్రకారం అడ్మినిస్ట్రేటివ్ పదవుల్లో పూర్తిస్థాయిలో నాన్ టీచింగ్ సిబ్బందితోనే భర్తీ చేయాలని, పదోన్నతులు కల్పించాలని జ్ఞానేశ్వర్ డిమాండ్ చేశారు. డైరెక్టర్లుగా కొనసాగుతున్న ఫ్యాకల్టీని పదవులను తొలగించి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌కు అవకాశాలు ఇవ్వాలని, పరిపాలన సజావుగా జరగాలంటే యూనివర్సిటీలలో అవినీతి రహిత పరిపాలన రావాలంటే బాధ్యులైన బోధనేతర సిబ్బందితోనే అదే సాధ్యపడుతుందని దీమా వ్యక్తం చేశారు. ఆరోగ్య కార్డులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు యూనివర్సిటీ ఉద్యోగులకు కూడా ఈ హెచ్ ఎస్ ఆరోగ్య కార్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు వెంటనే పూర్తిస్థాయిలో వైస్ చాన్సలర్లను నియమించాలని విశ్వవిద్యాలయాల పైన రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష సమావేశం నిర్వహించాలని, ఉద్యోగ సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు భీమయ్య,ఉపాధ్యక్షులు శంకరయ్య ,భూమా రావు, యూసుఫ్, శంకర్ నాయక్ ,హైమావతి సుధా, ప్రీతితివారి ,వరలక్ష్మి ,అపర్ణ, వీరేందర్, సురేష్, వినయ్, సతీష్,ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తలసాని శంకర్‌కు పలువురు నివాళ్లు



నవతెలంగాణ-బేగంపేట్

తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన 5 రోజుల కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీమంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ అల్లం నారాయణ, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, పలువురు ప్రముఖులు శంకర్ హాజరై శంకర్ యాదవ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.బీఆర్‌ఎస్ యువనాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్, కాంగ్రెస్



నాయకులు నవీన్ యాదవ్, శంకర్ యాదవ్ సోదరులు మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, స్కైలాబ్ యాదవ్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | జూన్ 15, 2024 | www.navatelangana.com

సంధ్య థియేటర్‌లో హీరో సుధీర్ బాబు సందడి



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య 35 ఎంఎం థియేటర్‌లో హీరో సుధీర్ బాబు నటించిన హరోం హర సినిమా భారీ ఎత్తున రిలీజ్ అయిన సందర్భంగా శుక్రవారం ప్రేక్షకులతో కలిసి సినిమాను చూశారు. హీరో సుధీర్ బాబు, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు దిండి రాంబాబు, తమ అభిమాన హీరోని చూడడానికి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

బాలాపూర్‌లో దారుణ హత్య..

నవతెలంగాణ, బడంగ్‌పేట్

రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాయల్ కాలనీలో సయ్యద్ సమీర్ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారు. శుక్రవారం ఇన్‌స్పెక్టర్ భూపతి తెలిపిన వివరాల ప్రకారం చెంపాపేట్ బాబానగర్‌కు చెందిన సయ్యద్ సమీర్‌ను రాయల్ కాలనీ వద్ద తల్వార్‌తో గుర్తుతెలియని దుండగులు దారుణ హత్య చేశారు. డెకరేషన్ వర్క్ చేసే సమీర్ రాయల్ కాలనీ నుండి ఇంటికి వస్తుండగా హత్య జరిగినట్టు అనుమానిస్తున్నట్టు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న బాలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలను సేకరిస్తున్నట్టు చెప్పారు. హత్య జరిగిన ప్రదేశంలో చాలా మంది వ్యక్తులు గాంజా సేవించి తరుచు గొడవలకు దిగుతుంటారని ఈ హత్యకు కారణం అదే అయి ఉండవచ్చని స్థానికుల అనుమానం వ్యక్తం చేశారు. సమీర్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చరికి తరలించినట్టు ఇన్‌స్పెక్టర్ భూపతి తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక పోలీసు బృందాని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

మాన్సూన్‌కు సంసిద్ధం

- ప్రాజెక్టులల్లోకి చేరుతున్న నీరు
- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జలమండలి చర్యలు
- ప్రతి డివిజన్‌లో కంట్రోల్ రూం
- రాత్రి సమయాల్లోనూ పనిచేయనున్న ఏయిర్ టెక్ మిషన్లు
- డిసెంబర్‌లోగా ఎస్టీపీల ప్రారంభం
- మరో 39 ఎస్టీపీలకు ప్రతిపాదనలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మాన్సూన్‌కు జలమండలి సంసిద్ధమైంది. గ్రేటర్ వాసులకు తాగునీటిని అందిస్తున్న జలమండలి వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదలతో నగర వాసులకు ఎలాంటి ఇబ్బందులు, నష్టం వాటిల్లకుండా ముందస్తు ప్రణాళికలను రూపొందించారు. ముఖ్యంగా నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగినంత నీరును అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంది. వరద ముంపుతో ఎదుర య్యే ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి వర్షాకాలంలో గ్రేటర్ హైదరాబాద్‌లో వరద నీరు నగరాన్ని అతలాకుతలం చేస్తున్న విషయం తెలిసిందే. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకున్న జలమండలి అధికారులు తాగునీటిలో మురుగు రాకుండా ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా తగు మోతాదులో క్లోరిన్ శాతం ఉండేలా క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేశారు. శాంపిల్ కలెక్షన్, పరీక్షల్లోనూ జాగ్రత్త వహించాలని సూచించారు. నగరవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 4000లకుపైగా వాటర్ శాంపిల్స్‌లను సేకరించారు.

ప్రమాదాల నివారణకు చర్యలు...
కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ

గ్రేటర్‌లో హైదరాబాద్‌లో దాదాపు 5,76000ల మ్యాన్‌హోల్స్ ఉన్నాయి. అందులో 39, 670 ఎక్కువలోతు (డీప్) కలిగిన మ్యాన్‌హోల్స్ ఉన్నాయి. ప్రతిసారీ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు మ్యాన్‌హోల్స్ ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కొన్నిసార్లు ప్రజలు మ్యాన్‌హోల్స్‌లో పడి ప్రమాదాలకు గురైన సంఘటనలు న్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు జలమండలి అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. మూతలు లేని మ్యాన్‌హోల్స్, ధ్వంసమైన మ్యాన్ హోల్స్‌ను సరిచేస్తున్నారు. డివిజన్ల వారీగా వాటర్ లాగింగ్, స్టాగ్నింగ్ పాయింట్లను గుర్తించి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టారు. హెచ్చరిక బోర్డులు, డీప్ మ్యాన్ హోల్స్‌కు గ్రిల్స్ ఏర్పాటుతో పాటు రెడ్ కలర్ వేస్తున్నారు. ప్రమాదాలను, వరద ముంపును నివారించేందుకు ప్రతి డివిజన్‌లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేస్తున్నారు. జలమండలితోపాటు జీహెచ్ఎంసీ, పోలీస్ కమిషనరేట్‌లోని కమాండ్ కంట్రోల్ నుంచి సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షనున్నారు. రోడ్లు, గల్లీలో సైతం ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ శాఖకు చెందిన సీసీకెమెరాల వినియోగంపై పోలీస్‌శాఖకు ఏండీ సుదర్శన్‌రెడ్డి ఓ లేఖ పంపినట్టు తెలిసింది.

మళ్లీ అలాంటి పరిస్థితులు తలెత్తకుండా...

గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుడడంతో గోదావరి, కృష్ణా, జూరాల తదితర ప్రాజెక్టుల్లోకి వరద నీదరు వస్తోంది. దాంతో నగరవాసుల నీటి కష్టాలు తీరినట్టుయింది. నగరవా సులకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా కావాల్సినంత నీటిని సరఫరా చేస్తున్నారు. అవసర మైతే పంపుల ద్వారా నీటిని తరలించేందుకు చర్యలు పూర్తి చేశారు. ఇదిలావుండగా ఈ వేసవిలో భూగర్భ జలాలు అడుగంటిపోవడం, కొన్ని ప్రాంతాల ల్లో బోర్‌వెల్స్ ఎండిపోవడంతో నగరంలో వాటర్ ట్యాంకర్ల డిమాండ్ పెరిగింది. దాదాపుగా 39 వేలకు పైగా కుటుంబాలు అధికంగా వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకున్నారు. జలమండలి దాదాపు 7లక్షల ట్రిప్‌ల్లో నీటిని సరఫరా చేసింది. దాంతో ఆయా ప్రాంతాల్లో మళ్లీ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు జలమండలి ఇంకుడు గుంతల సర్వే చేపట్టింది. దాదాపు 5000 లకుపైగా కుటుంబాల్లో ఇంకుడు గుంతల నిర్మాణంపై సర్వే చేశారు. ఫలితంగా మూడు వేలకుపైగా కుటుంబా ల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకున్నారు. మిగితా వారు కూడా ఇంకుడు గుంతలను నిర్మించుకునేలా సలహాలు, సూచనలు చేశారు.

సమన్వయంతో ముందుకు : ఏండీ

వర్షాకాలం నేపథ్యంలో నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జలమండలి ఏండీ సుదర్శన్ రెడ్డి సమ స్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న ఏండీ సిబ్బందిని, అధికారులను ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తున్నారు. కలుషిత నీటిపై వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. డయాల్ యూవర్ ఏండీ, ప్రజావాణి, సోషల్ మీడియాల్లో వచ్చే ఫిర్యాదులపైనా దష్టి సారించాలన్నారు. శుక్రవారం జలమండలిలో విలేఖరులతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఏండీతోపాటు ఇడీ డాక్టర్ సత్య నారాయణ, రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలి పారు. 125 వాటర్ లాగిన్ లొకేషన్స్ గుర్తించామని, పలు ప్రాంతాల్లో సమస్యలను శాశ్వతంగా పరిష్కరించామన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రతి డివిజన్‌లో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించామని, రాత్రి సమయాల్లో (225 మిషన్లు) సైతం మీనీ, బిగ్ ఏయిర్‌టెక్ మిషన్లు పని చేసే విధంగా ఆదేశాలిచ్చామన్నారు.

పాత ఎస్టీపీలు డిసెంబర్‌కల్లా పూర్తి...
కొత్తగా మరో 39 ఎస్టీపీలకు ప్రతిపాదనలు


హైదరాబాద్ అర్బన్ ఆగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 ఏంఎల్‌డీ మురుగు నీరు ఉత్పన్నమవుతోంది. ఇది జీహెచ్ఎంసీ ప్రాంతంలో 1650 ఏంఎల్‌డీ ఉంది. రోజూ ఉత్పన్నమయ్యే మురుగు నీటిని వంద శాతం శుద్ధి చేసే లక్ష్యంతో ఎస్టీపీలకు శ్రీకారం చుట్టారు. గతంలో 25 ఎస్టీపీల ద్వారా 772 ఎంఎల్డీల మురుగు నీటిని (46 శాతం) శుద్ధి చేశారు. మిగిలిన 878 ఎంఎల్డీల మురుగు నీటిని శుభ్రం చేయడానికి రూ. 3866.41 కోట్ల వ్యయంతో కొత్తగా 31 ఎస్టీపీలకు శ్రీకారం చుట్టారు. వీటిలో పెద్ద చెరువు, నల్లచెరువు మురుగు నీటి శుద్ధి కేంద్రాలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. దుర్గం చెర్వు, కోకాపేట్, మీరాలం, మీయా పూర్-పటాన్‌చెర్వు, సఫీల్‌గూడా ఎస్టీపీలు పూర్తికాగా, ఖాజా గూడా, ఫతేనగర్ ట్రైల‌రన్‌లో ఉన్నాయి. నాగోల్‌లో నిర్మించిన ఎస్టీపీ జూలై లోగా ప్రారంభించనున్నారు. నల్లగండ్ల, ఎం.చెర్వు, శివాలయనగర్, పాలపిట్టపార్క్‌లో నిర్మిస్తున్న ఎస్టీపీలు ఆగస్టులో గా ప్రారంభం కానున్నారు. మిగిలిన అత్తాపూర్-1, రామచెర్వు, రైన్ బోవిస్తా, అత్తాపూర్-2, అంబర్‌పేట్‌లో నిర్మిస్తున్న ఎస్టీలు ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి చేయనున్నారు. అనుకున్న సమయంలో ఎస్టీపీలు పూర్తి అవుతే నగరంలో 1103.50 ఏంఎల్‌డీ మురుగు నీరు శుద్ధి అవుతుంది. ఇదిలావుండగా కొత్తగా మరో 39 ఎస్టీపీలను నిర్మించేదుకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు.

ఆర్థిక వనరులపై దృష్టి

ప్రస్తుతానికి జలమండలి పీకల్లోతు అప్పుల్లో కూరుకు పోయింది. జలమండలికి వచ్చే ఆదాయం కంటే అప్పులే ఎక్కువ గా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి నెలా బోర్డుకు దాదాపు రూ. 130 నుంచి 155 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. వచ్చే ఆదాయంలో దాదాపు రూ.70కోట్ల వరకు జీతాలు పోను, మరికొంత ఆదాయాన్ని అర్జెంటుగా జరగాల్సిన పనులకు, ఇతరాత్రవాటికి ఖర్చు చేయాల్సి వస్తోంది. విద్యుత్ బకాయిలు వేలకోట్లు చెల్లించాల్సివుండడంతోపాటు జలమండలికి రావాల్సి పెండింగ్ బిల్లులు రూ.2500కోట్లు రాకపోగా, ప్రభుత్వం నుంచి వేలకోట్లు పెడింగ్‌లో ఉండడంతో జలమండలి పీకల్లోతు అప్పుల్లో కూరుకు పోయింది. అప్పుల నుంచి గట్టేకే విధంగా బోర్డు ప్రత్యేక దృష్టి సారించింది. డివిజన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న బిల్లులపై ఆరా తీశారు. ఎప్పటికప్పుడు ఆ బిల్లులు వసూలు చేసేవిధంగా సిబ్బందికి లక్ష్యాలను నిర్ధేశించారు. గహ వినియోగదారులతో పాటు వాణిజ్య కనెక్షన్లు, మొండి బకాయిలను వసూళ్లు చేసేందుకు గట్టిప్రయత్నం చేస్తున్నారు. ఎంతో కాలంగా బిల్లులు చెల్లించని వినియోగదారులతో ఫోన్ చేసి మాట్లాడుతున్నారు.

'డయల్ యువర్ ఎండీ' కార్యక్రమం పున: ప్రారంభం

- ఇకపై 15 రోజులకోసారి నిర్వహణ
- శనివారం సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు నిర్వహణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి వినియోగదారుల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన 'డయల్ యువర్ ఎండీ' కార్యక్రమాన్ని పున్షప్రారంభించారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్ రెడ్డి నేటి నుంచి ఈ కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించారు. నేడు సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు గంటన్నర పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది.

త్వరలో మీట్ యువరీ ఎండీ..

కరోనా కంటే ముందు ప్రతి నెలా మూడో శనివారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో 'డయల్ యువర్ ఎండీ' కార్యక్రమం కొనసాగింది. అయితే కొవిడ్ తర్వాత కొన్ని కారణాల రీత్యా నిలిచిపోయింది. తాజాగా ఈ ప్రోగ్రామ్‌ను మళ్లీ పున్షప్రారంభించాలని ఎండీ సుదర్శన్ రెడ్డి నిర్ణయించారు. అయితే గతంలోలాగా ప్రతి నెలా మూడో శనివారం కాకుండా 15 రోజులకోసారి ఈ కార్యక్రమానికి నిర్వహించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు నేరుగా జల మండలి మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసే విధంగా 'మీట్ యువర్ ఎండీ' కార్యక్రమాన్ని కూడా త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు.

ప్రజావాణి సైతం..

స్థానిక ఓ అండ్ ఎం డివిజన్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రామాన్ని సైతం పున్షప్రారంభం చేస్తున్నట్లు ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. తాగునీరు, మురుగు నీటి నిర్వహణ, బిల్లింగ్, రెవెన్యూ ఇతర సమస్యల ఫిర్యాదులు చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

ఫోన్ చేయాల్సిన నంబర్లు

సమస్యల్ని ఎండీ దష్టికి తీసుకురావడానికి.. 040- 23442881 లేదా 23442882 లేదా 23442883 నంబర్లకు ఫోన్ చేసి.. తమ క్యాన్ నంబరుతో పాటు ఇంటి నంబరు చెప్పడం ద్వారా సమస్యల్ని నివేదించవచ్చు. కాబట్టి, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జలమండలి విజ్ఞప్తి చేస్తోంది.

అసలేంటీ కార్యక్రమాలు?

చాలా కాలంగా అపరిష్కతంగా ఉన్న రెవెన్యూ, బిల్లింగ్, మీటరింగ్, ఇతర సమస్యల్ని పరిష్కరించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. జలమండలిలోని పలు సెక్షన్లు, డివిజన్, సర్కిల్ కార్యాలయాల్లో అపరిష్కతంగా ఉన్న సమస్యలు, ఫిర్యాదులను వినియోగదారులు నేరుగా ఎండీకి ఫోన్ చేసి వివరించవచ్చు. డయల్ యువర్ ఎండీ ప్రోగ్రామ్‌లో సంబంధిత డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలు పాల్గొంటారు. దాంతో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం కానున్నాయి.

లాల్ దర్వాజ బోనాలు పారదర్శకంగా జరిపించాలి

- దేవాదాయ శాఖ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆషాడ మాసం లాల్ దర్వాజ బోనాల జాతర ఉత్సవాలను ప్రత్యేక అధికారిని నియమించి పారదర్శకంగా జరిపించాలని లాల్ దర్వాజా సింహ వాహిని శ్రీ మహంకాళి దేవాలయ ఫోర్ మెన్ కమిటీ డిమాండ్ చేశారు. కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్ పర్సన్స్ శివ కుమార్ యాదవ్, ఏ.బద్రీనాథ్ గౌడ్, పి.సుధాకర్ ముదిరాజ్ వైస్ ప్రెసి డెంట్, పి.సదానంద్ మాణిక్ ప్రభు, రంగ శ్రీకాంత్ గౌడ్ లతో కలిసి పోసాని సురేందర్ మాట్లాడుతూ.. లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయంలో నిధుల గందరగోళం జరుగుతున్నాయన్నారు. వాటిపై తప్పుడు నివేదికలు అందిస్తూ దేవాదాయ అధికారులను, ప్రభుత్వా న్ని మోసం చేస్తున్నారన్నారు. ఆలయ ఆదాయంతో ప్రయివేటు వ్యక్తులపై ఆస్తులను ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. 2021-22, 2023-24 కాలవ్యవధిలో పని చేసిన చైర్మెన్లు దేవాదాయ శాఖ నోటీసులు ఇచ్చిన ఆదాయ వివరాలు తెలియజేయు నందున పూర్తి వివరాలను దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆలయం వద్ద ఆనాదిగా వస్తు న్న ఆచారాలను సక్రమంగా జరిగేలా చూడాలని విన్నవిపిం చారు. ఈ ఏడాది ఆషాడ మాసంలో ఉత్సవాలను స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి, వారి ఆధ్వర్యంలో జరిగేలా చూడాలన్నారు. ఆలయ నిధులలో అవకతవకలు జరగకుం డా బోనాల జాతరను పారదర్శకంగా జరిపించాలని కోరా రు. లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ ఫోర్ మెన్ కమిటీ చైర్ పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ముజీబ్ ఎన్నిక





నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ టీఎన్జీవోస్ కేంద్ర సంఘం నూతన ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఎం హుస్సేని (ముజీబ్) ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి గృహా కల్పలోని ఆ సంఘం కార్యాలయంలో మారం జగదీశ్వర్ అధ్యక్షతన రాష్ట్ర కార్య వర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కేంద్ర కార్యవర్గ సభ్యులు హజరై.. ముజీబ్‌ను ఏకగ్రీవంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పర్వతాలు, కార్యదర్శులుగా రాగి శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ సింగ్, గూడ ప్రభాకర్, షఫీ అహ్మద్, కార్యవర్గ సభ్యురా లుగా గీతా రాణి ఎన్నికయ్యారు. అనంతరం వారికి నియామక పత్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్, ఎస్.ఎం.హుస్సేని ముజీబ్ మాటా్ల డుతూ త్వరలో ఉద్యోగుల సమస్యల సాధనకు ముఖ్యమంత్రిని కలిసి.. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి.. ఓపీఎస్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఉద్యోగులకు నెలకు రూ. 500 చందాతో ఈహెచ్ఎస్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. పీఆర్సీ కమిటీ ఆలస్యం చేయకుండా నిర్దీత గడువులోపే తన నివేదికని ప్రభుత్వానికి సమర్పించాలని వారు కోరారు.

పెండింగ్ రోడ్డు పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్, పరిధి రావినారాయణరెడ్డి నగర్ ప్రాంతంలోని వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మిగిలి పోయిన రోడ్డు తక్షణమే వేయాలని స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి కోరారు. ఈ మేరకు శుక్రవారం జోనల్ కార్యాలయంలో ఎస్ఈ.చెన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. రోడ్డు వసతి సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఎస్ఈ.హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/ దుండిగల్

సూరారం 33/11 కె.వి రాజీవ్ గృహకల్ప ఫీడర్ నుంచి బహదూర్‌పల్లిలో నిర్మించిన రెండు పడకల ఇల్ల వరకు కొత్త డెడికేటెడ్ ఫీడర్ ఏర్పాటు నిర్వహణ పనుల కారణంగా, నేడు ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 ని!ల వరకు సూరారం గ్రామ ప్రాంతంలో, మరాఠీ బస్తీ,రాజీవ్ గృహకల్ప, తెలుగు తల్లి నగర్, మైత్రి నగర్, సూరారం కాలనీ, 60 గజాలు, రాజీవ్ గృహకల్ప బ్లాక్, తులసి కన్‌స్ట్రక్షన్స్, గ్రీన్ హిల్స్ కాలనీ,1)RGK బ్లాక్స్,60 గజాలు మొదలైన ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని డి. పోచంపల్లి ఏఈ సురేందర్ రెడ్డి తెలిపారు.

ఫ్లైఓవర్ వద్ద బాటసారుల ఇబ్బందులు

- రోడ్డు దాటాలంటే కిలో మీటర్ చుట్టూ తిరిగి రావాల్సిందే
- తరచూ ప్రమాదాల బారిన పడుతున్న పాదచారులు
- ఫిరోజ్ గూడ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉన్నా నిరుపయోగమే
- పడరాని పాట్లు పడుతున్న వృద్ధులు, వికలాంగులు, మహిళలు, విద్యార్థులు



నవతెలంగాణ-బాలానగర్

నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం 387 కోట్లతో చేపట్టిన ఫ్లై ఓవర్ ఇప్పుడు బాటసారులకు ప్రమాదాల బారిన పడేస్తుంది. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధి బాలానగర్, ఫతేనగర్ డివిజన్‌ల మధ్య నుంచి వెళ్తున్న జాతీయ రహదారిపై 2021 జులై 6న బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. రోడ్డు దాటాలంటే స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు దాటాలంటే జంకుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో స్థానికులు ప్రమాదాల బారిన పడ్డారు. కొందరు గాయాల పాలవగా.. మరికొందరు మృత్యువాత పడ్డారు. శోభన సెంటర్‌లో రోడ్డు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. రూ.387 కోట్లతో బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి.. బాలానగర్ పారిశ్రామిక వాడ నుంచి రోజు కొన్ని లక్షలాది వాహనాలు, రాకపోకలు కొనసాగిస్తుంటాయి. నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేం దుకు నాలుగు దశాబ్దాల తర్వాత బాలానగర్ వాసుల కల నెరవేరి బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించి, అందు బాటులోకి తీసుకొచ్చారు. 2017 ఆగస్టు 21న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ఆస్తుల సేకరణకు సుమారు రూ.387 కోట్లు వెచ్చించి, నిర్మాణ పనులను ప్రారంభించారు. కరోనా విజృంభణతో నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగి, 2021 జులై 6వ తేదీన మంత్రి కేటీఆర్ ఫ్లైఓవర్ ప్రారంభించారు.

పడరాని పాట్లు.. సర్కస్ ఫీట్లు...

బాలానగర్, ఫతేనగర్ రెండు డివిజన్‌ల మధ్య నుంచి వెళ్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని దాటేందుకు బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించిన తర్వాత ఫ్లైఓవర్ కిందికి దిగే చోట శోభన బస్టాప్ ముందు మితిమీరిన వేగంతో వాహనాలు ఢీకొని రోడ్డు దాటుతున్న వారు మృత్యువాత పడుతుండటంతో.. ఫ్లైఓవర్ బ్రిడ్జి డివైడర్పై గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు దాటే వారికి మరింత ఇబ్బంది ఏర్పడింది. దీంతో గ్రిల్స్ ఎక్కి రోడ్డు దాటేందుకు మహిళలు, వృద్ధులు బాటసారులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి...

బాలానగర్ మండల కమిటీ ఐలాపురం రాజశేఖర్ ఆధ్వర్యంలో గత కొన్ని ఏండ్లుగా శోభన బస్టాప్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా సీపీఐ(ఎం) అనుబంధ సంఘాలు సైతం పోరాటాలు నిర్వహిస్తున్నాయి. కానీ జీహెచ్ఎంసీ గత ప్రభుత్వంలో బీఆరెఎస్ ఏమి పట్టనట్లు వ్యవహరించిందని, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి, ఫుట్ ఓవర్ బ్రీడ్జ్ ఏర్పాటు చేస్తారా! లేదా అని స్థానికులు ఎదురుచుస్తూన్నారు. స్థానిక ప్రజలు ఫ్లై ఓవర్ బ్రిడ్జి దాటేందుకు బ్రిడ్జిపై నుంచి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు, ప్రతి పక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే వందల సార్లు జీహెచ్ఎంసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయమై గత కొన్ని రోజుల క్రితం జరిగిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిరి నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే వందల సార్లు జీహెచ్ఎంసీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నట్లు స్థానికులు తెలిపారు.

శోభన బస్ స్టాప్‌లో ఫుట్ ఓవర్ బ్రీడ్జ్‌కి మోక్షం ఎప్పుడు ..!

బాలానగర్ మండలంలోని శోభన బస్టాప్‌లో ఫుట్ ఓవర్ బ్రీడ్జ్ లేక పోవడంతో అమాయక ప్రజలు రోడ్లు దాటే సమయంలో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. మరి కొంత మంది గాయాలకు గురై, వికలాంగులుగా మారుతున్నారు. అంతే కాకుండా బాలానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుతున్న శోభన కాలనీ, గౌతమ్ నగర్, ఫతేనగర్ నుంచి వచ్చే విద్యార్థులు రోడ్డు దాటి స్కూల్‌కు వెళ్లడం ఓ సవాలుగా మారింది. రోడ్డుకు ఇరు వైపులా వైన్స్, కల్లు కాంపౌండ్లు ఉండటంతో ప్రమాదలు ఎక్కువ జరుగుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి, వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారులను, కాంగ్రెస్ పార్టీ నేతలను సీపీఐ(ఎం) పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్‌డిమాండ్ చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ పక్షంలో ఉన్నప్పుడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలనే పోరాటాల్లో మద్దతుగా ఉందని, ప్రస్తుతం సమస్యను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు ఐలాపురం రాజశేఖర్, జీహెచ్ఎంసీ అధికారులను, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



సీపీఐ(ఎం) పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

జోనల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని బాలానగర్ డివిజన్‌లో వరద ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌కు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లోని నాలా సమీప పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇండ్లల్లోకి వరద ముంపు తలెత్తకుండా అత్యవసర చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వర్షపు నీరు ఆగకుండా క్యాచ్ పిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పంచవతి అపార్ట్‌మెంట్ నుంచి పల్లవి అపార్ట్‌మెంట్ బ్రిడ్జి వరకు ఆర్‌సీసీ స్ట్రామ్ వాటర్ డ్రెన్ అలానే కళ్యాణ్‌నగర్, నవజీవన్ నగర్, వినాయక్ నగర్, గీతానగర్ వరకు నాలా రిటర్నింగ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అందుకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

ప్రమాదభరితంగా మ్యాన్ హోల్

- ఇబ్బందులు పడుతున్న పాదాచారులు, వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



అధికారుల పర్యవేక్షణ లోపం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వాహన దారుల, పాదాచారుల పాలిట శాపంగా మారింది. దీంతో ప్రమాదాలకు నెలవుగా మారింది. రంగారెడ్డి నగర్ డివిజన్ గిరినగర్, గురుమూర్తి నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం లోని చౌరస్తాలో గత పది రోజులుగా మ్యాన్ హెూల్ ఛిద్రమైపోయి గుంత లా ఏర్పడడంతో నరకయాతన అనుభవిస్తున్నారు. అప్పుడప్పుడు పడుతున్న వర్షాల సమయంలో మ్యాన్ హెూల్ గుంత కనపడకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా హెచ్చరిక గా స్థానికులు మ్యాన్ హెూల్‌కు ఇరువైపులా రాళ్ల,కర్రలు పాతారు.అధికారుల,ప్రజాప్రతినిధుల నివాస ప్రాంతాల్లో ఈ విధంగా సమస్య ఉంటే నిర్లక్ష్యమే చేస్తారా.. అని ప్రజలు మండిపడుతున్నారు. సమీపంలోనే పాఠశాల ఉండడంతో పాటు ఉదయం సాయంత్రం వేళల్లో నిత్యం ప్రజలు సంచరిస్తూనే ఉంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే మ్యాన్ హెూల్ మరమ్మతులు తక్షణమే చేపట్టాలని కోరుతున్నారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి కే.ఎం ప్రతాప్‌కు ఆహ్వానం..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని, అయోధ్య నగర్‌లో ఈనెల 16న నిర్వహించబోయే శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవములకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్‌ని విచ్చేయమని శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య చారి, ముఖ్య సలహాదారులు బాలరాజ్ చారి, సలహాదారులు జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షులు వీరేశం చారి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చారి, సంఘ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



మహిళ అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ.కే. క్రాంతికుమార్, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ మండలం, సింగాపూర్ గ్రామానికి చెందిన వినోద జగద్గిరిగుట్టలోని మగ్దుమ్ నగర్‌లో ఉండే సమీప బంధువుల ఇంటికి వచ్చింది. ఇదిలా ఉండగా ఈరోజు ఉదయం బయటికి వెళ్ళొస్తానని వెళ్ళింది. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో బంధువు ఆడెపు శ్రావణి, ఇతర బంధువుల, చుట్టుపక్కల వెతికిన ఫలితం శూన్యం. శుక్రవారం సాయంత్రం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్ శస్త్రచికిత్స



- విజయవంతంగా నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

10X6 సెం.మీ గల అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్ (కణితి) శస్త్రచికిత్సను మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు విజయవంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడారు. 45 ఏండ్ల మహిళ పొత్తికడుపు నొప్పితో బాధపడుతూ మెడికవర్ హాస్పిటల్స్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రీమన్ నారాయణ యర్రారపును సంప్రదించారు. రోగిని పరీక్షించిన డాక్టర్ ఆమెకి సిటీ స్కాన్ చేయించుకోమని చెప్పారు. స్కానింగ్‌లో ప్యాంక్రియాటిక్ ప్రాంతంలో సాలిడ్ సూడోపపిల్లరీ ఎపిథీలియల్ నియోప్లాజమ్ అనే అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్ (కణితి) ఉన్నట్టు నిర్ధారించారు. కణితి సంక్లిష్టత, అరుదైన దృష్ట్యా విప్పల్స్ ప్రక్రియ (ప్యాంక్రియాటికోడ్యుడెనెక్టమీ) చేయాలని నిర్ణయించారు. డాక్టర్ శ్రీమన్ నారాయణ యర్రారపు వైద్య నిపుణుల బృందం సుమారు 4 గంటలు శ్రమించి విజయవంతంగా కణితిని తొలగించింది. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ సాధారణంగా పది మందిలో ఒక్కరికి కనిపించే ఈ కణుతులు, సగటు వయస్సు 30-40 ఏండ్ల వయస్సు గల యువతుల్లో ప్రధానంగా సంభవిస్తుందన్నారు. చాలా మందికి అవి 3 నుంచి 4 సెం.మీ పరిమాణంలో మాత్రమే ఉంటాయి. కానీ ఈమెకు ప్యాంక్రియాస్, పోర్టల్ సిర తలపై దట్టంగా 10X6 సెం.మీ కణితిని గుర్తించారు. స్పెన్ కణితులు తరచుగా ప్యాంక్రియాస్ శరీరం, తోకలో ఉత్పన్నమవు తాయి కానీ, ఈమెకు ప్యాంక్రియాస్ తలపై ఉంది. ఈ కణితులకు కారణం చాలా వరకు తెలియదు కానీ ఇవి ప్యాంక్రియాస్‌లోని సూక్ష్మ క్రిమి కణాల నుంచి ఉద్భవిం చాయని భావిస్తున్నట్టు తెలిపారు. అనంతరం రోగి మూడు రోజుల్లోనే కోలుకున్నారనీ, 5 రోజుల్లో డిశ్చార్జ్ చేసినట్టు తెలిపారు. బేగంపేట సెంటర్ హెడ్ డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలు, పరికరాలు అనుభజ్ఞులైన డాక్టర్స్ వల్లనే ఇటువంటివి సాధ్యమవుతున్నాయి అని అన్నారు. డాక్టర్ శ్రీమన్ నారాయణ యర్రారపు గారిని వారి బృందాన్ని అభినందించారు.

ఆర్ఎన్‌సీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రమేష్ న్యూరో కేర్ (ఆర్ఎన్సీ) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్త దాతలను ప్రోత్సహించడమే లక్ష్యంగా సామాజిక బాధ్యతతో రెండు రోజులపాటు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొంది. ఈ సందర్భంగా ఆర్ఎన్‌సీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి.రమేష్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం అత్యున్నతమైన ఔదార్యమైన సేవ అన్నారు. ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉందన్నారు. ఎన్నో విశిష్టమైన సేవల్లో ఒకటైన రక్తదానాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆర్ఎన్సీ ఆధ్వర్యంలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా భావితరాలకు రక్తదానంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా తమ వంతుగా సమాజ సేవకు కృషి చేస్తున్నాం అని తెలిపారు. అత్యవసరమైన వారికి రక్తాన్ని సరఫరా చేసేలా సాయపడుతున్నాం అన్నారు. ఈ రెండు రోజుల ప్రత్యేక రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అత్యవరస వైద్య చికిత్సల నిమిత్తం అవసరమైన వారికి రక్తాన్ని ధారపోసి ప్రాణదాతలు కావాలని కోరారు. సమాజ హితాన్ని కోరుతూ మార్పు దిశగా సానుకూల దక్పథం ఆలోచనలు కలిగి ప్రతి ఒక్కరికీ ఈ శిబిరం ద్వారా రక్తదానంపై అవగాహన కల్పించడమే కాకుండా, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానంతో పునర్జీవం పోసే ప్రాణదాతలుగా తీర్చిదిద్దడమే తమ ఉద్దేశం అని తెలిపారు. ఈ సామాజిక సేవా కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ముఖ్యంగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మరికొంత మంది భావి ప్రాణదాతలకు స్ఫూర్తినివ్వాలని ఆహ్వానించారు.

అక్రమంగా నిర్మించిన గోడను తొలగించాలి

- స్థానిక కౌన్సిలర్ ఆనంద్

నవతెలంగాణ-దుండిగల్



ప్రజా ప్రయోజనాల కోసం రోడ్డులోని కబ్జాను తొలగించాలని స్థానిక కౌన్సిలర్ ఆనంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ ఐదవ వార్డు ఎస్సీ బస్తీలో గతంలో గ్రామ కంట భూమిగా ఉండే ఇండ్లకు ప్రధాన రోడ్డు 20 ఫీట్లతో ఉండేది. కాలక్రమమైన.. ఇరు ప్రక్కల ప్రధాన రోడ్డులో స్థానిక బస్తీలో ఇద్దరు వ్యక్తులు ప్రధాన రోడ్డు ఆక్రమించి గోడలు నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. అట్టి అక్రమ నిర్మాణం తొలగిస్తే .. బస్తీలోని ప్రజలందరికీ లోనికి వచ్చే వాహనాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, బస్తీ ప్రజలు ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ కె. సత్యనారా యణ రావుకు ప్రజల సంతకాల సేకరణతో వినతి పత్రం అందజేశారు. అయితే శుక్రవారం బస్తీల్లోనే మాజీ కౌన్సిలర్లు, బస్తీ నాయకులు, ప్రజలతో గోడ నిర్మించిన సదరు వ్యక్తులు రోడ్డు సంఘటన స్థలంలో పంచాయితీ నిర్వహించారు. బస్తీ అభివృద్ధికి తోడ్పడాలని చెప్పగా ఒక వ్యక్తి సుముఖత తెలియజేసినా మరో వ్యక్తి ససేమిరా అనడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిలదీశారు. తప్పనిసరిగా బస్తీ అభివృద్ధితో పాటు ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రోడ్డులోని నిర్మించిన అక్రమ గోడను తొలగిస్తే ప్రస్తుతం సీసీ రోడ్డు సైతం నడుస్తున్న నేపథ్యంలో అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటికే బస్తీలోని ప్రజలందరూ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారని, ప్రజల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న వ్యక్తిపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డులోని అడ్డు గోడను తొలగించాలని బస్తీ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో 5 వ వార్డ్ కౌన్సిలర్ ఆనంద్, మాజీ సర్పంచ్ పిట్ల నరసింహ, బాలరాజ్, బిక్షపతి, జోగు వీరస్వామి, దార వీర స్వామి, సుదర్శన్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో శుక్రవాం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో రక్షదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ వెంకటి రక్త శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేసి మాట్లాడారు. రక్త దాతలను నమోదు చేసుకుని తరుచుగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, రక్త నిధిని ఏర్పాటు చేసి అవసరమైన వారికి రక్తాన్ని సకాలంలో అందించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ శిబిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లా లెప్రసీ విభాగం వైద్యులు, సిబ్బంది, మలేరియా సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది, ఇతరులు మొత్తం 51 మంది రక్తదానం చేశారు. మలేరియా అడిషినల్ డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్ రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారిని ప్రశంసించారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహనా కల్పించి రక్తదానం చేయడానికి ప్రోత్సాహించాలని కోరారు. నారాయణగూడ ఐపీఎం వైద్యులు, సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ డీఎంఅండ్‌హెచ్ (ఎయిడ్స్ అండ్ లెప్రసీ) డాక్టర్ అనురాధ, వైద్యాధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీల్‌కుమార్, ఉపమాస్ మీడియా అధికారి జి.వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఇంటిగ్రేడెడ్ గైడెన్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు-2025 కోసం రాష్ట్ర గిరిజన సంక్షేమం ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థులకు రాజేంద్రనగర్‌లోని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేడెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గిరిజన అభివద్ధి అధికారి తెలిపారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైపు, రాత పరీక్ష (డిస్క్రిప్టివ్), ఆప్టిట్యూడ్ పరీక్షా ద్వారా ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించరాదని తెలిపారు. అభ్యర్థులు https:// studycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 30వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 6281766534 నెంబర్‌ను అన్ని పని దినాల్లో ఉ.10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించాలని సూచించారు.


మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మెన్‌గా మన్నె రాజు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చైర్మెన్‌గా మన్నె రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి నాగలింగాచారి తెలిపారు. ఎఫ్‌సీఎస్ రామాంతపూర్ అధ్యక్షులు కావర్తి కృష్ణమోహన్‌రెడ్డి వైస్ చైర్మెన్‌గా ఎన్నికయ్యారు. 9 మందిని జిల్లా సంఘం డైరెక్టర్లుగా నియమించారు.

నమ్మకం లేకుంటే...

అనుమానం పెనుభూతం అంటారు పెద్దలు. ఒకసారి అది మనసులోకి వచ్చిందంటే అంత తేలిగ్గా వదలదు. మన సంతోషంతో పాటు కుటుంబ సభ్యుల సంతోషాన్ని కూడా సర్వనాశనం చేసేస్తుంది. వారేమనుకుంటే అదే నిజమని నమ్మేస్తారు. ఎదుటి వారు ఎంత చెప్పినా అస్సలు అర్థం చేసుకోరు. భాగస్వామి తనని కాదని ఎవరితోనో సంబంధం పెట్టుకున్నారని అనుకుంటారు. అలాంటి ఓ సమస్యే ఈ వారం ఐద్వా అదాలత్‌లో చదువుదాం...



అజయ్‌కి సుమారు 45 ఏండ్లు ఉంటాయి. సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం. భార్య ఈ మధ్యనే టీచర్‌గా జాబ్ చేయడం మొదలుపెట్టింది. వీరికి ఇద్దరు కొడుకులు. అజయ్‌కి తల్లిదండ్రులు లేరు. ఒక అక్క, చెల్లి మాత్రమే ఉన్నారు.కుటుంబాలతో బిజీగా ఉండి అజయ్ వాళ్ళ ఇంటికి పెద్దగా రారు. ఎప్పుడైనా వచ్చి రెండు మూడు గంటలు అలా ఉండి వెళ్ళిపోతారు. అజయ్ భార్య లతకు తల్లిదండ్రులతో పాటు ఒక అక్క, చెల్లి, ఇద్దరు అన్నలున్నారు. వారు కూడా అప్పుడప్పుడు వస్తుంటారు. లత ఎప్పుడైనా వాళ్ళ అమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళి ఒక్క రోజు ఉండి 'నేను లేకపోతే అజయ్‌కి ఇబ్బంది అవుతుంది' అని చెప్పి వెళ్ళిపోతుంది. కుటుంబం మొత్తం కలిసి ఎక్కడికైనా వెళ్ళినా పల్లవి రెండు రోజుల కంటే ఎక్కువ ఎక్కడా ఉండనివ్వదు. 'ఇంటికి వెళ్ళిపోదాం' అంటూ తీసుకొచ్చేస్తుంది.

ఇక ఇంటికి వచ్చినప్పటి నుండి అజయ్‌ని అనుమానపు మాటలతో ఇబ్బంది పెడుతుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో అజయ్ మా దగ్గరకు వచ్చి 'మేడమ్ నేనూ, పల్లవి మంచి స్నేహితులం. ఆమె నాకు అత్త కూతురు కూడా. ఇద్దరం ఒకే వయసు వారు కావడంతో అన్నీ షేర్ చేసుకుంటూ ఉంటాం. సరదాగా మాట్లాడుకుంటాం. ఆమె నాకు అన్ని విషయాల్లో మంచి సలహాలు ఇస్తుంటుంది. ఈ విషయం మా కుటుంబంలో అందరికీ తెలుసు. దాంతో మా స్నేహం గురించి ఎవ్వరూ తప్పుగా అనుకునేవారు కాదు. డిగ్రీ అయిపోయినతర్వాత పల్లవికి పెండ్లి చేశారు. ఆమెకు పెండ్లయిన పదేండ్లకు నా పెండ్లి అయ్యింది.

లత నా జీవితంలోకి వచ్చిన తర్వాత పల్లవితో మాట్లాడనిచ్చేది కాదు. ఆమెకు దూరంగా ఉండమనేది. నాకు బాగా ఇబ్బందిగా అనిపించింది. ఎందుకంటే నా తల్లిదండ్రుల తర్వాత నేను పూర్తిగా నమ్మింది పల్లవిని మాత్రమే. నేను నిజంగా పల్లవిని ప్రేమించి ఉంటే ఆమెనే పెండ్లి చేసుకునేవాడిని. కానీ నాకు ఆమెపై అలాంటి ఉద్దేశం లేదు. మేమిద్దరం మంచి స్నేహితులం మాత్రమే. ఒక అబ్బాయి, అమ్మాయి స్నేహితులుగా ఉంటే తప్పేముంది. మేము బంధువులం కూడా కాబట్టి ఎవరి ఇంట్లో ఫంక్షన్ ఉన్నా ఆమె వచ్చేది, నేనూ వెళ్ళేవాడిని. కానీ ఫంక్షన్ అయిపోయిన తర్వాత లత నాకు చుక్కలు చూపించేది. మా ఇద్దరి మధ్య నువ్వు అనుకున్నట్టు ఏమీ లేదు. అని ఆధారాలు చూపించినా నమ్మదు.

> **లత, నా జీవితంలోకి వచ్చిన తర్వాత పల్లవితో మాట్లాడనిచ్చేది కాదు. ఆమెకు దూరంగా ఉండమనేది. నాకు బాగా ఇబ్బందిగా అనిపించింది. ఎందుకంటే నా తల్లిదండ్రుల తర్వాత నేను పూర్తిగా నమ్మింది పల్లవిని మాత్రమే. నేను నిజంగా పల్లవిని ప్రేమించి ఉంటే ఆమెనే పెండ్లి చేసుకునే వాడిని.**

లత నన్ను అనుమానిస్తుందని పల్లవికి తెలిసి 'లతకు అనుమానంగా ఉంటే మనిద్దరం మాట్లాడుకోవడం ఎందుకు, పెండ్లి తర్వాత ఎవరికైనా కొన్ని పరిమితులు ఉండాలి. ఇందులో లతను తప్పుపట్టాల్సింది ఏమీ లేదు. ఏ భార్య అయినా భర్త తనతోనే ఉండాలనుకుంటుంది, అది సహజం. కాబట్టి నువ్వు నాతో మాట్లాడటం తగ్గించి ఆమెకు టైం కేటాయించు. మన కుటుంబ సభ్యులంటే మనల్ని మొదటి నుండి చూస్తున్నారు కాబట్టి ఏమీ అనుకోరు. కానీ లతకు ఇదంతా తెలీదు, మనమే అర్థం చేసుకోవాలి' అని చెప్పింది. అప్పటి నుండి పల్లవి నాకు దూరంగా ఉంటుంది. ఇప్పుడు ఫోన్ కూడా చేయడం లేదు. ప్రస్తుతం ఆమెను కలిసి పదేండ్లు అవుతుంది. ఏదైనా ఫంక్షన్ ఉన్నా నేను వెళ్ళిపోయిన తర్వాత తను వస్తుంది. లేదా నేను వచ్చే సరికి తను వెళ్ళిపోతుంది. నేను కూడా లతకు ఇష్టం లేదని పల్లవి గురించి ఆలోచించడమే మానేశాను. ఈ విషయాలన్నీ లతకు తెలుసు. అయినా ఆమెకు నాపై అనుమానం పోలేదు. అప్పట్లో పల్లవి విషయంలోనే అనుమానించేది. ఇప్పుడు ఎవరితో మాట్లాడినా అనుమానిస్తుంది. నా ఫోన్ తీసుకొని చెక్ చేస్తుంది. ఆడవాళ్ళ నెంబర్లు డిలీట్ చేసేస్తది. పెద్ద వాళ్ళతో మాట్లాడినే 'అమ్మాయిలు సరిపోక ఆంటీలతో సంబంధ పెట్టుకున్నావా' అంటుంది. చివరకు ఇంటర్ చదువుతున్న తన అక్క కూతురితో మాట్లాడినా అలాగే అంటుంది. ఇలాంటి లతతో ఎలా బతకాలో నాకు అర్థం కావడలేదు. నా బాధ చెప్పుకోడానికి ఎవ్వరూ లేరు. అందుకే మీ దగ్గరకు వచ్చాను' అంటూ బాధపడ్డాడు.

అజయ్ చెప్పింది విన్న తర్వాత మేము లతను పిలిపించి మాట్లాడితే 'నా భర్త నాకు మాత్రమే సొంతం అనుకోవడం తప్పా. అజయ్ నాతో మాత్రమే మాట్లాడాలి, కేవలం నాపై మాత్రమే ప్రేమ చూపించాలి. పల్లవి నా ముందు అజయ్‌ని అది కాదురా, ఇది కాదురా అనేది. ఈయన కూడా ఆమెను అలాగే పిలుస్తుంటాడు. అది నాకు అస్సలు నచ్చలేదు. ఆమెకు తాగనని మాట ఇచ్చాడంట. మా పెండ్లి తర్వాత ఒకరోజు మా వాళ్ళు బలవంతం చేస్తే తాగాడు. ఆ రోజు రాత్రి పదకొండు గంటలకు ఆమెకు ఫోన్ చేసి సారీ చెప్తున్నాడు. ఆమెకు అంత ప్రాధాన్యం ఎందుకివ్వాలి. ఇలా చేస్తే నాకు అనుమానం రాదా? ఇంటి చుట్టుపక్కల వాళ్ళు కూడా అజయ్‌తో మంచిగా మాట్లాడతారు. నాతో మాత్రం సరిగ్గా మాట్లాడరు. అందుకే నాకు అనుమానం. నాతో మాట్లాడుతూనే ఒక్కోసారి 'అది కాదు రా' అంటుంటారు. అంటే పల్లవి తన మనసులో ఉన్నట్టే కదా? అందుకే ఫోన్ నెంబర్లు డిలీట్ చేశాను. నేను చేసిన దాంట్లో నాకైతే తప్పేం కనిపించడం లేదు' అంది.

దానికి మేము 'భార్యా భర్తలు ఇద్దరూ ఒకరిపై ఒకరు నమ్మకంతో ఉండాలి. అలా కాకుండా ఎవరితో మాట్లాడినా అనుమానం పెంచుకుంటే జీవితంలో సంతోషమే ఉండదు. నిజంగా అతను ఎవరితోనైనా సంబంధం పెట్టుకున్నట్టు నీ దగ్గర ఆధారాలు ఉంటే మాతో చెప్పు. మేం మాట్లాడతాం. అలా కాకుండా అనవసరంగా అనుమాన పడుతూ నువ్వు బాధపడుతూ నీ భర్తను బాధపెడుతున్నావు. దీని వల్ల నీ కుటుంబం మొత్తం ఇబ్బంది పడుతుంది. నువ్వు ఇంత ఇబ్బంది పెట్టినా అతను నీతోనే ఉంటున్నాడు. అంటే నువ్వంటే అతనికి చాలా ఇష్టం. లేదంటే ఈ పాటికి నిన్ను వదిలించుకోడానికి ప్రయత్నించేవాడు. ఒక్కసారి ఆలోచించు. ఇలాగే ప్రతి దానికి అనుమాన పడితే రేపు నిజంగా అలాంటి పరిస్థితి రావొచ్చు. అనవసరంగా మీ సమస్యను పెద్దది చేసుకోకు. ఇప్పటికైనా అతన్ని అర్థం చేసుకో. ఇద్దరూ కలిసి సంతోషంగా ఉండండి. మీ ఇద్దరూ సంతోషంగా ఉండాలని పల్లవి నీ భర్తకు దూరంగా ఉంటుంది. అలాంటి ఆమె గురించి నువ్వు తప్పుగా అనుకోవద్దు' అని చెప్పాము.

> **ప్రతి దానికి అనుమాన పడితే రేపు నిజంగా అలాంటి పరిస్థితి రావొచ్చు. అనవసరంగా మీ సమస్యను పెద్దది చేసుకోకు. ఇప్పటికైనా అతన్ని అర్థం చేసుకో. ఇద్దరూ కలిసి సంతోషంగా ఉండండి. మీ ఇద్దరూ సంతోషంగా ఉండాలని పల్లవి నీ భర్తకు దూరంగా ఉంటుంది. అలాంటి ఆమె గురించి నువ్వు తప్పుగా అనుకోవద్దు..**

దాంతో ఆమె కాస్త ఆలోచనలో పడింది. ఖాళీగా ఉండి ఇతర ఆలోచనలు వస్తున్నాయని మేమే ఏదైనా ఉద్యోగం చూసుకోమని ఆమెకు సలహా ఇచ్చాము. అందుకే ఈ మధ్యనే టీచర్‌గా చేరింది. ప్రస్తుతం ఇద్దరి మధ్య సమస్యలు కొంత వరకు తగ్గాయి. ఇద్దరూ సంతోషంగా ఉంటున్నారు.

- వై వరలక్ష్మి
9948794051

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

ఇలా చేద్దాం...

వంట గదిలో బొద్దింకలు సంచరించడం సర్వసాధారణమైన సమస్య. దాదాపు అందరి ఇంట్లో ఈ సమస్య ఎదురయ్యే ఉంటుంది. బొద్దింకలు రాగానే వెంటనే మార్కెట్లో లభించే స్ప్రేలను కొనుగోలు చేస్తుంటాం. అయితే వీటి ధర అధికంగా ఉంటుంది. నిత్యం ఇలా డబ్బులు పెట్టి కొనుగోలు చేయలేము, అలా అని బొద్దింకలను అలానే వదిలేయలేము. పొరపాటున అవి మనం తినే ఆహార పదార్థాలపై వాలితే భారీ మూల్యం చెల్లించాల్సిందే. మరి



బొద్దింకలను సహజమైన పద్ధతిలో ఎలా తరిమికొట్టవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం..

లవంగం, వేప నూనెతో బొద్దింకలను తరిమికొట్టవచ్చు. ఇందుకోసం ముందుగా కొన్ని లవంగాలను తీసుకొని వాటిని మిక్సీలో పొడిగా మార్చుకోవాలి. అనంతరం అందులో వేప నూనె పోయాలి. ఈ మిశ్రమాన్ని బొద్దింకలు తిరిగే చోట పెట్టాలి అంతే బొద్దింకలు అటు సైడ్ రమ్మన్నా రావు.

పెప్పర్‌మింట్ ఆయిల్ కూడా బొద్దింకలను తరిమికొడుతుంది. ఇందుకోసం పెప్పర్‌మింట్ ఆయిల్‌లో ఉప్పు, నీటిని కలిపి స్ప్రే చేయాలి. దీంతో బొద్దింకలు అటువైపు రావు.

కిరోసిన్ వాసనకు కూడా బొద్దింకలు రావు. బొద్దింకలు ఎక్కువగా ఉండే చోట కాస్త కిరోసిన్‌ను చల్లాలి దీంతో బొద్దింకలు పారిపోతాయి.

బొద్దింకలను తరిమికొట్టడానికి, బేకింగ్ సోడాలో కొంచెం పంచదార కలిపి బొద్దింకలు ఎక్కడ వస్తున్నాయో అక్కడ వేస్తే అటువైపు రావు.

దాల్చిన చెక్కను చిన్న ముక్కలుగా చేసి అక్కడక్కడ వేయండి. ఈ వాసనకు కూడా బొద్దింక అటువైపు రాదు. పుదీనా ఆకులు కూడా బొద్దింకలు రాకుండా చేస్తాయి.

బొద్దింకలు ఎక్కువగా రావడానికి ప్రధాన కారణం కిచెన్ సింక్‌లో ఉండే పగుళ్ల కాబట్టి వాటిని వైట్ సిమెంట్‌తో పూడ్చేయాలి. ఈ పగుళ్లలో బొద్దింకలు గుడ్లు పెడుతాయి.

ఆ జీవోనే రేవంత్‌కు ఆయుధమా..?

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుబడి సాయం చేస్తామని ప్రకటించింది. అందుకనుగుణంగా 04.04.2018న కీలకమైన ఉత్తర్వు(జీవోనెం.231)ను విడుదల చేసింది. 'సాగు చేసిన భూమికే పెట్టుబడి సాయం...' అని ఆ జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు. ఒకవేళ రైతు వానాకాలంతోపాటు యాసంగి పంట వేస్తే... ఆయన ఎంతమేర సాగు చేస్తే, అన్ని ఎకరాలకు ఈ పథకం వర్తిస్తుందంటూ సదరు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. కానీ ఆ జీవోను కేసీఆర్ సర్కారే ఉల్లంఘించదనే విమర్శలు వెల్లువెత్తాయి. పంట వేయని బీడు భూములు, రియల్ ఎస్టేట్ కోసం పక్కకు పెట్టిన స్థలాలు, వెంచర్లు వేసి ఖాళీగా వదిలేసిన వాటితోపాటు ఇతరత్రా పడావుపడ్డ భూములకు కూడా రైతు బంధు పైసలు పడ్డాయి. తద్వారా పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగమవుతోందంటూ ప్రతిపక్షాలు ఆక్షేపించాయి. అయినా బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు. ఇదే ఇప్పుడు రేవంత్ సర్కారుకు ఆయుధంగా మారబోతున్నది. కేసీఆర్ హయాంలో విడుదల చేసిన జీవోనెం.231ను పక్కాగా అమలు చేయటం ద్వారా అటు ఖజానాపై భారాన్ని తగ్గించటంతోపాటు ప్రధాన ప్రతిపక్షాన్ని కూడా రాజకీయంగా ఇరకాటంలో పడేయొచ్చని సీఎం రేవంత్ భావిస్తున్నట్టు సమాచారం. ఈ మేరకు కాంగ్రెస్ పక్కా వ్యూహాన్ని రచించనుందని తెలిసింది. మరోవైపు 'పంట వేయని భూములకు' రైతు బంధును నిలిపేస్తే సుమారు రూ.2 వేల కోట్ల నుంచి రూ.3 వేల కోట్ల వరకూ భారం తగ్గుతుందని ఆర్థిక శాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆ శాఖ ఉన్నతాధికారులు సీఎం రేవంత్‌కు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు త్వరలోనే నివేదిక సమర్పించనున్నారు.

అహంకారం వల్లే 240 సీట్లకు పరిమితం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీజేపీ అహంకారం వల్లే 240 సీట్లకు పరిమితమైందని ఆర్ఎస్ఎస్ నేత ఇంద్రేశ్ కుమార్ మండిపడ్డారు. రాజస్థాన్ రాజధాని జైపూర్ సమీపంలోని కనోటాలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నేత ఇంద్రేష్ కుమార్ మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీ పేలవమైన పనితీరును విమర్శించారు. అహంకారమే దీనికి కారణమని దుయ్యబట్టారు. 'రాముడిపై భక్తిని ప్రదర్శించి, అహంకారంతో ఉన్న పార్టీని రాముడు 240 సీట్ల వద్దే నిలిపివేశాడు. అయితే అది అతిపెద్ద పార్టీగా అవతరించింది' అని అన్నారు.

సార్వత్రిక ఎన్నికల తరువాత నాగ్‌పూర్‌లోని కార్యకర్త వికాస్ వర్గ వేడుకల సందర్భంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగిస్తూ ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు, భాషను ఉపయోగించడాన్ని విమర్శించారు. ఇలాంటి ఎన్నికల ప్రసంగం పార్టీలు పాటించాల్సిన మర్యాదను ఉల్లంఘించాయని అన్నారు. " నిజమైన సేవకుడు గౌరవాన్ని కాపాడుకుంటాడు. ఆయన పని చేస్తున్నప్పుడు గౌరవాన్ని అనుసరిస్తాడు. 'ఈ పని నేనే చేశాను' అనే అహంకారం ఆయనకు ఉండదు. ఆ వ్యక్తిని మాత్రమే నిజమైన సేవకునిగా పిలుచుకుంటాం" అని ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ అన్నారు.

అందరికీ అందుబాటులో ధరణి పోర్టల్

(మొదటిపేజీ తరువాయి)

సిఫారసులపై సుదీర్ఘంగా చర్చించామనీ, తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేకంటే ముందు అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.

జులై 22 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు!

(మొదటిపేజీ తరువాయి)

2024-25 సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమర్పించే అవకాశం ఉంది. ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన మోడీ ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను జులై 22న సమావేశాలు ప్రారంభం రోజే లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని సదరు వర్గాలు తెలిపాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను సమర్పించనున్నట్టు పేర్కొన్నారు. అయితే బడ్జెట్ సమావేశాల తేదీలకు సంబంధించి ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.

ఇదిలా ఉండగా.. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఎన్నికల అనంతరం పూర్తిస్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్టు ప్రభుత్వం అప్పట్లోనే తెలిపింది. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సిద్ధమైనట్లు సమాచారం.

ఈ నెల 24 నుంచి 18వ లోక్‌సభ తొలి సమావేశాలు

18వ లోక్‌సభ తొలి సమావేశాలు ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఈ సమావేశాలు జూన్ 24 నుంచి ప్రారంభం కానుండగా, రాజ్యసభ సమావేశాలు జూన్ 27 నుంచి మొదలు కానున్నాయి. జులై 3 వరకూ ఎనిమిది రోజులపాటు ఉభయ సభల సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం, లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఉంటుంది.

26న స్పీకర్ ఎన్నిక

జూన్ 24, 25 తేదీల్లో ఎన్నికైన ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆ తర్వాత 26న కొత్త లోక్‌సభ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఆ పదవికి అభ్యర్థులకు మద్దతు తెలిపే తీర్మానాల నోటీసులను 25న మధ్యాహ్నం 12 గంటల్లోగా అందించాలని లోక్‌సభ సచివాలయం ఇప్పటికే తెలిపింది.

జూన్ 27న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. ఈ ప్రసంగంలో రానున్న ఐదేండ్ల ప్రభుత్వం చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వెల్లడించనున్నట్లు తెలిసింది. రాష్ట్రపతి ప్రసంగం తరువాత ప్రధాని మోడీ తన మంత్రి మండలిని పార్లమెంట్‌కు పరిచయం చేయనున్నారు. ఆ తరువాత రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉంటుంది. అనంతరం ప్రధాని మోడీ సమాధానం ఇవ్వనున్నారు.

జమిలీపై కోవింద్ కమిటీ నివేదిక

త్వరలో క్యాబినెట్ ముందుకు

ఢిల్లీ: వంద రోజుల ఎజెండాలో భాగంగా సాధ్యమైనంత త్వరగా 'ఒకే దేశం.. ఒకే ఎన్నికలు' సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ ఇచ్చిన నివేదిక కేంద్ర క్యాబినెట్ ముందుకురానుంది. ఇందుకు కేంద్ర న్యాయశాఖ సంసిద్ధమవుతున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వరుసగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలి వంద రోజుల్లో చేపట్టే కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలని లోక్‌సభ ఎన్నికలకు ముందే ప్రధాని మోడీ అన్ని శాఖలకు సూచించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో న్యాయశాఖలోని శాసన విభాగం అందుకు సిద్ధమవుతోంది. జమిలీ ఎన్నికలపై అధ్యయనం చేసిన రామ్‌నాథ్ కోవింద్



నేతత్వంలోని కమిటీ ఈ ఏడాది మార్చి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నివేదిక అందించింది. లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత వంద రోజుల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని అందులో సిఫారసు చేసింది. వీటితోపాటు మూడు స్థాయిల ఎన్నికలకు ఉమ్మడి ఓటర్ల జాబితా, ఓటరు కార్డులను రూపొందించాల్సిన అవసరముందని సూచించింది.

మరోవైపు ఇదే అంశంపై అటు న్యాయశాఖ కూడా త్వరలోనే తన నివేదికను అందజేయనున్నట్లు సమాచారం. లోక్‌సభ, అసెంబ్లీతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించాలని సూచించనున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ఎన్నికలను 2029 నుంచి అమలుచేయాలని, ఒకవేళ హంగ్ ప్రభుత్వం లేదా అవిశ్వాసం వంటి సందర్భాలు ఎదురైతే ఏకీకత ప్రభుత్వం కోసం నిబంధనను సిఫారసు చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి.

ప్రాణాంతక ఆయుధాలను నిషేధించాలి

(మొదటిపేజీ తరువాయి)

అత్యవసరం వుంది. అంతిమంగా వాటి వినియోగాన్ని నిషేధించాలి." అని పోప్ విజ్ఞప్తి చేశారు. "గొప్పదైన, సక్రమమైన మానవ నియంత్రణను ప్రవేశపెట్టడానికి సమర్థవంతమైన, నిర్దిష్టమైన నిబద్ధత నుంచి ఇది ప్రారంభమవుతుంది. ఒక మానవుని ప్రాణాన్ని తీసేయడానికి యంత్రాలను ఎన్నడూ ఎంపిక చేసుకోరాదు." అని ఆయన వ్యాఖ్యానించారు.

జీ-7 సదస్సుకు హాజరైన తొలి కేథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్, ఆయుధ పరిశ్రమ పట్ల ఎప్పుడూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ వుంటారు. యుద్ధాలు, మరణాల నుంచి లాభాలను ఆర్జించరాదని ఆయన వ్యాఖ్యానించారు. కృత్రిమ మేధస్సును ఇప్పటికే యుద్ధ రంగాల్లో ఉపయోగిస్తున్నారు. ఆధునిక యుద్ధ తంత్రాల్లో దీన్ని ఉపయోగించాలన్న ఆలోచన వల్ల పెరిగే ఘర్షణల ముప్పు, నిర్ణయాలు తీసుకోవడంలో మానవుల పాత్ర వంటి అంశాలపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కృత్రిమ మేధస్సు చాలా ఉత్తేజితకరమైన, భయాందోళనలు కలగచేసే సాధనమని ఆయన సదస్సులో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. ఎఐ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని, అయితే అది సురక్షితమైన, నైతికమైన సాధనం కాదని అన్నారు. యంత్రాలపై ఆధారపడడం ద్వారా మానవులు తమకు తాము నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని మనం లాగేసుకోరాదని ఆయన హెచ్చరించారు.

కవితతో కేటీఆర్ ములాఖాత్

(మొదటిపేజీ తరువాయి)

చర్యలపై చర్చించారు. అయితే ఈ సందర్భంగా కవిత పూర్తి ధీమాగా కన్పించారని తెలిసింది. ధైర్యంగా ఉన్నానని, తన గురించి ఆందోళన వద్దని చెప్పినట్టు సమాచారం. అయితే ఈ అక్రమ కేసును ఎదుర్కొనే దిశలో న్యాయ సలహాలు, సూచనలు అందించాలని అన్న కేటీఆర్‌ను కోరినట్లు తెలిసింది.

రెండు నెలల తర్వాత..

దాదాపు రెండు నెలల తర్వాత కేటీఆర్ కవితను కలిశారు. ఏప్రిల్ 14 న చివరిసారి బావ అనిల్‌తో కలిసి ములాఖాత్ అయ్యారు. అంతకు 21 రోజులకు ముందు (మార్చి 21) చివరిసారి తల్లి శోభరావు, కవిత ఆడపడుచు సౌమ్య (సంతోష్ సోదరి)తో వెళ్లి కలిసారు. మార్చి 15 న కవితను ఈడీ అరెస్ట్ చేసిన తర్వాత ... కేటీఆర్, హరీశ్‌రావులు హుటాహుటిన ఢిల్లీ వచ్చారు. ఈడీ కస్టడీలో మొదటి ఐదు రోజులు కేటీఆర్ కవితను కలిసి మనోధైర్యం నింపారు. న్యాయపరంగా ఈ కేసును ఎదుర్కోవడంలో పూర్తి మద్దతుని చ్చారు. తీహార్ జైలుకు వెళ్లిన తర్వాత కవితను కలవడం ఇదే తొలిసారి.

మార్చి 15న సోదాల పేరుతో హైదరాబాద్‌లోని ఆమె నివాసానికి ఈడీ అధికారులు వెళ్లి అరెస్ట్ చేశారు. అదే రోజు రాత్రి ఢిల్లీకి తరలించారు. మార్చి 15న రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరుపరుచగా, ఈడీ కస్టడీకి అనుమతించింది. ఇలా రెండు దఫాలుగా ఈడీ కస్టడీని పొడగించిన కోర్టు, మార్చి 26న జ్యూడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను పోలీసులు తీహార్ జైలుకు తరలించారు. జ్యూడీషియల్ కస్టడీలో ఉండగానే, ఏప్రిల్ 11న తీహార్ జైల్‌లోనే సీబీఐ ఆమెను అదుపులోకి తీసుకుంది.

కారు స్టీరింగ్ ఎవరికి?

(మొదటిపేజీ తరువాయి)

ఆధారంగా త్వరలోనే పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయించారు. ఈ మీటింగుకు సంబంధించిన తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు. దీంతోపాటు అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీలోని వివిధ స్థాయి కార్యకర్తలకు, కమిటీల్లోని ప్రతినిధులకు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించాలని భావించినప్పటికీ లోక్‌సభ ఎన్నికల వల్ల అది సాధ్యం కాలేదు. అందువల్ల ఇప్పుడు ఆ శిక్షణా శిబిరాలకు శ్రీకారం చుట్టాలని కేసీఆర్ నిర్ణయించారు. సంబంధిత షెడ్యూల్‌ను రూపొందించాలంటూ ఆయన నేతలను ఆదేశించారు.

వాయనాడ్ నుంచి ప్రియాంక పోటీ..!

(మొదటిపేజీ తరువాయి)

విషయం తెలిసిందే. నిబంధనల ప్రకారం.. ఫలితాలు వెలువడిన తర్వాతి 14 రోజులలోపు ఆ అభ్యర్థి మరో స్థానానికి రాజీనామా చేయాలి. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ వాయనాడ్‌సీటుని వదులుకోనున్నట్లు సీనియర్ కాంగ్రెస్ నేత శుక్రవారం తెలిపారు. ఇటీవల వాయనాడ్ పర్యటన సమయంలో రాహుల్ గాంధీ.. ఏ నియోజకవర్గాన్ని వదులుకోవాలనే డైలమాలో ఉన్నట్లు ప్రకటించారు. అయితే తన నిర్ణయం అందరికీ సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ క్రమంలోనే వాయనాడ్ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం ఉందని ఆ సీనియర్ నేత స్పష్టం చేశారు. రెండేండ్ల క్రితమే రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారని, అయితే ఆ విషయాన్ని ఎవరికీ చెప్పలేదని అన్నారు. ఈ రెండు సీట్లలో ఒకదానికి రాజీనామా చేసే అంశంపై త్వరలో పార్టీ ప్రకటన విడుదల చేస్తుందని తెలిపారు.

పెద్దపల్లిలో అమానుషం

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళనకు దిగారు. చిన్నారి తల్లిదండ్రులతో కలిసి కరీంనగర్ రాజీవ్ రహదారిపై బైటాయించారు. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులుతెలిపిన వివరాల ప్రకారం.. కాట్నపల్లిలోని ఓ రైస్‌మిల్లులో బీహార్‌కు చెందిన వలస కూలీలు అక్కడే నివాసం ఉంటూ మిల్లులో పని చేస్తున్నారు. బీహార్‌లోని విశాలి జిల్లాకు చెందిన వినోద్‌మజ్జి అలియాస్ రాజ్‌కుమార్(28) మిల్లులో హమాలీగా పని చేస్తున్నాడు. మిల్లులో తను ఉండే గది దగ్గరలోనే మరో గదిలో మరో కుటుంబం ఉంటోంది. వారికి ఆరేండ్ల చిన్నారి ఉంది. ఈ క్రమంలో గురువారం (13వ తేదీ) అర్ధరాత్రి కరెంటు పోవడంతో రాజ్‌కుమార్ బయటకు వచ్చాడు. అదే సమయంలో తన గది సమీపంలోనే ఆరుబయట తోటి కార్మికుని కుటుంబం పడుకోగా.. చిన్నారి తల్లి పక్కన నిద్రిస్తోంది. అది గమనించి అతను చిన్నారి నోరు మూసి చప్పుడు కాకుండా అక్కడి నుంచి ఎత్తుకెళ్లి మిల్లు వెనుక భాగంలోని నిర్మానుష్య ప్రాంతంలో లైంగికదాడి చేసి గొంతు నులిమాడు. అపస్మారక స్థితికి చేరిన చిన్నారి ఊపిరి ఆడక ప్రాణం వదిలింది. అదే రాత్రి అక్కడి నుంచి రాజ్‌కుమార్ పరారయ్యాడు. కొద్దిసేపటికి పక్కలో పాప కనిపించక పోవడంతో భయపడిన తల్లి బోరున విలపిస్తూ మిగతా కూలీలను నిద్రలేపింది. వారంతా అదే రాత్రి చుట్టుపక్కల గాలించగా.. మిల్లు వెనుక భాగంలో చిన్నారి మృతదేహాన్ని గుర్తించారు. తెల్లవారే సరికే విషయం కాట్నపల్లి, సుల్తానాబాద్ పట్టణం వరకూ తెలియడంతో పెద్దఎత్తున జనం చేరుకున్నారు. చిన్నారిని దుండగుడు నోరు మూసి ఎత్తుకెళ్తున్న దృశ్యం సీసీ కెమెరాలో స్పష్టంగా కనిపిస్తోంది. పాపను చిదిమేసిన వాడిని ప్రాణంతో వదలకూడదని, వెంటనే ఉరి తీయాలంటూ బాలిక తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపిన పోలీసులు రాత్రంతా నిందితుని కోసం గాలించి ఉదయం పట్టుకున్నారు. ఈ అమానవీయ ఘటనపై స్పందించిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు కరీంనగర్ వెళ్లే రాజీవ్ రహదారిపై ధర్నా చేశారు.

ప్రతిభకు ప్రోత్సాహం..



రామ్‌గోపాల్ వర్మ

చిత్ర పరిశ్రమలోకి రావాలనుకునే యువ ప్రతిభావంతులను ప్రోత్సహించడమే తమ ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ లక్ష్యమని దర్శక, నిర్మాత రామ్ గోపాల్ వర్మ అన్నారు. ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ వివరాలను శుక్రవారం రామ్ గోపాల్ వర్మ మీడియాకి వివరించారు. ఈ కార్యక్రమంలో పోటీకి ఎంపికైన షార్ట్ ఫిలింస్ మేకర్స్, ఆర్జీవీ డెన్ ప్రొడ్యూసర్ రవి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఈ కాంటెస్ట్‌కు ఎంట్రీలు రావడం విశేషం.

దర్శక, నిర్మాత రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ, 'మొదటి సినిమా 'శివ' సమయంలో నా గురించి ఎవరికీ తెలియదు. ఆ సినిమా ప్రేక్షకాదరణ పొందింది కాబట్టి రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో అందరికీ తెలిసింది. కానీ ప్రతిభ ఉండి నాలా ఇంకా ప్రపంచానికి తెలియాల్సిన వారు ఎంతో మంది ఉన్నారు. ముందు మన కాన్సెప్ట్ చెప్పేందుకు ఎవరో ఒకరు అవకాశం ఇవ్వాలి కదా. అలాంటి వారికి ఇండస్ట్రీతో ఒక యాక్సెస్ ఇచ్చే ఉద్దేశంతో నిర్వహిస్తున్న కాంటెస్ట్ ఆర్జీవీ యువర్ ఫిల్మ్. ఈ కాంటెస్ట్ అనౌన్స్ చేసిన తర్వాత దాదాపు 400 ఎంట్రీలు వచ్చాయి. ఇవి వివిధ రాష్ట్రాల నుంచి కూడా ఉన్నాయి. వీటిలో 11 షార్ట్ ఫిలింస్ షార్ట్ లిస్ట్ చేసి ఎంపిక చేశాం. నార్త్ ఇండియా నుంచి కూడా వచ్చాయి గానీ అవి షార్ట్ లిస్ట్ కాలేదు. షార్ట్ లిస్ట్ అయిన వాటిని సోషల్ మీడియాలో పోల్‌కు పెట్టి ప్రేక్షకులు ఎక్కువమంది బెస్ట్ డైరెక్టర్‌గా ఓటు వేసిన వారికి మా సంస్థలో అవకాశం ఇస్తాం. ఒక్క డైరెక్టర్స్ అనే కాదు. డీవోపీ, మ్యూజిక్ డైరెక్షన్ ఇలా..ప్రతి క్రాఫ్టులో టాలెంటెడ్ వారిని సెలెక్ట్ చేస్తున్నాం. ఈ పోల్‌కు రెండు వారాల టైమ్ తీసుకుంటాం. ఈ కాంటెస్ట్‌లో సెలెక్ట్ అయిన వారి ప్రతిభను ముందుగా మా సంస్థలో ఉపయోగించుకోవాలనేది నాది, ప్రొడ్యూసర్ రవి స్వార్థం (నవ్వుతూ). ఈ కాంటెస్ట్ ద్వారా ఎంపిక చేసిన సాంకేతిక నిపుణుల వివరాలను, తీయబోయే సినిమాల గురించి త్వరలోనే తెలియజేస్తాం' అని తెలిపారు.

నవచిత్రం

లేడీ బాస్ నీరా వాసుదేవ్




శ్రీ లీల

హీరో నితిన్ నటిస్తున్న యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'. ఇందులో శ్రీలీల ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తుంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. శ్రీలీలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఆమె పాత్రను లేడీ బాస్ నీరా వాసుదేవ్‌గా పరిచయం చేశారు. శ్రీలీల టైట్ సెక్యూరిటీతో ప్రైవేట్ జెట్‌లో దిగినట్లు ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. ఆమె వెయిట్ తెలియకపోయినా హెడ్ వెయిట్ ఇన్ఫినిటీ. ఆమె యారోగెంట్ క్యారెక్టర్‌లో కనిపిస్తుంది. టీజర్‌లో 'జ్యోతీ, సునామీలో టి సైలెంట్ ఉండాలి... నా ముందు నువ్వు సైలెంట్‌గా ఉండాలి' అని శ్రీలీల చెప్పిన డైలాగ్ అలరించింది. మూవీలో నితిన్ పాత్రకు శ్రీలీల పాత్ర పూర్తి భిన్నంగా ఉంటుంది. విజువల్స్ గ్రాండ్‌గా అనిపించాయి. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్-క్లాస్‌గా ఉన్నాయి. రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న ఈ సినిమా విడుదల కానుంది.

కన్నప్ప సినిమా కాదు.. మన చరిత్ర





విష్ణు

విష్ణు మంచు నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం 'కన్నప్ప'. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల పై డా.మోహన్ బాబు నిర్మించిన ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ చిత్ర టీజర్‌ను రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.

ఈ సందర్భంగా డా.మోహన్ బాబు మాట్లాడుతూ, 'కన్నప్ప ఏ తరానికి అయినా కొత్తగానే ఉంటుంది. భక్తి భావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించాం. ఎంతో వ్యయప్రయాసలతో నిర్మించాం. భారత దేశంలోని నాలుగు మూలల ఉన్న మహా నటుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. శరత్ కుమార్ తీసిన 'పెదరాయుడు' సినిమాను నేను తీశాను. ఎలాంటి పాత్రనైనా అవలీలగా శరత్ కుమార్ పోషించగలరు. ఇది కేవలం భక్తి చిత్రమే కాదు. అన్ని రకాల అంశాలుంటాయి. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీశాం. ముందుగా కన్నప్ప కోసం కృష్ణంరాజుతో మాట్లాడాం. విష్ణు కోసం కన్నప్ప తీయాలని అనుకుంటున్నానని చెబితే.. ప్రభాస్ కోసం రాసుకున్న కథను కూడా కృష్ణంరాజు ఇచ్చేశారు. నిర్మాతగా నాకు మాత్రమే కాకుండా.. కన్నప్ప టీంకు ప్రజలందరి ఆశీస్సులు కావాలి. ఈసినిమా తప్పకుండా అలరిస్తుంది' అని అన్నారు.

'కన్నప్ప'ను ప్రతీ ఒక్క ప్రేక్షకుడు భుజానికి ఎత్తుకుని ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అభిమానుల నుంచి వస్తున్న సపోర్ట్‌ని చూస్తూనే ఉన్నాను. అందుకే వాళ్లలోంచి కొంత మందిని ఇక్కడకు పిలిచాను. 2014లో కన్నప్ప జర్నీ ప్రారంభమైంది. నా తండ్రి మోహన్ బాబు, విన్ని, వినయ్ ఇచ్చిన ప్రోత్సాహం వల్లే కన్నప్పను తెరపైకి తీసుకురాగలిగాను. కన్నప్ప మైథాలజీ కాదు.. కన్నప్ప మన చరిత్ర. కన్నప్ప నా బిడ్డలాంటిది. ఈ కన్నప్ప కోసం ఇంత మంది ఆర్టిస్టులని ఎందుకు తీసుకున్నామనేది సినిమా చూస్తేనే అందరికీ అర్థమవుతుంది. చరిత్రలో నిలిచిపోయే సినిమా తీస్తున్నామని ముందుకు వెళ్లాం. ఈ కన్నప్ప మీ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా.

- మంచు విష్ణు

'ఈసినిమాలో నాకు నా ఆర్టిస్టులే బలం. విష్ణు చేసిన యాక్టింగ్, పడిన కష్టం గురించి నేను ఎంత చెప్పినా తక్కువే. విష్ణు, శరత్ కుమార్, మోహన్ బాబు అంత డెడికేటెడ్‌గా పని చేశారు. ప్రతీ ఒక్కరూ అద్భుతంగా నటించారు. నా అంచనాలని మించి నటించారు. రామాయణం, మహాభారతం మైథాలజీ కాదు.. అది మన చరిత్ర. సౌత్, నార్త్ అని ఉండదు. ఓ భక్తుడి కథను చెప్పాం. మనం దేవుడి దగ్గరకు వెళ్లి కోరికలు కోరుతాం. కానీ ఏం కోరకుండా దేవుడికే నేత్రాలను సమర్పించారు కన్నప్ప. అలాంటి గొప్ప భక్తుడి కథను చెప్పాం. అంతకంటే గొప్ప కథ ఇంకెక్కడ దొరుకుతుంది' అని ముఖేష్ కుమార్ సింగ్ చెప్పారు.

శరత్ కుమార్ మాట్లాడుతూ,'కన్నప్ప కేవలం సినిమా కాదు.. మన చరిత్ర. ప్రతీ ఒక్కరూ తమ తమ పాత్రల్లో జీవించారు. ఇంకా ఇప్పటికీ ఆ పాత్రల్లోనే ఉండిపోయాం. చరిత్రను అందరూ మర్చిపోతున్నారు. మనం మన చరిత్రను చెప్పుకోవాలి. కన్నప్పను అందరూ వీక్షించాలి' అని అన్నారు. మధుబాల మాట్లాడుతూ, 'ఇలాంటి ప్రాజెక్ట్‌లో నటించడం ఆనందంగా, గర్వంగా ఉంది' అని తెలిపారు. ప్రీతి ముకుందన్ మాట్లాడుతూ, 'ఇందులో ఓ మంచి పాత్ర పోషించినందుకు చాలా హ్యాపీగా ఉంది' అని చెప్పారు.



బాల్యాన్ని గుర్తు చేసే కమిటీ కుర్రోళ్ళు

'పెరిగి పెద్దై బాధ్యతలను మోస్తున్న పెద్దవాళ్లైనా, యువత అయినా ఏదో ఒక సందర్భంలో చిన్నతనమే బావుందని అనుకుంటాం. అలా అనుకోవటం కూడా నిజమే. ఎలాంటి పొరపచ్చాలు, అడ్డుగోడలు, బాధలు లేకుండా స్నేహితులతో కలిసి సరదాగా గడిపే బాల్యమే ఎంతో గొప్పది. ఈ పాయింట్‌ను బేస్ చేసుకుని రూపొందుతున్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'.

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందుతోన్న ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు.

పక్కా ప్లానింగ్‌తో మేకర్స్ అనుకున్న సమయానికి కన్నా ముందే సినిమా షూటింగ్‌ను పూర్తి చేయటం విశేషం. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. త్వరలోనే విడుదలకు సిద్ధమవుతుంది.

ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ శుక్రవారం ఈ చిత్ర టీజర్ విడుదల చేసింది. హీరో నితిన్ సోషల్ మీడియా వేదికగా టీజర్‌ను లాంచ్ చేసి, మేకర్స్‌కు అభినందనలు తెలిపారు.

కొంత మంది యువకులు వారి బాల్యాన్ని తలుచుకుంటే అప్పట్లో ఆటలు ఆడుకుంటూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరదాగా గడిపిన రోజులను గుర్తుకు తెచ్చుకుంటారు. చిన్నతనంలో వాళ్లందరూ కలిసి ఓ ఇడ్లీ అంగట్లో ఇడ్లీలు తినటం, పంపు సెట్టుకాడా సరదాగా స్నానాలు చేయటం వంటి సన్నివేశాలను మనం చూడొచ్చు. అలాగే టీనేజ్‌లో మనసుకు నచ్చిన అమ్మాయిలను ప్రేమించటం, ఆ సందర్భంలో జరిగిన కామెడీని వారు గుర్తుకు తెచ్చుకోవటం వంటి సన్నివేశాలు టీజర్‌ని మరింత ఆసక్తికరంగా ఉండేలా చేశాయి. ఇదే టీజర్‌లో ఊర్లో జరిగే గొడవలను కూడా చూడొచ్చు. అసలు సరదాగా ఉండాల్సిన యువత ఊళ్లో గొడవల్లో ఎందుకు తలదూర్చుతారు?, ఆ గొడవల కారణంగా వారి జీవితాలు ఎలాంటి మలుపులు తీసుకున్నాయనే విషయాలు తెలియాలంటే సినిమా వచ్చే వరకు ఆగాల్సిందే అని మేకర్స్ అంటున్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు - పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక, రచన, దర్శకత్వం - యదు వంశీ.



చైతన్య రావ్, సూర్య

ఫాదర్స్ డే స్పెషల్‌గా ఆహాలో స్ట్రీమింగ్

చైతన్య రావ్, యష్ణ చౌదరి లీడ్‌రోల్స్‌లో నటించిన చిత్రం 'డియర్ నాన్న'. సూర్య కుమార్ భగవాన్ దాస్, సంధ్య జనక్, శశాంక్, మధునందన్, సుప్రజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. అంజి సలాది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాకేష్ మహంకాళి నిర్మించారు. ఫాదర్ డే స్పెషల్ గా ఈ చిత్రం శుక్రవారం నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. కరోనా బ్యాక్‌డ్రాప్, ఫాదర్ ఎమోషన్, చైతన్య రావ్, సూర్య కుమార్ భగవాన్ దాస్ మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ చాలా క్యూరియాసిటీని పెంచాయి.

ప్రొడక్షన్ వ్యాల్యూస్, కంటెంట్ యూనిక్‌గా ఉన్నాయి. ఫ్యామిలీ ఎమోషన్స్ ముఖ్యంగా ఫాదర్ అండ్ సన్ మధ్య వచ్చే సీన్స్ మనసుని హత్తుకున్నాయి. ఫాదర్స్ డే కి డియర్ నాన్న పర్ఫెక్ట్ ట్రీట్ అని చిత్ర బృందం తెలిపింది.

ఈ చిత్రంలో సివిఎల్ నరసింహ, ఆదిత్య వరుణ్, వినీల్ ఇతరకీలక పాత్రలు పోషించారు. అనిత్ కుమార్ మాధాడి డీవోపీగా పని చేసిన ఈ చిత్రానికి గిఫ్టన్ ఎలియాస్ మ్యూజిక్ డైరెక్టర్‌గా, శ్రవణ్ కటికనేని ఎడిటర్‌గా, కృష్ణ చైతన్య లిరిక్స్ అందిస్తుండగా పివిఎన్ఎస్ రోహిత్ పాటల్ని పాడారు.

ఆటలు

విజయంతో ముగించాలని!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ గ్రూప్ దశను అజేయంగా ముగించేందుకు టీమ్ ఇండియా ఎదురుచూస్తుంది. గ్రూప్-ఏలో వరుసగా ఐర్లాండ్, పాకిస్థాన్, అమెరికాలను చిత్తు చేసిన భారత్ నేడు పసికూన కెనడాతో తలపడనుంది. అమెరికాతో మ్యాచ్‌లో తరహాలోనే నేడు కెనడా జట్టులోనూ భారత సంతతి ఆటగాళ్లు ఎక్కువగా ఉన్నారు. అయితే, గ్రూప్ దశలో అజేయంగా నిలిచే భారత ప్లాన్‌కు వరుణుడు ఆటంకం కలిగించే అవకాశం ఎక్కువగా ఉంది. నేడు భారత్, కెనడా మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది.

- నేడు కెనడాతో భారత్ పోరు
- గ్రూప్ దశలో రోహిత్‌సేన చివరి పోరు
- మ్యాచ్‌కు పొంచి ఉన్న వర్షం ముప్పు
- రాత్రి 8 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

నవతెలంగాణ-లాడర్‌హిల్

పొట్టి ప్రపంచకప్‌లో భారత్ తొలిసారి మరో స్టేడియంలో ఆడేందుకు రంగం సిద్ధం చేసుకుంది. వార్మప్ మ్యాచ్ సహా గ్రూప్-ఏ దశలో మూడు మ్యాచులను టీమ్ ఇండియా న్యూయార్క్‌లోని నాసా కౌంటీ అంతర్జాతీయ స్టేడియంలోనే ఆడేసింది. వార్మప్ సహా మూడు మ్యాచుల్లోనూ మెరుపు విజయాలు నమోదు చేసింది. ఆరు పాయింట్లతో గ్రూప్-ఏలో అగ్రస్థానంలో కొనసాగుతున్న టీమ్ ఇండియా ఇప్పటికే సూపర్ 8 బెర్త్ సొంతం చేసుకుంది. సూపర్8లో అడుగు పెట్టేందుకు గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో విజయం సాధించటంపై భారత్ ఇప్పుడు కన్నేసింది. ఫ్లోరిడాలోని లాడర్‌హిల్ స్టేడియంలో నేడు కెనడాతో భారత్ ముఖాముఖి తలపడనుంది. ప్రపంచ క్రికెట్ అగ్రజట్టు భారత్‌తో పసికూన కెనడా తలపడనుండటం ఇదే ప్రథమం. లాడర్‌హిల్ వేదికగా భారత్, కెనాడా మ్యాచ్ నేడు.

యశస్వికి చోటు కష్టమే

టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు ఎక్స్ ఫ్యాక్టర్ అవుతాడనుకున్న యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌కు నేడు కెనడాతో మ్యాచ్‌లోనూ చోటు లభించటం కష్టంగానే కనిపిస్తోంది. భారత్ ఇప్పటికే సూపర్8కు చేరుకోవటంతో పసికూన కెనడాతో మ్యాచ్‌కు సీనియర్లకు విశ్రాంతి ఇవ్వటం ఆనవాయితీ. కానీ గ్రూప్ దశలో మూడు మ్యాచుల్లోనూ బ్యాటర్లు ఆశించిన ప్రదర్శన చేయలేదు. పేస్ స్వర్గధామ పిచ్‌పై బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో ఫ్లోరిడాలో బ్యాటర్లు పరుగుల వేటలో దూకుడు చూపించాలని అనుకుంటున్నారు. దీనికి తోడు ఓపెనర్ విరాట్ కోహ్లి మూడు ఇన్నింగ్స్‌ల్లోనూ విఫలమయ్యాడు. నేడు కెనడాతో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి కచ్చితంగా ఆడనున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకుంటే తప్ప యశస్వి జైస్వాల్‌కు తుది జట్టులో చోటు దక్కటం కష్టమే. వికెట్ కీపర్ సంజు శాంసన్ సైతం తుది జట్టులో చోటు కోసం ఎదురుచూస్తున్నాడు. భారత జట్టులో నిలకడగా రాణిస్తున్న బ్యాటర్ రిషబ్ పంత్. నేడు పంత్ విశ్రాంతి తీసుకుంటే సంజు శాంసన్‌కు పిలుపు దక్కొచ్చు. ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా సహా శివం దూబె, హార్దిక్ పాండ్యలు సైతం బ్యాట్‌తో మెరవాలని ఆశిస్తున్నారు. అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్‌తో కలిసి జశ్‌ప్రీత్ బుమ్రా మరోసారి పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు.

కెనడా పోటీ ఇవ్వగలదా?!

పసికూన కెనడా గ్రూప్-ఏలో ఆడిన మూడు మ్యాచుల్లో రెండింట పరాజయం చవిచూసింది. పాకిస్థాన్, అమెరికా చేతిలో ఓడిన కెనడా.. మరో పసికూన ఐర్లాండ్‌పై విజయం సాధించింది. కెనడా క్రికెట్ జట్టు చరిత్రలోనే నేడు అత్యంత కీలక మ్యాచ్ ఆడనుంది. అగ్రజట్టు భారత్‌తో ఆడటం కెనడాకు ఇది తొలిసారి. దీంతో ఫలితం గురించి ఆలోచన లేకుండా ఉత్తమ ప్రదర్శన చేయాలని ఆ జట్టు



భావిస్తుంది. ఇక కెనడా జట్టులోనూ భారత సంతతి ఆటగాళ్లు ఎక్కువగా ఉన్నారు. ఆరోన్ జాన్సన్, నవనీత్, పర్గాట్ సహా శ్రేయాస్ మోవవ్వ, రవీందర్‌పాల్ సింగ్‌లు కెనడాకు కీలకం కానున్నారు. కలీమ్ సనా, జెరెమీ, హేలిగర్, బిన్ జాఫర్‌లు బంతితో ముఖ్య భూమిక పోషించేందుకు ఎదురుచూస్తున్నారు. న్యూయార్క్‌తో పోల్చితే బ్యాటింగ్‌కు కాస్త మెరుగైన లాడర్‌హిల్ పిచ్‌పై భారత బ్యాటర్ల దూకుడును నిలువరించటం కెనడా బౌలర్లకు శక్తికి మించిన పని కానుంది.

వర్షం ప్రమాదం

భారత్ ఇప్పటివరకు న్యూయార్క్‌లో డ్రాప్ ఇన్ పిచ్‌లపై ఆడింది. బ్యాటింగ్‌కు ఏమాత్రం అనుకూలించిన పిచ్‌పై మెరుగైన ప్రదర్శనతో మూడు విజయాలు సాధించింది. లాడర్‌హిల్ పిచ్ కాస్త భిన్నంగా ఉండనుంది. పరుగుల వరద పారకున్నా బ్యాటింగ్, బౌలింగ్‌కు సమతూకం ఉండనుంది. కానీ వాతావరణ పరిస్థితులు ఆందోళనకు దారితీస్తున్నాయి. ఇక్కడ నేపాల్, శ్రీలంక మ్యాచ్ వర్షంతో రద్దు అయ్యింది. ఈ వారం అంతా వరదలతో కూడిన వర్షం సూచనలు ఉన్నాయి. నేడు



సైతం భారీ వర్షం సూచనలు ఉన్నాయి. దీంతో భారత్, కెనడా మ్యాచ్‌కు వరుణుడు అంతరాయం కలిగించే ప్రమాదం ఎక్కువగా ఉంది. ప్రతికూల పరిస్థితులతో మ్యాచ్ ముందు రోజు టీమ్ ఇండియా ప్రాక్టీస్ సెషన్ సైతం సాధ్యపడలేదని సమాచారం. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, శివం దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, జశ్‌ప్రీత్ బుమ్రా.

కెనడా : ఆరోన్ జాన్సన్, నవనీత్ దాలివాల్, పర్గాట్ సింగ్, నికోలస్ కిర్టన్, శ్రేయాస్ మోవ్వ (వికెట్ కీపర్), రవీందర్‌పాల్ సింగ్, బిన్ జాఫర్ (కెప్టెన్), కలీమ్ సనా, దిలాన్, జునైద్ సిద్దికి, జెరెమీ గార్డన్.

పీఈటీల పదోన్నతులకు లైన్‌క్లియర్

అడ్డంకులను తొలగిస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పు



హైదరాబాద్ : వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, భాషా పండితుల పదోన్నతులకు లైన్ క్లియర్ అయ్యింది. 2017, 2019లో పీఈటీలు, భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేస్తూ 10479 పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతీకరించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని న్యాయస్థానంలో సవాల్ చేయగా.. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ పోస్టుల ఉన్నతీకరణ, పదోన్నతుల ప్రక్రియను సమర్థిస్తూ తీర్పు వెలువరించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుపై కొందరు ఎస్జీటీలు సుప్రీంకోర్టుకు వెళ్లారు. శుక్రవారం సుప్రీంకోర్టులో ఈ కేసు విచారణకు రాగా.. హైకోర్టు డివిజన్ బెంచ్ నిర్ణయాన్ని సమర్థిస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరిస్తూ.. ఎస్జీటీల దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక న్యాయవాదిని నియమించి పీఈటీల పదోన్నతులకు అనుకూలంగా తీర్పు రావడానికి కషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, విద్యాశాఖ ఉన్నతాధికారులకు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ (పెటా టిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. కష్ణమూర్తి గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. పీఈటీలకు స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్)గా పదోన్నతులు కల్పించేందుకు ఏ విధమైన అడ్డంకులు లేనందున.. తక్షణమే వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించాలని ఈ సందర్భంగా పెటా టిఎస్ నాయకులు కోరారు.

రేసులోనే ఇంగ్లాండ్!

నార్త్‌సౌండ్ : డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్ సూపర్8 ఆశలు సజీవంగా నిలుపుకుంది. గ్రూప్-బిలో ఓమన్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన ఇంగ్లాండ్ నెట్‌రన్‌రేట్‌గా అమాంతం మెరుగుపర్చుకుంది. స్పిన్నర్ ఆదిల్ రషీద్ (4/11), పేసర్లు మార్క్‌వుడ్ (3/12), జోఫ్రా ఆర్చర్ (3/12) మ్యాజిక్‌తో ఓమన్ 13.2 ఓవర్లలో 47 పరుగులకు కుప్పకూలింది. ఓమన్ బ్యాటర్లలో షోయబ్ ఖాన్ (11) ఒక్కడే రెండెంకల స్కోరు సాధించాడు. స్వల్ప లక్ష్యాన్ని ఇంగ్లాండ్ 3.1 ఓవర్లలోనే ఊదేసింది. జోశ్ బట్లర్ (24 నాటౌట్), ఫిల్ సాల్ట్ (12), జానీ బెయిర్‌స్టో (8 నాటౌట్) రాణించారు. మరో 101 బంతులు ఉండగానే విజయం సాధించిన ఇంగ్లాండ్ నెట్‌రన్‌రేట్‌లో స్కాట్లాండ్‌ను అధిగమించింది. ఇంగ్లాండ్ తన చివరి మ్యాచ్‌లో నమీబియాతో ఆడనుంది.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కూరలు పిరం... పప్పులు కొనలేం...

వినియోగానికి సరిపడా లేని సాగు విస్తీర్ణం...



- పంట దిగుబడులొచ్చే వరకు ధరల మంటలే
- ప్రతి ఏటా ఇదే తంతు.. పట్టించుకోని ప్రభుత్వాలు
- సబ్సిడీ ఎత్తేయడంలో సాగుకు ఆసక్తి చూపని రైతులు
- ఇతర రాష్ట్రాల నుంచి అధిక దిగుమతులు
- మార్కెట్ సౌకర్యం కల్పించాలంటున్న అన్నదాతలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/ మొఫిసిల్ యంత్రాగం

'ఏం కొనేటట్టులేదు.. ఏం తినేటట్టులేదు. నాగులో నాగన్న... ఈ ధరల మీద ధరలు పెరిగే నాగులో నాగన్న' అనే పాట పాతదే అయినా వర్తమానానికి వర్తిస్తుంది. సేరు పప్పుకొనబోతే సెటాకంత రాకపాయే... కిలో కాయలు కొందామంటే పావు కిలో రాకపాయే అన్నట్టు ఉంది మార్కెట్‌లో కాయగూరలు, పప్పు ధరల పరిస్థితి. మార్కెట్ మాయా జాలంతో పండించే రైతుకు గిట్టుబాటు ధర దక్కట్లేదు. వినియోగదారుల జేబుకు చిల్లులు పడుతున్నాయి. వినియోగానికి సరిపడ పంట రాష్ట్రంలో పండకపోవడం, ఏటా అకాల వర్షాల వల్ల పంట నష్టమేర్పడడంతో కాయకూరల ధరలు మండిపోతున్నాయి. దోసకాయ, దొండ, బెండ, వంకాయ, ఆలుగడ్డ ధరలు పైకి ఎగబకాయి. పచ్చిమిర్చి, క్యాప్సికం, బీర, కాకరకాయలైతే పావు కిలోకే సరిపెట్టేస్తున్నారు. కూరగాయలు, పప్పులే కాదు మాంసం, కోడిగుడ్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ఉల్లిని కొనలేని పరిస్థితి ఏర్పడింది. కాయకూరల సాగుకు సరైన ప్రోత్సహకాల్లేకపోవడం, సాగు చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కకపోవడంతో ఏటేటా సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. సెప్టెంబర్ నుంచి ఏప్రిల్ వరకు పంటలు పండుతాయి. దీంతో ఆగస్టు వరకు ఇతర రాష్ట్రాల మీదనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అప్పటిదాకా దళారులు కొరతను సృష్టించి ధరలు పెంచడం మామూలైంది. పంట చేతికందేవరకు ధరలు అందుబాటులోకి రావడం కష్టమేనని తెలుస్తోంది. దీనకంతటికీ ప్రభుత్వాల నిర్లక్ష్యమే. ప్రభుత్వాలు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తే కాయగూరల సాగు పెరిగే అవకాశం ఉంది. స్కూల్స్ ప్రారంభమైనందున ప్రభుత్వ స్కూల్స్‌లో మధ్యాహ్నభోజనం, హాస్టల్స్, రెసిడెన్షియల్స్‌లో భోజనం, టిఫిన్స్ విషయంలోనూ కాయగూరలు, పప్పుల ధరల ప్రభావం పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ధరలు పరిస్థితి, కూరగాయల సాగుపై బుధ, గురువారాల్లో నవతెలంగాణ బృందం పరిశీలించగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

ప్రోత్సాహమేది...?

రాష్ట్రంలో 41.75 లక్షల టన్నుల కూరగాయలు అవసరం. ప్రస్తుతం 23.46 లక్షల టన్నుల కూరగాయలే మాత్రమే ఉన్నాయి. 18.29 లక్షల టన్నుల కూరగాయల కొరత ఉంది. ఇది ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారుల అంచనా. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో భూములకు రేట్లు పెరగడంతో ఎక్కువమంది కూరగాయల సాగుకు ఆసక్తి చూపడం లేదు. దాంతో పాటు మార్కెటింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వాలు కల్పించడం లేదు. 2020-21 నుండి రాష్ట్రంలో కూరగాయల సాగులో సబ్సిడీలను ఎత్తివేశారు. విత్తనాలు, డ్రిప్, మల్చింగ్ పేపర్, పందిళ్ళు, ట్రెల్లిస్, ప్లాస్టిక్ క్రేట్స్ 50 శాతం సబ్సిడీ పై ఇచ్చేవారు. గత 4-5 ఏండ్లుగా ప్రభుత్వం ఉద్యాన శాఖ లో సబ్సిడీలను ఇవ్వడం లేదు. దీంతో రైతులు కూరగాయల పంటలు వేసేందుకు సుముఖత చూపడం లేదు. వ్యవసాయ ప్రణాళికలోనూ 70 లక్షల ఎకరాల్లో పత్తి, 60 లక్షల ఎకరాల్లో వరి సాగుకు ప్రభుత్వం అంచనా వేసింది. మిగతా 10 లక్షల ఎకరాలలో సే



కాయగూరలు, నూనెలు, పండ్లతోటలు, ఇతర పంటలు సాగు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వాల ప్రాధాన్యతల్లోనే ఈ పంటల సాగుకు సరైన ప్రోత్సాహం ఇవ్వడం లేదని తెలుస్తోంది.

హైదరాబాద్‌కు ఎక్కువగా తరలింపు...

ఉమ్మడి మెదక్ జిల్లాలో రోజువారీగా ప్రజలు వినియోగించే కాయగూరలకు సరిపడగా సాగు విస్తీర్ణం లేదు. సంగారెడ్డి జిల్లాల్లోని జహీరాబాద్, ఝరాసంఘం, న్యాల్‌కల్, కోహీర్ వంటి ప్రాంతాల్లో 12 వేల ఎకరాల్లో ఆలుగడ్డ, 2 వేల ఎకరాల్లో అల్లం పడిస్తారు. సంగారెడ్డి, సదాశివపేట, కొండాపూర్ ప్రాంతాల్లో 1500 ఎకరాల్లో ఉల్లిగడ్డ సాగు చేస్తున్నారు. దొండ, బెండ, దోస, చిక్కుడు, పచ్చిమిర్చి పండిస్తున్నప్పటికీ మార్కెట్ అవసరాలకు సరిపడ లేదు. దళారులు తోటపైనే సరుకును కొనుగోలు చేసి హైదరాబాద్ మార్కెట్‌కు తీసుకెళ్తుండడంతో స్థానికంగా కాయగూరల కొరత వల్ల ధరలు మండుతున్నాయంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కంది, పెసర, మినుము సాగు 2.50 లక్షల ఎకరాలపైనే ఉంది. అయితే పంట దిగుబడి చేతికొచ్చాక గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు ఇతర పంటల వైపు మళ్ళుతున్నారు. ప్రస్తుతం సాగు చేసిన పంట చేతికొచ్చే వరకు ధరల ప్రభావం ఇలాగే ఉంటుందని వ్యాపారులు పేర్కొన్నారు. గతంలో కాయగూరలు సాగు చేసే రైతులకు డ్రిఫ్, విత్తనాల సబ్సిడీ ఉండేది. ముఖ్యంగా కోల్డ్ స్టోరేజీల్లేకపోవడం వల్ల కూడా పంట నిల్వ ఉంచుకునే సదుపాయంలేదని రైతులు చెబుతున్నారు.

> **పెరిగిన పప్పుల ధరలు**
>
> పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణం పెరగకపోవడం, వర్షాల వల్ల పంట నష్టపోవడంతో వివిధ పప్పుల ధరలు కూడా పెరుగుతూ పోతున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో నాణ్యమైన కంది పప్పు ధర కిలో రూ.185 ఉంది. సాధారణ రకమైతే రూ.175 పలుకుతుంది. పెసర పప్పు ధర కూడా రూ.125, శనపప్పు ధర రూ.92, మినపప్పు ధర రూ.140 వరకు ఉంది.

చిత్తూరు, కర్నూల నుంచి ఖమ్మానికి...

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు వేల ఎకరాల్లో కూరగాయ పంటలు సాగవుతున్నాయి. పట్టణాలకు దగ్గరగా ఉన్న గ్రామాల్లోనే ఈ పంటలను ఎక్కువగా సాగు చేస్తున్నారు. 4000 మంది రైతులు 3400 ఎకరాల్లో కూరగాయ పంటలు సేద్యం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 1780 ఎకరాల్లో 200 మందికి పైగా రైతులు సేద్యం చేస్తుండగా.. కొత్తగూడెం జిల్లాలో 1600 మంది రైతులు సాగు చేస్తున్నారు. టమాటా అత్యధికంగా 500 ఎకరాలకు పైగా సాగవుతుండగా, బెండకాయ కూడా అంతే మొత్తంలో సేద్యం చేస్తున్నారు. దోసకాయ, మునగకాయలను సుమారు 400 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఆకుకూరలు 300 ఎకరాల్లో, కాకరకాయ, వంకాయ మరో 300 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రజల అవసరాలకు సరిపడా సాగు లేకపోవడంతో కర్నూల్, చిత్తూరు తదితర ప్రాంతాల నుంచి భారీ మొత్తంలో దిగుమతి చేసుకుంటున్నారు.

ఉమ్మడి రంగారెడ్డిలో రియల్ ఎస్టేట్ ప్రభావం..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని గ్రామీణా మండలాల్లో కూరగాయలు పండిస్తున్నారు. శంషాబాద్, శంకర్‌పల్లి, చేవెళ్ల, మహేశ్వరం, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాల్లో కూరగాయాలు సాగు చేస్తు_న్నారు. ఉల్లి 397 ఎకరాలు, అలుగడ్డ 28ఎకరాలు, కొత్తమీర 41ఎకరాలు, అన్ని రకాల కూరగాయాలు మొత్తం 66,222 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో నవాబుపేట, మర్పల్లి, పరిగి, తాండూర్, కోట్‌పల్లి, పూడూర్ మండలాల్లో కూరగాయాలు సాగు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వల్ల గతంలో కంటే కూరగాయాల సాగు తగ్గింది. అకాల వర్షాల వల్ల పంట దెబ్బతిని దిగుబడి తగ్గింది. దాంతో ధరలు కూడా పెరిగాయి.

ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో తగ్గుతున్న పంట

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూరగాయల సాగు క్రమంగా తగ్గుతోంది. 35,200 వేల ఎకరాలకు పైగా కూరగాయలను సాగు చేసేవారు. తాజాగా అధికారిక లెక్కల ప్రకారం 15 వేల ఎకరాల్లో సాగు తగ్గింది. నాగర్ కర్నూల్ జిల్లాలో 5 వేల ఎకరాలు, గద్వాలలో 3500 వేల ఎకరాలు, వనపర్తిలో 3500ఎకరాలు, నారాయణ పేటలో 3000 వేల ఎకరాలను సాగు చేస్తున్నారు. జిల్లాకు సరిపడే కూరగాయలు దిగుబడి లేక ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి వరంగల్‌కు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధానంగా ఖిలా వరంగల్, దామెర, గీసుగొండ, సంగెం, ఆత్మకూరు మండలాల్లో కూరగాయలు ఎక్కువగా పండిస్తారు. మే నెల లోపే ఇక్కడ కూరగాయల రాబడులు బంద్ అవుతాయి. మే నెల చివరి వారం నుండే ఇతర రాష్ట్రాల నుండి కూరగాయలు వరంగల్ కు అధికంగా వస్తాయి. ప్రస్తుతం టమాటా మదనపల్లి మార్కెట్ నుండి రోజూ 240 క్వింటాళ్ల వస్తుంది. పచ్చి మిర్చి మహారాష్ట్ర నుండి రోజూ 350 క్వింటాళ్ల వస్తున్నది. వరంగల్ లక్ష్మీపురం మార్కెట్లో కిలో టమాట రూ. 50.00 వుంటే.. రిటైల్గా రూ.80.00 వరకు అమ్ముతున్నారు. మీర్చి కిలో రూ.70.00 నుండి రూ.80.00 ల వరకు అమ్ముతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో బెండకాయ, తోటకూర, బచ్చలి కూర, చుక్కకూర, సొరకాయ, మినహా ఎలాంటి కూరగాయలు పండడం లేదు. అన్ని రకాల కూరగాయలు ఆంధ్ర నుంచి దిగుమతి అవుతున్నాయి మహబూబాబాద్ జిల్లాలో బెండకాయలు రూ.30(కిలో), తోటకూర రూ.10(5కట్టలు), బచ్చల కూర రూ.10 (6 కట్టలు), చుక్కకూర రూ.10(5కట్టలు), మిగిలిన అన్ని కూరగాయలు ఆంధ్ర నుంచి దిగుమతి అవుతున్నాయి. రైతు బజార్ లేకపోవడంతో రైతుల కూరగాయలు పండించి తీసుకొని రావడం లేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో కూరగాయల ధరలు మండుతున్నాయి. హన్మకొండ జిల్లా లో వాన కాలంలో 628 ఎకరాలు, ఎండా కాలంలో 984 ఎకరాలలో కూరగాయలు పండిస్తారు. ఈ రెండు కాలాల్లో ఈ జిల్లాలో రెండు కాలాల్లో మొత్తంగా 1612 ఎకరాల్లో కాయగూరలు, ఆకుకూరలు పండిస్తున్నారు. వరంగల్ జిల్లాలో 3,899 ఎకరాల్లో కాయగూరలు, ఆకుకూరలు పండిస్తున్నారు. వాస్తవానికి కూరగాయల సాగుకు సంబంధించి అసలు లెక్కలు అధికారుల వద్ద లేవు. జూన్, జూలై, ఆగస్టు వరకు ఈ ధరలు తీవ్రంగా వుండే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

> **ధరలు చుక్కల్లో ...**
>
> పంటలు లేకపోవడం, దళారుల మాయాజాలంతో మార్కెట్లో కాయగూరలు ధరలు చుక్కలనంటుతున్నాయి. ఆకు కూరలు, కాయగూరల ధరలు మండిపోతుండడంతో వినియోగదారులు విలవిలలాడుతున్నారు. మండుతున్న ధరల పరిస్థితిని పరిశీలిస్తే... సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో పచ్చిమిర్చి గాటు రకం కిలో రూ.100 ఉండగా సాధారణ రకం రూ.80 అమ్ముతుంది. అల్లంవెల్లుల్లి కిలో ధర రూ.200 పైనే ఉంది. కాకర, బీరకాయ కిలో ధర రూ.80, టమాటా, చామగడ్డ, క్యారెట్, దోస, వంకాయ కిలో ధర కూడా రూ.60 నుంచి రూ. 80 పలుకుతుంది. బెండ, దొండ, ఆలుగడ్డ సైతం రూ.50 నుంచి రూ.70 కిలో అమ్ముతున్నారు. పచ్చి మిర్చి కిలో రూ.120, వంకాయ కిలో రూ.100 అయింది. చిన్న సైజు నాలుగు మునగకాయల ధర రూ.50 ఉంది. గోరుచిక్కుడు, చిక్కుడు ధరలు కూడా మండుతున్నాయి. పాలకూర, గొంగూర, మెంతినకూర ధరలు కూడా పెరిగాయి.

బిజినెస్

ఆలు, ఉల్లి ధరల ఆజ్యం

- ఎగిసిన టోకు ద్రవ్యోల్బణం
- మేలో 2.61 శాతంగా నమోదు
- 15 నెలల గరిష్ట స్థాయికి చేరిక



న్యూఢిల్లీ : అహారోత్పత్తుల ధరలు అమాంతం పెరగడంతో దేశంలో టోకు ద్రవ్యోల్బణం సూచీ (డబ్ల్యూపీఐ) ఎగిసి పడింది. 2024 మేలో 2.61 శాతానికి ఎగిసి.. 15 నెలల గరిష్ట స్థాయికి చేరినట్టు ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 2023లో 3.85 శాతం పెరిగింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. 2023 మేలో 3.48 శాతంగా నమోదయ్యింది. గడిచిన నెలలో అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం ఏకంగా 9.82 శాతానికి ఎగిసింది. ఈ సూచీ గతేడాది ఇదే నెలలో 1.63 శాతంగా ఉంది. టోకు కూరగాయల ధరలు 32.42 శాతం పెరిగాయి. ఈ సూచీ గతేడాది మేలో 20.5 శాతంగా నమోదయ్యింది. ఇదే సమయంలో 18.1 శాతంగా ఉన్న ఆలు ధరల సూచీ.. గడిచిన నెలలో ఏకంగా 64 శాతం ఎగిసింది. ఉల్లి ధరలు 7.25 శాతం నుంచి 58 శాతానికి పెరిగాయి. గడిచిన మే నెలలో ప్రాథమిక ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 7.2 శాతానికి చేరింది. ఏప్రిల్‌లో ఇది 5.01 శాతంగా చోటు చేసుకుంది. గడిచిన నెలలో ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం సూచీ యథాతథంగా 1.4 శాతంగా చోటు చేసుకుంది. తయారీ రంగ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం రెట్టింపై 0.8 శాతానికి చేరింది.

ఎగుమతుల్లో 9 శాతం పెరుగుదల



న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది మేలో భారత ఎగుమతులు 9.1 శాతం పెరిగి 38.13 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని వాణిజ్య శాఖ సెక్రెటరీ సునీల్ భర్త్వల్ తెలిపారు. కాగా.. దిగుమతులు 7.7 శాతం పెరిగి 61.91 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్‌లో ఎగుమతులు 1.07 శాతం పెరిగి 35 బిలియన్లుగా, దిగుమతులు 10.25 శాతం పెరిగి 54.1 బిలియన్ డాలర్ల చోటు చేసుకున్నాయి. 2023-24లో భారత ఎగుమతులు 3.1 శాతం తగ్గి 437 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గడిచిన, ఏప్రిల్, మేలో ఎగుమతులు పెరగడం సానుకూలాంశమని ఆ వర్గాలు పేర్కొన్నాయి. 2024 ఏప్రిల్-మేలో 5.1 శాతం వృద్ధితో 73.12 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. మలేషియా, నెథర్లాండ్, బ్రిటన్, యూఏఈ, అమెరికా దేశాలకు చేసిన ఎగుమతుల్లో పెరుగుదల నమోదయ్యింది.

కల్కి 2898 ఏడీతో సియాట్ భాగస్వామ్యం

హైదరాబాద్ : ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు ప్రముఖ టైర్ల కంపెనీ సియాట్ స్పెషాలిటీ ప్రకటించింది. ఏఐ వాహనం కోసం ఫ్యూచరిస్టిక్ టైర్ల ఆవిష్కరణకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్టు పేర్కొంది. సినిమాలో కనిపించే రోబోటిక్ వాహనం ' బుజ్జి' కోసం అత్యాధునిక టైర్లను అభివృద్ధి చేయడానికి, ఆవిష్కరించడానికి ఆ చిత్రంతో భాగస్వామ్యం చేసుకున్నట్టు తెలిపింది. ఇది తమ అత్యాధునిక సాంకేతికతకు నిదర్శనమని.. మొబిలిటీ భవిష్యత్తును ముందుకు నడపడానికి దోహదం చేయనుందని సియాట్ స్పెషాలిటీ ఆర్అండ్‌డీ హెడ్ ద్యుతిమాన్ ఛటర్జీ తెలిపారు. ఈ ప్రాజెక్టు తమ ప్రమాణాలను మరింత పెంచనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జులై 6న రెమీడియం లైఫ్‌కేర్ బోనస్ ఇష్యూ..

ముంబయి : ఫార్మాస్యూటికల్ కంపెనీ రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ బోర్డు బోనస్ ఇష్యూ షేర్ల రికార్డ్ తేదిని జులై 6గా ప్రకటించింది. తమ వాటాదారులకు ప్రతీ మూడు షేర్లకు ఒక్క షేర్‌ను అదనంగా కేటాయించడానికి ఆ కంపెనీ బోర్డు ఇటీవల ఆమోదం తెలిపింది. ఇందుకోసం జూన్ 23 నుంచి జూన్ 25వరకు వాటాదారుల ఆమోదానికి పెట్టినట్టు తెలిపింది.

గర్భస్రావ హక్కులపై స్పష్టత కరువు

- ఉక్రెయిన్‌కు మద్దతు కొనసాగుతుందన్న జి-7 దేశాల నేతలు


బోర్గో ఎగ్నజియా రిసార్ట్ : గర్భస్రావ హక్కులపై జి-7 దేశాల నేతలు స్పష్టమైన నిబద్ధత ప్రకటించకుండానే తుది ముసాయిదా ప్రకటన సిద్ధమైంది. 'సురక్షితమైన, చట్టబద్ధమైన గర్భస్రావానికి అవకాశం' ఇవ్వాలంటూ గతేడాది జపాన్ సదస్సులో జి-7 దేశాల నేతలు నిబద్ధత ప్రకటించారు. ఆ ప్రస్తావన ఈ ఏడాది ముసాయిదా ప్రకటనలో కనిపించలేదు. "సమగ్ర లైంగిక, పునరుత్పాతక ఆరోగ్య హక్కులతో సహా మహిళలకు సార్వజనీనంగా తగిన రీతిలో, సమర్ధవంతమైన, నాణ్యత గల ఆరోగ్య సేవలు అందించడానికి హిరోషిమా నేతల ప్రకటనలో పేర్కొన్న నిబద్ధతలను మేం పునరుద్ఘాటిస్తున్నాం." అని ముసాయిదా పేర్కొంది. మహిళల హక్కులపై ఉపయోగించిన భాషను నీరుగార్చడానికి ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ప్రయత్నిస్తున్నారన్న వార్తలను అమెరికా, ఫ్రాన్స్ రెండు దేశాలు తిరస్కరించాయి. గర్భస్రావంపై ఇటలీ వైఖరి పట్ల ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ బహిరంగంగానే విచారం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో ఈ హక్కును పొందుపరుస్తూ ఫ్రాన్స్ పార్లమెంట్ ఈ ఏడాది తొలినాళ్లలో ఓటు వేసింది. ఈ అంశంపై ప్రచారం కోసం జి-7 సదస్సును ఒక వేదికగా ఉపయోగించుకోవడం తప్పని మాక్రాన్‌ను మెలోనీ విమర్శించారు. అబార్షన్ పదాన్ని వుంచడం లేదా తొలగించడం అన్న అంశంపై వివాదం పూర్తిగా ఆశ్చర్యకరమైనదని మెలోనీ వ్యాఖ్యానించారు. సురక్షితమైన, చట్టబద్ధమైన గర్భస్రావానికి హామీ కల్పించాల్సిన అవసరాన్ని గతేడాదే మేం ఆమోదించామని ఆమె చెప్పారు. అబార్షన్‌పై స్పష్టమైన పదజాలం ఉపయోగించుకోవడంలో జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయని ఇయు సీనియర్ అధికారి ధృవీకరించారు. హిరోషిమా సదస్సులో అంగీకారం కుదిరిన దాన్ని సమర్ధిస్తున్నామని, వివాదాల పరిష్కారాలపై ఒప్పందాన్ని కుదుర్చుకోవడం సాధ్యం కాలేదని అన్నారు. స్వేచ్ఛ కోసం ఉక్రెయిన్ జరిపే పోరాటానికి మద్దతునిచ్చే విషయంలో తాము సంఘీభావంగా వున్నామని ముసాయిదా పేర్కొంది. ఉక్రెయిన్ యుద్ధంపై గురువారం జరిగిన జి7 నేతల ప్రత్యేక సమావేశానికి జెలెన్‌స్కీని ఆహ్వానించారు.

టీజీఎన్పీడీసీఎల్‌లో 'విద్యుత్ ప్రజావాణి'

సీఎమ్‌డీ కే వరుణ్‌రెడ్డి వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్ఎన్పీడీసీఎల్) పరిధిలో ప్రతి సోమవారం 'విద్యుత్ ప్రజావాణి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ సీఎమ్‌డీ కర్నాటి వరుణ్‌రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. సంస్థ పరిధిలోని 16 సర్కిళ్లలోని సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్, ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీసుల్లో ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు తీసుకుంటారని వివరించారు. విద్యుత్ వినియోగదారులు తమ సంస్థ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. దీనికోసం వెబ్‌సైట్‌లో కన్స్యూమర్ రిసెప్షన్ డెస్కును ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సమస్యనూ నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామనీ, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఐఎంజీబి భూములపై సిబిఐ అవసరం లేదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఐఎంజీ భారత్ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు జరిపించాలన్న పిటిషన్‌లో తనను ప్రతివాదిగా చేయాలని మాజీ మంత్రి పి.రాములు ఇంప్లీడ్ పిటిషన్ వేశారు. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ అవసరం లేదన్నారు. స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కోసం ఐఎంజీ భారత అకడమీస్ ప్రయివేట్ లిమిటెడ్‌కు ఉమ్మడి ఏపీ ప్రభుత్వం హైదరాబాద్‌లో 850 ఎకరాల భూమి కేటాయించింది. పలు స్టేడియాలను కూడా కేటాయించింది. దీనిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలంటూ విశ్రాంత సంపాదకుడు ఏబీకే ప్రసాద్ ఇతరులు సుమారు 12 ఏండ్ల క్రితం పిల్స్ వేశారు. వీటిని చీఫ్ జస్టిస్ బెంచ్ శుక్రవారం విచారించింది. విచారణను జులై 2కు వాయిదా వేసింది.

కేంద్రానికి ఎదురుదెబ్బ

విదేశాలకు చెందిన వివిధ రకాల పెంపుడు కుక్కల దిగుమతిని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల అమలును తెలంగాణ హైకోర్టు నిలిపివేసింది. స్టే మంజూరు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. విచారణను జులై 5కి వాయిదా వేస్తూ జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు కుక్కల పెంపకం దారుల హక్కులను హరించేలా ఉన్నాయంటూ పిటిషన్లపై విచారణను వాయిదా వేసింది.

రమ్మీ ఆడేందుకు అనుమతినివ్వండి

ఎమ్మెల్యేల కాలనీలోని రిక్రియేషన్ సెంటర్‌లో 13 ముక్కల రమ్మీ/సిండికేట్ గేమ్‌ను అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యేస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ హైకోర్టులో పిటిషన్ వేసింది. దీన్ని చీఫ్ జస్టిస్ బెంచ్ శుక్రవారం విచారించింది. చట్టసభ సభ్యులు/మాజీలు, కాంట్రాక్టర్లు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు తమ అసోసియేషన్‌లో ఉన్నారని పిటిషనర్ తెలిపారు.

రమ్మీ నైపుణ్యంతో కూడిన ఆటల పరిధిలోకి రాదని పోలీసులు అనుమతి ఇవ్వడం లేదన్నారు.

ఇది సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకమన్నారు. డీజీపి, హెూం శాఖ, లా సెక్రటరీ ఇతరులకు నోటీసులు ఇచ్చిన హైకోర్టు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

కేంద్రానికి ఆదేశం

ఇంటర్‌లో ఫెయిల్ అయ్యాయనీ, అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రాసిన తనకు జెఈఈలో ర్యాంక్ లభించిన కారణంగా ఇంటర్ సర్టిఫికెట్‌ను సమర్పించేందుకు సమయం కావాలని ఖమ్మం జిల్లాకు చెందిన భూక్యా లోహిత్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించింది. పిటిషనర్ ఈనెల 7న సమర్పించిన వినతి పత్రంపై ఏం నిర్ణయం తీసుకున్నారో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. జేఈఈలో ర్యాంకు వచ్చిందనీ, ఇంటర్ తప్పిపోవడంతో అడ్వాన్స్ పరీక్షలు రాశాననీ, ఫలితాలు వచ్చాక ఇంటర్ సర్టిఫికెట్ సమర్పించడానికి అనుమతించేలా కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ కోరారు. కేంద్ర ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణను ఈనెల 18వ తేదీకి వాయిదా వేసింది.

భెల్‌కు రూ.7 వేల కోట్ల ఆర్డర్లు



న్యూఢిల్లీ : భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్)కు రెండు భారీ ఆర్డర్లు దక్కాయి. అదానీ గ్రూప్ నుంచి రూ.7 వేల కోట్ల విలువైన రెండు పవర్ ప్లాంట్ల ఆర్డర్లను దక్కించుకున్నట్లు భెల్ వెల్లడించింది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న రెండు 800 మెగావాట్ల రాయ్‌పూర్ సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్‌కు సంబంధించిన మొదటి ఆర్డర్ అదానీ పవర్ లిమిటెడ్ నుంచి పొందినట్లు తెలిపింది.ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న రెండు 800 మెగావాట్ల మీర్జాపూర్ సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్‌కు సంబంధించి రెండో ఆర్డర్‌ను అదానీకి చెందిన మరో సంస్థ ఎంటిఇయుపిపిఎల్ నుంచి దక్కించుకున్నట్లు పేర్కొంది. రెండు ప్రాజెక్ట్‌లకు స్టీమ్ జనరేటర్లు, స్టీమ్ టర్బైన్లు, జనరేటర్లతో సహా ప్రాజెక్టులకు సంబంధించిన కీలక పరికరాలను భెల్ సరఫరా చేయనుంది.

రాష్ట్రంలో వచ్చే మూడ్రోజులు వానలు

- ఎక్కువ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం!
- భద్రాచలంలో 7.25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే మూడ్రోజుల పాటు వానలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. ఎక్కువ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం, అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశముందని పేర్కొన్నారు. టీఎస్‌డీపీఎస్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో అత్యధికంగా 7.25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. శుక్రవారం రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలో 140 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. 62 ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. శనివారం రాష్ట్రంలో నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే సూచనలున్నాయి. 16న పై జిల్లాలతో పాటు రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలో వర్షం పడే అవకాశాలున్నాయి.

అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు

భద్రాచలం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)	7.25 సెంటీమీటర్లు
సముద్రాల (సిద్దిపేట జిల్లా)	7.10 సెంటీమీటర్లు
చిమ్మన్‌పల్లి (నిజామాబాద్ జిల్లా)	6.45 సెంటీమీటర్లు
మల్కాపూర్ (జనగాం జిల్లా)	6.38 సెంటీమీటర్లు
ఫణిగిరి (సూర్యాపేట జిల్లా)	5.58 సెంటీమీటర్లు

ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు డిజిటల్ ఉద్యోగం

- హెచ్‌సీఎల్ టెక్ ఏడాదిపాటు శిక్షణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ తర్వాత ఏడాది శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు డిజిటల్ మద్దతుతో కూడిన ఉద్యోగం లభించనుంది. దేశంలోనే పేరొందిన ఐటీ కంపెనీల్లో ఒకటైన హెచ్‌సీఎల్ టెక్ 2023-24 విద్యాసంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐటీ సేవలకు సంబంధించి డిజిటల్ సపోర్టు ఉద్యోగ అవకాశాలను టెక్‌బీ ప్రోగ్రాం ద్వారా అందించనుంది. ఈ ప్రోగ్రాం ద్వారా ఇంటర్ నుంచి నాణ్యమైన విద్యార్థులను ఎంపిక చేసుకుని ఉద్యోగాలకు అవసరమైన శిక్షణను ఏడాదిపాటు అందిస్తుంది. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు హెచ్‌సీఎల్‌లో పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియమితులవడంతోపాటు వివిధ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేలా సహకరిస్తుంది. రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లో తీవస్త్రఐర్‌తీఫ్ఐశీఅం.ష్ఠ్రశ్రీవష్ఠ్రఎవవ.ఎశీఎ ను సంప్రదించాల్సి ఉంటుంది. ఇంటర్‌లో సీఈసీ, హెచ్ఈసీ, ఒకేషనల్, బైపీసీ కోర్సుల్లో 75 శాతానికిపైగా ఉత్తీర్ణత సాధించిన వారే అర్హులు. విద్యార్థులకు ఆప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూ, కమ్యూనికేషన్ టెస్ట్‌ను నిర్వహిస్తారు. మూడు ప్రక్రియల్లో ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేస్తారు. మొదటి మూడు నెలలు శిక్షణ ఉంటుంది. తొమ్మిది నెలలపాటు ఇంటర్న్‌షిప్‌లో నెలకు రూ.10 వేలు స్టైఫండ్ ఇస్తారు. పూర్తిస్థాయి ఉద్యోగిగా ఎంపికైన తర్వాత వార్షిక వేతనం రూ.1.70 లక్షలు చెల్లిస్తారు. పనితీరు ఆధారంగా ఏటా వేతన పెంపు ఉంటుంది.

యాజమాన్య కోటా సీట్లను కన్వీనర్ కోటా ద్వారా భర్తీ చేయాలి

- ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు తెలంగాణ రిపబ్లికన్ పార్టీ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యాజమాన్య కోటా (బీ కేటగిరీ)లో ఉన్న 30 శాతం సీట్లను కన్వీనర్ కోటా ద్వారా భర్తీ చేయాలని తెలంగాణ రిపబ్లికన్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రిని శుక్రవారం హైదరాబాద్‌లో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నక్కా యాదీశ్వర్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇంజినీరింగ్, ఫార్మసీ వంటి కోర్సుల్లో యాజమాన్య కోటా కింద సీట్లను ప్రయివేటు కాలేజీలు ఇష్టారాజ్యంగా లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నాయని విమర్శించారు. దీన్ని అరికట్టాలనీ, ఆ సీట్లనూ కన్వీనర్ కోటా ద్వారా ఆన్‌లైన్‌లో భర్తీ చేయాలని కోరారు.